
మిత్రలాభం
గన్నవరపు నరసింహమూర్తి

హేమంతం! ఉదయం పదిగంటలైనా దేశరాజధానిలో పొగమంచు వీడలేదు. దారి కనిపించనంతటి మంచు.

వాతావరణం అనుకూలంగా లేకపోవడంవల్ల 9.00 గంటలకు చేరవలసిన ఫ్లైట్ అరగంట ఆలస్యంగా చేరింది.

సందీప్ త్వరగా ఫ్లైట్ దిగి అరగంటలో బయటకొచ్చాడు. టాక్సీలో జవహర్‌లాల్ నెహ్రూయూనివర్సిటీకి బయలుదేరాడు. అక్కడికి చేరుకునే సరికి 10.30 అయింది. అప్పటికే క్లాసులు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కాబట్టి ఎన్‌రోల్‌మెంట్ అవీ ఉంటాయి.

అతను ఆహాలు దగ్గరకు వచ్చి మే ఐ కమిన్ అన్నాడు.

డయాస్ మీద అభ్యర్థులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ అతని వైపుతిరిగి 'కమిన్' అన్నాడు.

సారీసర్... ఫ్లైట్ లేట్... మైనేమ్ ఈజ్ సందీప్ ఫ్రం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ అన్నాడు తన వివరాలున్న పేపర్ ఇస్తూ.....

అప్పటికీ ఆహాలు అభ్యర్థులతో నిండిపోయింది. ఫేను చప్పుళ్ళు తప్పా హాలంతా నిశ్శబ్ధంగా ఉంది.

అది యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ స్టడీఆఫ్ లా అండ్ గవర్నెన్స్... దేశంలోని ప్రముఖలా కళాశాలల్లో అదొకటి జెయన్‌యూకి సంబంధించిన కాలేజి. ఆ సెంటర్ భారతదేశరాజ్యాంగం - చట్టాలు - పీనల్‌కోడ్ మీద వారం రోజులు షర్ట్ టర్మ్‌కోర్సు' నిర్వహిస్తుంది.

వివిధ రాష్ట్రాల్లోని ప్రముఖ లాకాలేజిల్లో చదివిన విద్యార్థులు, లాయర్లు దానిని హాజరవుతున్నారు.

సందీప్ రెండేళ్ళ క్రితం యూనివర్సీటీ కాలేజీలో 'లా' పాసయ్యాడు. యూనివర్సీటీ గోల్డ్‌మెడలిస్ట్ రెండేళ్ళ నుంచి ఒక ప్రముఖ లా సిండికేట్‌లో ప్రాక్టీసు చేస్తున్నాడు. దాంతో పాటు పల్లెకు దగ్గర్లోని చిన్నపట్నంలో లా ప్రాక్టీసు చేస్తూ పేదవాళ్ళకు ఉచితంగా కేసులు వాదిస్తున్నాడు.

ఈ కోర్స్ చాలా మంచిదనీ, హజరైతే మంచిదనీ చెప్పి, లక్షరూపాయలు ఫీజు అతనేకట్టాడు.

ఫార్మాలిటీస్ అన్నీ పూర్తైన తరువాత క్లాసు ప్రారంభమైంది.

మొదటి క్లాసు అది... తెల్లటి బట్టలు వేసుకున్న ఆరడుగుల వ్యక్తిలోనికి వచ్చి నాపేరు శుక్లా.... ప్రొఫెసర్ & హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్, అనీ తనను పరిచయం చేసుకున్నాడు.

ఆతరువాత అందరిపేర్లు అడిగి తెలుసుకొన్నాడు. అరవైమంది హాజరయ్యారు. ఆకోర్సుకి అందులో పదిహేనుమంది దాకా అమ్మాయిలు కూడా ఉన్నారు. 'డియర్ ఫ్రెండ్స్' మన రాజ్యాంగంలోని చట్టాలు, వాటిలోని లోపాలు... అంటే లూప్ హోల్స్ గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం. మనరాజ్యాంగం చాలా క్లిష్టమైన భాషలో వ్రాయబడటం వల్ల భవిష్యత్తులో చాలా మందికి అర్థంకాదనీ ప్రముఖ న్యాయవాదుల అభిప్రాయం.

మన రాజ్యాంగం చాలా పెద్దది. అందులో 450 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్ళు, 101 ఎమెండ్‌మెంట్స్, 117, 369 పదాలు ఉన్నాయి.

మన రాజ్యాంగం ఐక్యరాజ్యసమితి ఆశయాలకనుగుణంగా, మానవహక్కులు మరియు పర్యావరణ చట్టాలకనుగుణంగా వ్రాయబడింది.

400 బి.సి.లో వ్రాయబడ్డ కేటిల్యుని అర్థశాస్త్రం, 100 ఎడిలో వ్రాయబడ్డ మనస్మృతిల ఆధారంగా మన రాజ్యాంగం కూర్చబడింది.

ఒక ప్రవాహంలా ఆయన చట్టాల గురించి, న్యాయశాస్త్రాల గురించి అనర్గళంగా చెప్పుకుపోతున్నాడు.

అలా ఆ పాఠం రెండు గంటల పాటు సాగింది. సూది పడితే వినిపించేటంతటి నిశ్శబ్ధంలో ఆపాఠాన్ని అందరూ ఆస్వాదించారు.

ఆతరువాత లంచ్ విరామం ఇచ్చారు. సందీప్ కేంటీన్ ఎక్కడుందో కనుక్కొని అక్కడికి వెళ్లాడు. కేంటీన్ చాలా పెద్దది. అక్కడ చాలా రష్‌గా ఉంది. ఏ టేబులూ ఖాళీలేదు. పది నిముషాల నిరీక్షణ అనంతరం ఒక టేబుల్ ఖాళీ అయింది. ఇంతలో ఒకమ్మాయి పరుగున వచ్చి అతనికెదురుగా కూర్చుంది.

ఆమెని సందీప్ గుర్తు పట్టాడు. ఇందాక క్లాసులో చూసాడామెని. తెల్లగా, పొడవుగా, అందంగా, ఆకర్షణీయంగా ఉంది.

ఆమె సందీప్‌ని విష్ చేస్తూ. " హలో... మీరు స్పెషల్ కోర్సుకి వచ్చారు కదూ. అంది.

" అవును మేడం.. మీరు కూడా వచ్చారు కదూ." అవును.. నాపేరు మైత్రేయి" అంది మెనువివరాలు చూస్తూ " నాపేరు సందీప్.. నేను తెలుగు అనీ ఎలా పోల్చుకున్నారు. అన్నాడు నవ్వుతూ.

" తెలుగు వాళ్ళని పోల్చడం తేలిక.. ఇందాక మీరు ఎవరితోనో హిందీలో మాట్లాడటం విన్నాను.."

ఇంతలో వెయిటర్ వచ్చాడు.

" తండూరీ రోటీ, పన్నీర్ బట్టర్ మసాలా, మిక్సడ్ వెజిటెబుల్ కర్రీ" అనీ అతనికి చెప్పి మేడం! మీకేం కావాలి " అనీ అడిగాడు.

" వెజ్ పులావ్" అనీ చెప్పడంతో వెయిటర్ వెళ్ళిపోయాడు.

"మైత్రేయిగారు! ఢిల్లీలో ఇలా తెలుగువారిని కలవడం ఆనందంగా ఉంది. మీరెక్కడ నుంచి వచ్చారు ? 'లా' ఎక్కడ చదివారు? "

" నేను తెలుగమ్మాయినే అయినా పుట్టి పెరిగింది. అంతా ఢిల్లీలోనే ఇక్కడే జె ఎన్ యూలో లా చదివాను. మొన్నె పాసయ్యాను".

" గ్రేట్ ఇక్కడే పుట్టి పెరిగినా తెలుగు బాగా మాట్లాడుతున్నారు.

" ఇంట్లో మా అమ్మ, నేను తెలుగులోనే మాట్లాడుకుంటాము. బయటకొస్తేనే హిందీ, ఇంగ్లీషు"

ఇంతలో వెయిటర్ డిషెస్‌పట్టుకొచ్చి వాళ్ళకు సర్వే చేసాడు.

" ఆంధ్రలో మీరెక్కడ నుంచి వచ్చారు? పలావ్ తింటూ అడిగిందామె.

మాది విశాఖపట్నం దగ్గర ఓ గ్రామం.. వశిష్టపురం నేను 'లా' విశాఖపట్నంలో చదివాను. రెండేళ్ల క్రితం పాసై ఇపుడు ఒకలా సిండికేట్‌లో పనిచేస్తున్నాను.

అంటే వాళ్లు నాకు కొన్ని కేసులిస్తారు. దీనికి తోడు నేను మా ఊరి దగ్గర ఉన్న చిన్నపట్నంలో 'లాయర్' గా ప్రాక్టీసు చేస్తున్నాను. పేదవాళ్ళకి ఉచితంగా కేసులు వాదిస్తూన్నాను. పేదవాళ్ళకి ఉచితంగా కేసులు వాదిస్తూ ఉంటాను. నాబాల్యం అంతా మా వశిష్టపురంలోనే గడిచింది. నాన్నగారులేరు. అమ్మా నేను ఉంటాము. 20 ఎకరాల పొలం ఉంది. వ్యవసాయం చేస్తూ ఉంటాను.

" మరి ఈ సెమినార్‌కి ఎందుకొచ్చారు.?

" దేశంలోని ప్రముఖ న్యాయవాదులు, సుప్రీంకోర్ట్ జడ్జ్‌లు, లీగల్ ఎక్స్‌పర్ట్‌లు... చాలామంది వస్తారనీ తెలిసి మా ప్రొఫెసర్ గారు చెబితే వచ్చాను. యూనివర్సిటీలో చదివానుగానీ సబ్జెక్ట్‌మీద సరియైన అవగాహన కలగలేదు. తరువాత చాలా పుస్తకాలు చదవవలసి వచ్చింది. నాకైతే డబ్బు సంపాదించాలనీ లేదు. మంచి లాయరుగా పేదవాళ్ళకు సహాయం చెయ్యాలన్నది నాకోరిక. ఈ రోజున్యాయం పేదవాడికి అందని ద్రాక్షలామారింది. డబ్బున్న వాడికి అదిచుట్టం. దాన్ని పేదవాడికి కూడా అందించాలన్నది నాకోరిక. అన్నాడు..

ఇద్దరూ వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళి వాష్ చేసుకొనివస్తుండగా వెయిటర్ బిల్లు ఇచ్చాడు.

సందీప్ కౌంటర్లలో బిల్లు చెల్లించిన తరువాత ఇద్దరూ బయటకు వచ్చారు.

అసాయంత్రం క్లాస్ అయిన తరువాత మైత్రేయి సందీప్ దగ్గరికి వచ్చి " రేపు ఆదివారం.. ఏమిటి మీ ప్రోగ్రాం" అని అడిగింది.

" నాకైతే ఢిల్లీ కొత్త.. ఎప్పుడూరాలేదు. అయితే తాజ్‌మహల్ని చూడాలన్న కోరిక చిన్నప్పుడుంచీ ఉంది. వెన్నెల్లో తాజ్‌మహల్ అందంగా ఉంటుందనీ చదివాను. ఒక వేళ వెళితే తాజ్‌ని చూడటానికి వెళ్తాను అన్నాడు.

" ఒక్కరే వెళ్తే బాగుండదు. ఇద్దరుంటే మీ భావాలను పంచుకోవచ్చు.

నాకిక్కడ స్నేహితులెవ్వరూలేరు... ఇప్పుడు సెమినార్ కొచ్చినవాళ్ళంలో ఇతర రాష్ట్రాలవాళ్ళు ఇక తప్పదు. అన్నాడు బయటకకకునడుస్తూ..

ఆమె అతనికి గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయింది. సాయంత్రం అయిపోతోంది. ఢిల్లీనగరాన్ని మంచుదుప్పటి కప్పేస్తోంది. ఆహేమంతరాత్రిలో ఢిల్లీ నగరం అద్భుతంగా కనిపించింది.

ఆమర్నాడు ఆగ్రా బయలుదేరాడు. 9 గంటలకి తాజ్‌మహల్ దగ్గరికి చేరుకున్నాడు. ప్రవాహంలో జనం.. అందరూ ఆ అద్భుతకట్టడం ఎదురుగా సెల్ఫీలు తీసుకుంటున్నారు.

సందీప్ దూరంగా నిలబడి దాని అందాలను తిలకిస్తున్నాడు.

అలా చూస్తూ ఉంటే దాని నిర్మాణంలో ఏదో ప్రత్యేకత దానికి గోచరాచసాగింది.

దీన్ని 1632 - 1653 మధ్య షాజహాన్ తనభార్య ముంతాజ్ స్మృత్యర్థం దీన్ని నిర్మించాడనీ, దీన్ని వాస్తు శిల్పి ఉస్తాద్ అహ్మద్ లావచోరీ అనీ, దీన్ని మొఘల్ నిర్మాణ శైలిలో నిర్మించాడనీ ఎక్కడో చదివాడు..

దీని విశిష్టత ఏమిటంటే దాని సౌష్టవం.. సిమెట్రీ.. నాలుగువైపులా ఒకేలా ఉండటం.. అలాచూస్తూ ఉన్న సమయంలో సందీప్ గారూ.

ఎదురుగా  మైత్రేయి.. తెల్లటి దుస్తుల్లో దేవదూతలా ఉంది.

సర్ప్రైజ్.. మీరెంటి ఇక్కడ? నిన్న మీరువస్తాననీ చెప్పలేదు. అన్నాడు..

నేను ఢిల్లీలోనే పుట్టి పెరిగినా తాజ్‌మహల్‌ని చూడలేదు. అందుకే ఈరోజువచ్చాను. మీకు కంపెనీగా ఉంటుందీ నాతాజ్ చూడటం రెండూ జరిగిపోతాయనీ వచ్చాను. అంది నవ్వుతూ..

చాలా సంతోషం మేడం. నిజంగా వంటరిగా చూస్తే డల్‌గా ఉంటుంది. ఇప్పుడు మీయిచ్చారుగా పదండి లోపలికెళ్ళి చూసి అపుడు యమున ఒడ్డున కూర్చుని వెన్నెట్లో తాజ్‌ని అస్వాదిద్దాం. అన్నాడు.

ఆమె అతన్ని అనుసరించింది.

లోపల పాలరాతిలో చేసిన సమాది దానిమీద సప్తవర్ల మిత్రమమైన వెలుగులు ప్రసరిస్తూంటే అద్భుతంగా గోచరించసాగింది.

మైత్రేయి గారు దీనిగురించి మీకు తెలిసింది చెప్పండి" షాజ్‌హాన్ తన భార్య మీద ప్రేమలతో తాజ్‌ని నిర్మించాడనీ చెబుతారు. కానీ 400 ఏళ్లైనా చెక్కు చెదరకుండా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంది విస్ఫారిత నేత్రలతో దాని చూస్తూ..

" అవును .. నిజంగా గొప్ప నిర్మాణం.. షాజ్‌హాన్ మూడవ భార్య అయిన ముంతాజ్.. ఆమె తన పద్నాల్గవ సంతానానికి జన్మనిస్తూ మరణించింది. చివరదశలో అతను ఆమె మరణించిన సంవత్సరం తరువాత 1632లో దీన్ని నిర్మాణాన్ని ప్రారంభించడనీ చరిత్ర చెబుతోంది.

షాజ్‌హాన్ విచారాన్ని తెలిపే ప్రేమే తాజ్‌కిప్రేరణ.. షాజహాన్ తాజ్‌ని ఓగేయలో ఇలా వర్ణించాడు.

" ఈ సాధం వీక్షణ ఒక విచారణ నిట్టూర్పుని సృష్టిస్తుంది. సూర్యచంద్రులు తమ కన్నీటిని విడుస్తారు.. అనీ వివరించాడు సందీప్..

తాజ్ గురించి బాగానే చదివారు. ఇవన్నీ నాకు తెలియవు. అంది..

పదండి.. యమునా నది ఒడ్డు నుంచి చూదాం. ఇంకా బాగుంటుంది. అన్నాడు బయటకు వస్తూ..

యమున అమాయకంగా పోరుతోంది. పౌర్ణమి కావడంతో వెన్నెల కిరణాలు నీటిపై పరావర్తనం చెందుతుంటే వాటి మధ్య వెలుగుల్లో మెరిసి పోతున్న తాజ్.. ఆదృశ్యం రవివర్మ గీసిన చిత్రంలా ఉంది.

యమున అనగానే అతనికి రాధాకృష్ణలు గుర్తుకువచ్చారు.

గోపాలుని కోసం ఈరాధ, ఈరాధే గోపాలుని గాధ, అన్న పాట గుర్తొచ్చింది. యమునా తటిలో నల్లనయ్యకై ఎదురుచూసేనే రాధా ప్రేమ పొంగులా పసిడివన్నెలే వాడిపోయెనుకాదా. ఎంత అద్భుతమైన వాక్యాలు... యమున, రాధ, కృష్ణుడు, గోకులం, బృందావనం.. ఇవన్నీ యమునని చూస్తే గుర్తుకువస్తాయి.

రాధాకృష్ణల సరససల్లాపాల దగ్గర్నుంచీ షాజహాన్ ముంతాజ్‌ల ప్రేమ దాకా యమున ప్రత్యక్ష సాక్ష్యం....

ఆతరువాత ఇద్దరూ బయటకొచ్చారు.

'థ్యాంక్స్ మైత్రేయిగారు! మీరు రావడం వల్ల తాజ్‌మహల్ దర్శనం ఆనందంగా జరిగింది. అన్నాడు

సందీప్....

‘ అది సరే.. మీరెలా ఢిల్లీ వెళతారు. అంది మైత్రేయి.

“నేను త్వరగా ఢిల్లీ వెళ్లాలి. ఏదోటాక్సీ పట్టుకుంటాను. రేపు మాబేబి పవర్‌పాయింట్ ప్రజెంట్‌షనుంది.

“రండి! నాకార్లో వెళ్లిపోదాము. నేనొక్కదాన్నే ఈరాత్రి వెళ్ళడం మంచిదికాదు.

దగ్గర్లోని రెస్టారెంట్లో చపాతీలు తిని, టీ తాగి ఢిల్లీ బయలుదేరారు. మైత్రేయి రాత్రి కావడంతో జాగ్రత్తగా డ్రైవ్ చెయ్యసాగింది.

మెత్తగా సాగిపోతోంది కారు...

“ నాన్న గారు ఏంచేసేవారు” ? ఆంధ్రాలో ఎక్కడ మీఊరు?”

“ గోదావరి జిల్లా అనుకుంటాను. ఎక్కడో యానం దగ్గర... కోనసీమ.. ఇపుడెవ్వరూలేరు. నాన్నగారు ప్రభుత్వరంగ సంస్థలో పనిచేసేవారు. నాలుగేళ్ళ క్రితం చనిపోయారు. మాఅమ్మకి పెన్షన్‌వస్తుంది. నేనొక్కర్తినే.. చెబుతుంటే ఆమె గొంతు జీరబోవడం గమనించాడు సందీప్..

“ ఈ కార్యక్రమం అయిపోతే ఆంధ్రాకు వెళ్లిపోతారా? ఇంకా ధార్మికస్థలాలు.. హరిద్వార్.. యమునోత్ర, గంగోత్రి లాంటివి ఏమైనా చూస్తారా?

“నాకు గుడి, గోపురాల మీద అంత ఆసక్తిలేదు. అలాగని అయిష్టంలేదు. కానీ ప్రకృతి పరిశీలన, చారత్రక ప్రదేశాలు చూడటం చాలా ఇష్టంద ఆమధ్య ఔరంగాబాద్ వెళ్లినపుడు అజంతా, ఎల్లోరాగుహల్ని చూసాను. అలాగే కర్నాటక వెళ్లినపుడు బదామీ, హంపీ, హళేబీడు, బేలూరు, రాజస్థాన్‌లో బిల్వారా, కేరళలోని సైలెంట్ వేలీ, వాయనాడు.. ఇలా చారిత్రక ప్రదేశాలు చూసాను.

ఈ మధ్యనే గోల్కొండ వెళ్లాను. అందులోని రామదాసు బందీఖానాని చూసినపుడు నేను రామదాసు కాలం నాటికి వెళ్ళిపోయాను. భద్రాచలంలోని పంచవటిని చూసినపుడు

“వామాంక స్థిత జానకీపరిలసత కోదండం కరే!

చక్రం చోర్థ్వా కరేణి బాహు యుగళేశంపోం శరదక్షిణే” అన్నట్లు ఆసీతారాములు మదిలో మెదిలారు. అనీ అతను చెబుతుంటే మైత్రేయి మౌనంగా వినసాగింది.

అరగంట తరువాత కారు ఢిల్లీ చేరింది. ఆమెకి థాంక్స్ చెప్పి అతను హోటల్ ముందు దిగిపోయాడు.

ఆశుక్రవారం కోర్సు పూర్తికావడంతో మైత్రేయికి చెప్పి తన ఊరు వచ్చేసాడు.

అలా అతని ఢిల్లీ పర్యాటన ముగిసింది.

..................

ఇంటికి వచ్చిన తరువాత సందీప్ తన పనుల్లో మునిగిపోయాడు. అతను ప్రాక్టీసు చేస్తున్నపట్నం ఏజెన్సీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల ఎక్కువగా దళారుల చేతుల్లో మోసపోయిన కేసులు ఎక్కువగా దళారుల చేతుల్లో మోసపోయిన కేసులు ఎక్కువగా వస్తుంటాయి.

వారాంతంలో వశిష్ట పురం వస్తుంటాడు.

ఒకరోజు అతను ఆఫీసులో ఉన్నపుడు ముప్పైఏళ్ళ స్త్రీ వచ్చింది.

తెల్లటిచీర, పొడవైన జడలో ఆకర్షణీయంగా ఉంది.

వస్తూనే నమస్కారం పెడుతూ " నాపేరు శాంతి. కేసు విషయమై వచ్చాను." అంది.

"చెప్పండి" అన్నాడు కూర్చోమని చెబుతూ..

" మాది ఇక్కడికి దగ్గర్లోని ఏజెన్సీలో టేకుపల్లే. నాభర్త చైతన్య ఫ్రీలాన్స్ జర్నలిస్టు.. ఈఏజెన్సీలో వార్తలను కవర్ చేస్తుంటాడు. ఆరునెలల క్రితం దయానిధి అనే ఒక కలప కాంట్రాక్టర్ టేకు చెట్లను కొట్టి అక్రమంగా తరలించుకుపోతుంటే గిరిజనులు అడ్డుకొనీలారీలను ఆపేయడంతో ఆదయానిధి మనుషులు గిరిజనులపై దాడిచేసి ఆదయానిధి మనుషులు గిరిజనులుపై దాడిచేసి గ్రామాలమీదపడివాళ్ళని కొట్టి లారీలను తీసుకెళ్లిపోయారు. ఆదాడిలో సుక్కు అనే గిరిజనుడు చనిపోయాడు. నాభర్త అదృశ్యాలను వీడియోతీసి ఎస్పీకి పంపించడంతో ఎస్పీ గారు ఎంక్వాయిరీకి ఆదేశించారు.

ఆతరువాత ఆసుక్కు శవాన్ని తీసుకొనే అతండా గిరిజనులు పోలీసుస్టేషన్ మీద దాడిచేసి ఇద్దరుపోలీసులను చంపివేయడంతో అడవి అంటుకుంది. ఏజెన్సీ అంతా ఏకమై పోలీసుస్టేషన్ మీద ధర్నా చెయ్యడంతో ప్రభుత్వం చిక్కుల్లో పడింది.

ఆతరువాత పోలీసులు నాభర్త మీద కక్ష కట్టి లేనిపోని కేసులు పెట్టి అరెస్ట్ చేసింది. అప్పట్నుంచీ అతని ఆచూకి తెలియంలేదు. ఎక్కడ దాచారో, ఏయో హింసలు పెడుతున్నారో తెలియటం లేదు కాబట్టి మీకు మీరు ఈకేసునివాదించి నాభర్త చైతన్య ఆచూకి కనుక్కోమని చెప్పటానికి వచ్చాను. అంది రెండు చేతులు జోడించి.

సందీప్ ఆమెదగ్గర్నుంచి వివరాలు తీసుకొనే మొత్తం కేసువివరాలు చదివాడు.

" మేడం! మీరు ఈకాగితాల మీద సంతకాలు పెట్టి వెళ్ళిపొండి. మిగతావి నేను చూసుకుంటాను. అనీ చెప్పి ఆమెను పంపించి వేసాడు.

ఆమర్నాడు కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసాడు. పోలీసులు ఆక్రమంగా చైతన్య అనీ భర్త అనీ, కాబట్టి పోలీసులు అతన్ని కోర్టులో ప్రవేశపెట్టేటట్లు పోలీసులకు ఉత్తర్వులివ్వాలనీ అందులో కోర్టుని అభ్యర్థించాడు.

ఈవిషయం తెలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరభద్రం సందీప్‌ని పిలిచి కేసుని వాపసు తీసుకోమని చెప్పాడు. కానీ సందీప్ అతనికి కొన్ని సాక్ష్యాలుచూసి, పోలీసుల దమనకాండని వివరించాడు.

కోర్టు ఈకేసులో వాదనలు వినడానికి పదిరోజులు తరువాత సమయం ఇచ్చింది. పేపర్లు టీవీఛానల్స్ ఈకేసుకి బాగా కవరేజి ఇవ్వడంతో రాష్ట్రంలో ఈకేసుని ప్రాధాన్యత పెరిగింది. పోలీసులకు వ్యతిరేకంగా దాఖలు చెయ్యబడడం ఈకేసులో వాదిస్తున్నది ఓయువన్యాయవాది అనీ తెలిసే ఏంజరగబోతుందోనని రాష్ట్ర ప్రజలంతా చాలా ఆసక్తిగా గమనించారు.

ఈకేసునిలోకల్ మీడియాతో పాటు జాతీయ ఛానల్స్ కవర్ చెయ్యడంతో సందీప్ పేరు మారిమ్రోగిపోసాగింది.

ఒకదశలో పోలీసులకు సందీప్... ఇలా వాదనలు విడిపోయాయి.

పోలీసులు కోర్టుకి ఒక ఆఫిడివిట్ సమర్పించారు. అందులో గిరిజనులు కలప కాంట్రాక్టర్లపై, అటవీశాఖ అధికారులమీద దాడులు చేస్తూన్నారనీ, వీళ్ళకు ఎవరో తీవ్రవాదులు సహాయం చేస్తున్నారనీ, అందుకే వాళ్ళను అదుపులో తీసుకున్నామనీ, అందులో సుక్కు అనేవాడికి తీవ్ర వాదులతో ప్రత్యక్ష సంబంధాలున్నాయనీ, అందుకే అతన్ని అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్ లాకప్పులో పెడితే గిరిజనులు మూకుమ్మడిగా పోలీసుస్టేషన్పై దాడిచేశారనీ, అందులో ఇద్దరు పోలీసులు చనిపోయారనీ, అపుడు ప్రాణరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో సుక్కు అనేవాడు చనిపోయారనీ, ఈదాడివెనుక జర్నలిస్టుముసుగు వేసుకున్న చైతన్య హస్తం ఉంది. కాబట్టి అరెస్ట్ చెయ్యవలసివచ్చిందనీ, అతన్ని ఇంటరాగేషన్ చేసిన తరువాత వదిలి పెట్టేమని, అతన్ని మీద ఏవిధమైన లాఠీప్రయోగం జరగలేదనీ, వేంసించలేదనీ పేర్కొంది పోలీసుశాఖ ప్రస్తుతం అతను మాదగ్గరలేదనీ తెలిపింది.

ఆమర్నాడు కోర్టులో వాదనలు మొదలయ్యాయి. మొదట పబ్లిక్ ప్రాసిక్యూటర్ తనవాదన వినిపించాడు. ఆఫిడివిట్‌లో ఏదంటే అదే చెప్పాడు అతను తరువాత సందీప్ లేచాడు.

యువరానర్! అనాదిగా అడవి అంటే గిరిజనులు అక్కడే ఆజాతి పుట్టి పెరిగింది. అటువంటి అడవిని విచక్షణారహితంగా కలపస్మగ్లర్స్ కొట్టి వేస్తుంటే అందులోనూ టేకులాంటి చాలా విలువైన కలపను అందులోను టేకులాంటి చాలా విలువైన కలపను కొట్టి తరలించుకుపోతుంటే దానిని కాపడవలసిన అటవీశాఖ గానీ, తరలించుకుపోతుంటే పోలీసుశాఖగానీ చోద్యం చూస్తున్నాయి గానీ ఏవిధమైన చర్యలో తీసుకోవటం లేదు.

అందుకే అడవి నానాటికి కుదించుకుపోతోంది. గిరిజనులమీద దాడులు ఎక్కువయ్యాయి. వాళ్ళస్త్రీలమీద ఈకలప స్మగ్లర్ల అత్యాచారాలు పెరిగిపోయాయి. అందుకే గిరిజనులు విసిగిపోయి అడ్డుకున్నారు. ప్రతి ఘటించారు.

కానీ రక్షించవలసిన పోలీసు, అటవీశాఖలు స్మగ్లర్స్‌తో చేతులు కలిపాయి. గిరిజనుల్ని అరెస్టులు చేసాయి. మొన్న వలస తండాలో ఒక స్త్రీ సుశీల అత్యాచారానికి గురైతే పోలీసులు నేరస్తుణ్ణి కాపాడారు. సుక్కు అనే వాడిని అరెస్ట్‌చేసారు.

అందుకే పోలీసుస్టేషన్ మీద దాడిజరిగింది. పోలీసులు గిరిజనులను కొట్టి అక్రమంగా అరెస్ట్ చేసారు. కాబట్టి వాళ్ళు దాడిచేసారు.

ఆసమయమంలో ఒక జర్నలిస్టుగా ఆసంఘటనల్ని తన కెమేరాలో బంధించాడు చైతన్య.

అది పోలీసులకు నచ్చక అతన్ని అక్రమంగా అరెస్ట్‌చేసి కేసుపెట్టారు. ఆతరువాత అతను కనిపించలేదు. అంటే అతనింకా పోలీసుల దగ్గరే ఉన్నట్లు భావించాలి. ఒకవేళ అతన్ని విడుదలచేస్తే విలేఖరుల సమావేశంలోను, కోర్టుద్వారానే విడిచిపెట్టాలి. కానీ అలాజరగలేదు. కాబట్టి అతన్ని పోలీసులు ఎక్కడో బంధించి ఉండాలి. లేకపోతే చంపేసి ఉండోచ్చు. ఏదైనా జరిగి ఉండోచ్చు. అందుకే ఈ కేసుని పరిశోధిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్‌ని ఇంటరాగేట్ చేసే అవకాశం కల్పించాలనీ కోర్టువారిని కోరుతున్నాను... అనీ న్యాయమూర్తి వైపు తిరిగి చెప్పాడు.

కొద్ది క్షణాలతో రామ్‌నాథ్ బోనులోకి వచ్చాడు.

మీరు ఎంతకాలం నుంచి ఆపోలీసుస్టేషన్లో పనిచేస్తున్నారు?

‘ రెండు సంవత్సరాల నుంచి’

“ మరి కలపని అక్రమంగా స్మగ్లర్స్ తరలించుకుపోతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదు. గిరిజన స్త్రీల మీద అత్యాచారాలను ఎందుకు అరికట్టలేకపోయారు?

“ ఇది అబద్ధం.. ఎక్కడైనా తప్పుజరిగితే వెంటనే చర్యలు తీసుకుంటున్నాము.

మరి రెండు నెలలు క్రితం సుశీల అనే స్త్రీ అత్యాచారానికి గురైతే ఆకేసుని వారం రోజులుదాకా ఎందు ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చెయ్యలేదు. చివరకు చైతన్య తనపేపర్లో ఆవార్తని వ్రాసిన తరువాత కేసుని రిజిస్టర్ చేసారు. ఆమెని అత్యాచారం చేసిన స్మగ్లర్ సంతోష్‌ని ఎందుకు అరెస్ట్‌చెయ్యలేదు. అతన్ని పట్టుకొని వదిలేసారని చైతన్య వ్రాసాడనీ అతణ్ణి అరెస్ట్ చేసారు.” ఇది నిజమా కాదా? అనిఅడిగాడు.

“ అబద్ధం - అసలు ఆస్త్రీ అత్యాచారానికి గురవలేదు. కాబట్టి సంతోష్‌ని మేమసలు పట్టుకోలేదు. అన్నాడు.

“ అయితే పోలీసుస్టేషన్లో మీరతన్నితో మాట్లాడుతున్న ఈ సంఘటనవాస్తవంకాదా?” అంటూ ఒక పేపరు కటింగ్‌ని చూపించాడు. అందులో సంతోష్‌తో, రామ్‌నాథ్ మాట్లాడుతున్న ఫోటో వేసి ఉంది.

“ అదిప్పుటిది కాదు. పాతది”-

కానీ మీవాళ్ళు మీజీపులోనే అతన్ని చెక్‌పోస్టుదగ్గర వదిలేసిన దృశ్యాలున్న వీడియోని ఒక్కసారి చూడండి అంటూ సెల్‌ఫోన్‌లో వీడియోని చూపించాడు.

అందులో సంతోష్‌ని ఇద్దరు పోలీసులు తమ జీప్‌లో తీసుకువచ్చి చెక్‌పోస్టు బయటవదిలివేసిన దృశ్యం రికార్డ్ చెయ్యబడింది.

“ మరి దీన్నమంటారు. మీరు అరెస్ట్ చెయ్యలేదు అన్నారు. ఇందులో మీవాళ్లే వదిలి వేసినట్లు వీడియోలో ఉంది. దీన్ని కూడా కాదంటారా?

“ ఈవిషయం నాకు తెలియదు”

“ పోలీసుస్టేషన్లో సుక్కు అనే వాణ్ణి లాఠీతో కొడితే ఆదెబ్బలకు తట్టుకోలేక అతని చనిపోయినట్లు చెబుతున్నారు. నిజమేనా?”

"కాదు... అతనే మామీద పిస్టల్‌తో కాల్పులు జరిపితే ఆత్మ సంరక్షణకోసం మావాళ్ళు అతన్ని షూట్ చెయ్యవలసివచ్చింది."

" ఓహో! అయితే ఇదిచూడండి! అంటూ ఇంకో వీడియోచూపించాడు. జడ్జిగారు కూడా సందీప్ చూపిస్తున్న వీడియో సాక్ష్యాలు, పేపర్ కటింగ్‌లు ఆసక్తిగా చూస్తున్నారు.

ఆవీడియోలో ఇద్దరు పోలీసులు రామ్‌నాథ్ కెదురుగా 'సుక్కు' అనే గిరిజనుణ్ణి లాఠీలతో విచక్షణా రహితంగా కొడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరిప్పుడే మంటారు. ఈదృశ్యాలు అబద్ధాలంటారు? మీరన్నట్లు అతని చేతిలో ఏవిధమైన తుపాకీలేదు. మరి మీమీద ఎలా కాల్పులు జరిపాడు? అంటే మీ లాఠీ దెబ్బల వల్లే అతను చనిపోయాడు. దాన్ని మీరు ఆత్మరక్షణ కోసం చంపినట్లుగా చెబుతున్నారు. ఒకవేళ చైతన్యే కానీ ఈదృశ్యాలను రికార్డ్ చెయ్యలేకపోతే ఈకేసుఏమయ్యేది. న్యాయం బయట కొచ్చేదా? మీలాంటి కాపాడవలసిన పోలీసులే ఇలా ప్రవర్తిస్తే సమాజం ఏమైపోతుందో? మీరు అగిరిజనుణ్ణి కొట్టారు. కాబట్టి గిరిజనులు మీ స్టేషన్‌మీద దాడిచేసారు. లేకపోతే ఆఅవసరమే ఉండేది కాదంటారు. ఏమంటారు?"

" మరి ఈఫోటోలో ఉన్న పోలీసులెవరు? ఈ ఫోటో నిన్నరాతీ తీయబడిందని ఫోన్‌లో రికార్డైంది. అంటూ తన మొబైల్లోంచి ఒకఫోటోని చూపించాడు. అందులో చైతన్య లాకప్పులో ఉన్నాడు. ఎదురుగా ఇద్దరు పోలీసులు."

" చెప్పండి.. రామ్‌నాథ్.. మీరేమో చైతన్యని వదలివేసాము అంటున్నారు. కానీ ఈదృశ్యంలో ఇద్దరు పోలీసుల కెదురుగా లాకప్పులో చైతన్య ఉన్నాడు. అతనే నాకు ఈఫోటో పంపాడు. అంటే చైతన్య ఇంకామీ ఆధీనంలోనే ఎక్కడో ఉన్నాడు. అతను బయటకొస్తే మీగుట్లన్నీ, బయటపడతాయనీ భయపడిమీరు అతన్ని విడిచి పెట్టటంలేదు.. నిజమా కాదా?"

" ఆ విషయం నాకు తెలియదు. నేను కనుక్కోవాలి" అంటూ నీళ్ళు నమిలాడు రామ్‌నాథ్..

వెంటనే సందీప్ జడ్జిగారి వైపు తిరిగి 'యువరానర్! ఈకేసులో మొదట్నుంచీ పోలీసులు చట్టానికి వ్యతిరేకంగా పనిచేశారు. సుక్కు అన్న గిరిజనుణ్ణి బలవంతంగా దాడిచేస్తే వాళ్ళందర్ని లాఠీలతో కొట్టి మరో ఇద్దరు చావుకి కారణం అయ్యారు. ఆదృశ్యాలను చిత్రీకరించిన విలేఖరి చైతన్యని అక్రమంగా అరెస్ట్ చేసి ఎక్కడికో తీసికెళ్ళిపోయారు. చట్టప్రకారం ఏవ్యక్తినైనా ప్రశ్నించడానికి తీసికెళ్ళినపుడు అరెస్ట్ చూపించి 24 గంటల్లోపు కోర్టులో హాజరుపర్చాలి. కానీ చైతన్య విషయంలో పోలీసులు సక్రమంగా, చట్టానికి అనుగుణంగా ప్రవర్తించలేదు. కాబట్టి కోర్టువారిని ఈసాక్ష్యాలన్నీ పరిశీలించి చైతన్యని వెంటనే కోర్టులో హాజరు పరిచేట్లు ఆదేశించాలనీ కోరుతున్నాను. అంటూ ఆసాక్ష్యాల వీడియోలు, పేపరు కటింగ్స్‌నీ అందించాడు.

కోర్టు మధ్యాహ్నానికి మూడు గంటలకు వాయిదాపడింది.

మధ్యాహ్నం మూడుగంటలకు కోర్టు తన తీర్పుని వెలువరించింది.

సాక్ష్యాలు, వాదనలు విన్న తరువాత చైతన్య అనే విలేఖర్ని పోలీసుల ఆధీనంలో ఉన్నట్లు కోర్టు

అభిప్రాయానికి వచ్చింది. పోలీసులు 24 గంటల్లో చైతన్యని కోర్టులో హాజరు పర్చవలసిందిగా ఆదేశించడమైనది. సుక్కు మరియు మరోఇద్దరి గిరిజనుల మరణాలను కారణమైన పోలీసులపై కేసులు పెట్టి అరెస్టులు చెయ్యాలనీ ప్రభుత్వాన్ని ఆదేశించడమైనది.

సరియైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి, మంచివాదనలను వినిపించిన యువ న్యాయవాది సందీప్‌ని ఈకోర్టు ప్రత్యేకంగా అభినందిస్తోంది." అనీ తన తీర్పుని చదివి తనఛాంబర్లోకి వెళ్ళిపోయారు జడ్జిగారు.

దాంతో 24 గంటల తరువాత పోలీసులు చైతన్యని హాజరు పరిచారు. ఆతరువాత అతన్ని బెయిలపై విడుదల చేసారు.

తనభర్తను విడుదల చేయించినందుకు శాంతి చైతన్య ఇంటికి అభినందించింది.

ఎన్నో పేపర్లు,ఛానల్లు సందీప్ ఇంటర్వ్యూని ప్రసారం చేసాయి.

మైత్రేయి ఈవార్త చదివి అభినందిస్తూ ఒక సందేశం పంపింది.

ఆరోజు ఆదివారం కావడంతో ఉదయాన్నే బయలుదేరి తన ఊరు వచ్చాడు. సందీప్... ప్రతీ ఆదివారం తన ఊరువచ్చి వ్యవసాయపనులు చూడటం సందీప్‌కి అలవాటు అతనికి ఆఊళ్ళో వారసత్వంగా వచ్చిన పాతికెకరాల పల్లం పొలం ఉంది. అందులో అతను వరి, చెఱకు పండిస్తాడు. వాటికోసం నలుగురు రైతులున్నారు. పకీరు, పోలన్న, సోమన్న, రావుడు.. వీళ్ళు సందీప్ అంటే ప్రాణం పెడతారు. పల్లానికితోడు ఏటికి అవతల ఐదెకరాలు మామిడితోట ఉంది. ఏటి నుంచి మోటారు ద్వారా తోటలోకి నీరు వెళ్ళేటట్లు పైపులైను వేయించాడు. ప్రతీ సంవత్సరం ఐదారు వేల మామిడికాయలు ముఖ్యంగా బంగినపల్లి, కలెక్టర్ మామిడి పండుతాయి.

పల్లం పొలాల్లో రెండు ట్యూబ్‌వెల్స్ వేయించి మొత్తం మడులన్నిటికీ పైపుల ద్వారా, బట్టలద్వారా అనుసంధానం చెయ్యడంతో రెండు పంటలు వరి సమృద్ధిగా పండుతుంది.

వాళ్ళ తాతగా ఏభై సంవత్సరాల క్రితం కట్టిన పాత పెంకుటిల్లు స్థానంలో పెద్ద డాబాఇల్లు కట్టిచుట్టి మొక్కల వేసాడు. పెరడు రెండెకరాలుంటుంది. పెద్ద ట్యూబ్‌వెల్.. రోజూ సందీప్ అమ్మ విమల ఆతోటలోని అన్ని పొదులకు నీళ్ళు పెడుతుంది. దొండ, చీర, వంగ, బెండ, చిక్కుడు, ఆనప, గుమ్మడి, పొదులతోపాటు చింత, వేప, నేరేడు చెట్లు కూడా ఉన్నాయి.

ఇంత పొలం, ఇల్లు ఉండటం అదీకాక తను ఒక్కడే కొడుకు కావడంవల్ల సందీప్ లా చదువుకున్నా దగ్గరలో ఉన్న చిన్నపట్నంలో కేసులు చూస్తూ ఇంటి దగ్గర వ్యవహారాలు చూసుకోవలివచ్చింది. నాన్నగారు చనిపోయిన తరువాత అమ్మ అతనిని పెద్ద చెయ్యటానికి చాలా కష్టపడటం అతనికి బాగా గుర్తుంది.

తొమ్మిదన్నర ప్రాంతంలో అతను స్టేషన్‌కి చేరాడు. వాళ్ళవురికి రైల్వేస్టేషన్ 15 కిలోమీటర్లు ఉంటుంది. మరో అరగంటలో పాసింజర్ వచ్చి ఆగింది. కొంచెం సేపటికి తరువాత మైత్రేయ స్లీపర్ బోగిలో నుంచి దిగింది. సందీప్ ఆమెను చూసి చేయి చూపించడంతో ఆమె త్వరగా అతని దగ్గరకు వచ్చింది. చూపించడంతో ఆమె త్వరగా అతని దగ్గరకు వచ్చింది.

“ హాయ్! ఎలా ఉన్నారు?” అన్నాడు సందీప్..

“ బాగున్నాను సందీప్ మీరు”

“ ఫైన్... ఏమిటి చెప్పకుండా ఇంత సడెన్‌గా దిగారు.” అన్నాడు ఆమె బేస్ అందుకుంటూ..

“ పదండి.. వెళ్తూ మాట్లాడుకుందాం” అనీ ఆమె చెప్పడంతో సందీప్ ఆమెని జీపు దగ్గరకు తీసికెళ్ళాడు. మరో పది నిముషాల్లో వాళ్ళ జీపు రోడ్డు మార్గం పట్టింది.

ఆమె జీపు కదిలిన తరువాత అద్దాలు తీసి చల్లటిగాలిని ఆస్వాదించసాగింది. ఢిల్లీ లాంటినగరంలో విపరీతమైన జన ప్రవాహానికి ఉక్కిరిబిక్కిరి అయ్యే వాతావరణానికి అలవాటుపడ్డ, ఆమెకి ఒక్కసారిగా నిర్మానుష్యంగా ఉండే రోడ్డుని, పచ్చనిచెట్టు, నిర్మలమైన నీలాకాశాన్ని, అందులో ఎగురుతున్న పక్షుల్ని చూస్తుంటే ప్రశాంతంగా అనిపించింది.

“ చాలా బాగుంది ఈ ప్రదేశం.. మీరు చాలా అదృష్టవంతులు” అంది మైత్రేయి..

“ మీరు చెప్పింది నిజమే.. మనదేశంలో 60 శాతం ప్రజలు కేవలం 50 నగరాల్లో ఉన్నారు. పల్లెలన్నీ ఇప్పటికీ కాలుష్యానికి దూరంగానే ఉన్నాయి. అందుకే మీకలా అనిపిస్తోంది. అదిసరే.. మీ రేంటి చెప్పాపెట్టకుండా ఇలా ఊడిపడ్డారు. నిజానికి నేను ఈరోజు మా స్నేహితుడి పుట్టినరోజు కోసం విశాఖపట్నం వెళ్ళాల్సిఉంది. కానీ చివరి నిమిషంలో మనసు మార్చుకంఒనీ మా ఊరు వచ్చేసాను. బహుశా మీరొస్తున్నారనీ నామనసుకి తెలిసిందేమో.. అన్నాడు. నవ్వుతూ...

రోడ్డు కిరువైపులా చెట్లు.. చెట్లపై పక్షుల కీరవాణి రోగాలు..

ఆమెకి తిలక్ అమృతం కురిసిన రాత్రిలోని ఒకగేయం గుర్తుకురాసాగింది.

“ సందీప్‌గారూ.. ఈరోజు మీఊళ్లో మా అన్నయ్యకి పెళ్లిచూపులు.. నన్ను ఎట్టి పరిస్థితులోనైనారమ్మని చెప్పాడు. మా ఇద్దరిదీ ఒకే వయస్సు చిన్నప్పటునుంచి కలిసి చదువుకున్నాము. మా దొడ్డమ్మ కొడుకు. వాడు న్నినే బయలుదేరాడు హైదరాబాద్ నుంచి అందుకే నేను అకస్మాత్తుగా ఫ్లైట్‌లో విశాఖవచ్చి ఇలా రావలసివచ్చింది.. అనీ చెప్పింది..

“ ఓహూ అదా విషయం.. ఇంతకీ ఏఇంటికి వస్తున్నాడు. మాఊళ్ళో ఉన్నవే మూడు వందల ఇల్లు.. నాకందరూతెలిసిన వాళ్ళే.. చెప్పండి.” అన్నాడు సందీప్..

కారు నిశ్శబ్ధంగా సాగిపోతోంది.

“ ఎవరో సుబ్బారావు గారట.. టీచరు... బాగా డబ్బున్నవారట.. వాళ్ళ అమ్మాయి. మాఅన్నతో కలిసి ఇంజనీరింగ్ చదువుకుంది. ఇద్దరూ ఇష్టపడ్డారు. ఇరుకుటుంబాలకు నచ్చిన సంబంధంమే, ఇపుడు పెళ్లిచూపులు జస్ట్ ఫార్మాలిటీ. అంతే! అంది.

“ సందీప్ ఆమాటలకు మేనందాల్చేడు. కొద్ది సేపటిమేనం తరువాత ఆమెఅడిగింది.

ఏం అందరూ మీకు తెలుసన్నారు కదా. ఈ సుబ్బారావు మీకు తెలియదా?

" అదే ఆలోచిస్తున్నాను... మా మేనమామ పేరుకూడా సుబ్బారావు.. అతనూ మీరంటున్నట్లు టీచర్.. ఇంకెవ్వరైనా సుబ్బారావు ఉన్నారా అని ఆలోచిస్తున్నాను. అన్నాడు నువ్వుతూ..

అంటే మీ మేనమామగారి కూతురేనన్న మాట.. మరింకేం.. మీకు తెలిసే ఉంటుంది.

" లేదు.. ఆ అమ్మాయి నాకన్నా మూడేళ్ళు చిన్నది. మానాన్నగారు, మామ కలిసి మాఊరి ప్రాథమిక పాఠశాలలో పనిచేసేవారు. వాళ్ళద్దరివీ భిన్న ధృవాలు.. అందుకనీ మొదట్నుంచీ మాకుటుంబాల మధ్య కొంచెం దూరంగానే ఉంటాయి. అన్నాడు సందీప్..

" ఓహో.. సారీ.. ఇపుడు వాళ్ళింటకిరావన్నమాట..

" అదేంలేదు మైత్రేయి గారు.. అంతశతృత్వ మేమీ లేదు.. నేను చాలా తక్కువ రోజులు మాఊళ్ళో ఉండటం వల్ల నాకు చాలా కుటుంబాలతో పరిచయాలు తక్కువ. అంతే.. పదండి ఆఇంటిదగ్గర మిమ్మల్నిదించుతాను. నేను వాళ్లింట్లోకి వస్తే వాళ్ళు ఇంకోలా అనుకునే ప్రమాదం ఉంది. అన్నాడు సందీప్. ఎందుకులెండి. నన్ను వాళ్ళింటిముందు దించేయుండి. ఇంతకి ఆకుటుంబం, ఆఅమ్మాయి ఎలాంటి వాళ్లో చెప్పండి? అలా అడగటం తప్పేమో ఏమీ అనుకోకండి. " అదేంలేదు.. ఆఅమ్మాయి హరిణి.. చాలా మంచిది. తెలివైన అమ్మాయికూడా.. మామేనమామ కూడా మంచివాడు.. మాకు మొత్తం ముగ్గురు మేనమామలు.. మిగతా ఇద్దరు కూడా ఈఊళ్ళోనే ఉన్నారు. ఒక మేనత్త దిప్రక్క ఊరు.. ఒక విధంగా ఈ పెళ్ళయితే మనం చుట్టాలమవుతాం." అన్నాడు నవ్వుతూ..

" అవును." అంది ఆమె...

ఇంతలో స్కార్పియో ఊళ్ళోకి ప్రవేశించింది. ఊరు మొదట్లో శివాలయం.. పక్కనే ఏరు... పచ్చటి పొలాల మధ్య ఊరు... మరి కొద్ది సేపటికే జీపునిఒక ఇంటిముందర ఆపాడు సందీప్..

ఇదే మీరు వెళ్ళవలసిన ఇల్లు... మామేనమామగారిల్లు.. మీరు వెళ్ళండి. సాయంత్రం మా ఇంటికిరండి. అదిగో ఆకనిపిస్తున్నదేమో ఇల్లు. ' అంటూ తన ఇంటిని చూపించాడు.'

మైత్రేయి సందీప్కి కృతజ్ఞతలు చెప్పి జీపు దిగి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

మళ్ళీ సాయంత్రం నాలుగువుతుండగా సందీప్ ఇంటికి వచ్చింది. మైత్రేయి.

సందీప్ ఆమెకు తన తల్లి విమలను పరిచయం చేసాడు. విమలను పరిచయం చేసాడు. విమలకు మైత్రేయితో తనకు స్నేహం ఎలా ఏర్పడిందో చెప్పడంతో ఆమెచాలా ఆనందించింది.

మైత్రేయికి దగ్గరుండి ఇల్లాంతా చూపించాడు. ముఖ్యంగా పెరటిలోని తోటంతా తిప్పి ఏటి వైపు తీసికెళ్లాడు.

సంధ్యా సమయం అవుతోంది. దూరంగా బండరాళ్ళ మధ్య సన్నటి ఏటిపాయ గలగల శబ్ధం చేస్తూ

పారుతున్న దృశ్యం ఆమెని కట్టిపడేసింది.

ఎర్రటి సంజె కిరణాలు పరావర్తనం చెందుతున్నాయి.

" సంజె పెదవుల ఎరుపు కడలి అంచులవిరిగి
ఏటి కొంగల నిదుర ఎర్రగా ప్రాకింది.
బాతురెక్కల నీడ బరువుగా సోకింది." అన్న తిలక్ గేయం గుర్తు కొచ్చిందామెకు...

" చాలా బాగుంది మీ ఏరు" అంది మైత్రేయి

" ఇపుడిలా ఉంది గానీ వర్షాకాలంలో అయితే కనుచూపుమీరంతా నీరే. అది సరే ఇంతకీ మీ అన్న పెళ్ళిచూపులు అయిపోయాయా? భోజనాల స్పెషల్స్ ఏమిటి? పెళ్ళి కూతుర్ని పాటలు పాడమన్నారా? మామామవాళ్ళకు నాగురించి చెప్పారా?" అనీ ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసాడు..

" ఉండండి అన్ని ప్రశ్నలూ ఒకేసాడి అడిగితే ఎలా? పూర్వకాలంలో పెళ్ళి చూపులు.. ఇపుడవన్నీ పోయాయి. ఇప్పుడెవరూ మనసు విప్పుకొని మాట్లాడురు. కూడా.. హరిణి బాగుంది. వాళ్ళిద్దరిది చూడముచ్చటైన జంట.. అంతవరకు ఒకే.."

" కనీసం ఆమె పెళ్ళిచూపులనీ మా అమ్మకి కూడా చెప్పలేదు. మా మేనమామ లోపల మాకుటంబమంటే ఇంకా ద్వేషం ఉందన్నమాట. మా అమ్మకిమాత్రం తన తమ్ముళ్లన్నా, అన్న కుటుంబమన్నా ఎంతో ప్రేమ" అన్నాడు సందీప్.

" అన్నయ్య ఈసాయంత్రం వెళ్ళిపోతాడు. నేనిక్కడ రెండురోజులుంటాననీ చెప్పాను. అందుకేనా బేగ్ కూడా తెచ్చేసాను ఇక్కడికి. నాకెందుకో ఇక్కడ కొన్నిరోజులుండాలనిపిస్తోంది. మీకెం అభ్యంతరంలేదుగా.. అంది మైత్రేయి " భలేవార్... హాయిగా ఉండండి. రేపు మాపొలం చూద్దురుగాని... మీరుండటానికి సెపరేట్ రూముకూడా ఉంది.

ఆరోజు రాత్రి వాళ్ళిద్దరూ వెన్నెల్లో డాబామీద చాలాసేపటి వరకు మాట్లాడుకున్నారు. మైత్రేయికి ఆవెన్నెలనచ్చింది. ఢిల్లీలో ఎప్పుడూ ఆమె వెన్నెలని చూడలేదు. అటువంటిది కొబ్బరాకుల సందుల్లోంచి వెన్నెల కిరణాలు పడుతుంటే ఆకాశం నిండా మెరుస్తున్న చుక్కల్ని చాలా ఆనందంతో చూసింది. జీవితంలో మొదటిసారిగా పాలపుంతని చూసింది. అపుడపుడు పడమర నుంచి వస్తూ పలకరించే మరియమారుతానికి ఆమె ఉక్కిరిబిక్కిరికాసాగింది.

ఆమె మౌనంగా వెన్నెలని ఆస్వాదిస్తూంటే సందీప్ దాన్ని భరించలేక 'మైత్రేయిగారు! ఏమిటి మీరు కూడా చక్రవాకం పక్షిలా వెన్నెలని తాగేస్తున్నట్లున్నారు. అన్నాడు.

ఆమర్నాడుదయన్నే స్నానానికి ఏటికి తీసుకెళ్ళాడు సందీప్... మంచుపూల వర్షం.. అమాయకంగా సవ్వడి చేస్తున్న ఏరు.. ఎదురుగా తూర్పునుదుటన సింధూరంలా ఎర్రటి సూర్యబింబం.. ఆసమయంలో కృష్ణశాస్త్రి గుర్తుకువచ్చాయి.

" గలగలని వీచు చిరుగాలిలో కెరటమై

జలజలని పారు సెలపాటలో తేటనై... ఆకవిత్వం. ఈ ప్రభాతసమయానికి అన్వయించినట్లనిపించిందామెకు.

చాలాసేపు ఏటిలో స్నానంచేసి ఇంటికి వచ్చారు. విమల వాళ్ళకి వేడివేడి ఉప్మా నెయ్యివేసి వడ్డించింది. మైత్రేయికి ఉప్మా అంటే పెద్దగా ఇష్టం ఉండదు.

కానీ ఆరోజు అమృతంలో అనిపించింది. అవురావురు మంటూ మారు అడిగి వేయించుకొని మరీ తిన్నాది.. ముఖ్యంగా అందులో వడ్డించిన తీపిమామిడి ఆవకాయ బాగానచ్చింది.

ఆతరువాత హాల్లో కాఫీలు తాగుతున్నపుడు ఎదురుగా సందీప్, ఇంకో వ్యక్తితో ఉన్న ఫోటోని చూసి మైత్రేయి కొంచెంసేపు అలాగే ఉండిపోయింది.

ఆమె ఎందుకలా ఆఫోటోవంకచూస్తోంరో అర్ధంకాలేదు సందీప్‌కి..

ఆతరువాత పొలానికి బయల్దేరారిద్దరూ ఒక కిలోమీటరు తరువాత గోర్జ... అంటే దారి.. దానికిరువైపులా తాటి పెండెలు.. అంటే వరస చెట్లు.. అందులోంచి వెళ్తుంటే ప్రకృతి ఆరబోసినట్లు అనిపించింది ఆమెకు.

ఆతరువాత పొలం మొదలైంది. ఆకుపచ్చటి తివాచీపరిచినట్లున్నాయి. వరి చేల పొలాలు.. మధ్య మధ్యలో నీటి బట్టెలు.. కొంచెందూరంలో ఆపొలాల మధ్య చెట్ల కింద బోరింగ్ షెడ్.. అక్కడ డీప్ ట్యూబ్ వెల్‌నుంచి పైపుల ద్వారా పొలంలోకి నీళ్ళు... గలగల శబ్ధంలో సంగీతం వినిపిస్తోంది.

మామిడి చెట్టు కింద కుర్చీలు వేసాడు. వాళ్ళరైతు సోమన్న. ఆతరువాత కొబ్బరిచెట్టు ఎక్కిబొండాలుకోసి ఇచ్చాడు. ఆఎండలో నడిచిరావడం వల్ల ఆకొబ్బరి నీళ్ళు అమృతంలా అనిపించాయి. ఆమెకు.

" ఇక్కడ మాకు పాతిక ఎకరాలు పొలం ఉంది. ఉద్యోగాలు అనుకుంటాం గానీ వ్యవసాయం జాగ్రత్తగా చేసుకుంటే ఒక కుటుంబం హాయిగా బ్రతకవచ్చు. పైగా దేశానికి పంటరూపంలో మనవంతు సహాయం కూడా.. ఇప్పటి యువతకి ఎంతసేపు ఇతరదేశాలు వెళ్ళిపోవాలన్నీ ఆరాటం తప్ప ఇంత చక్కటి పల్లెల్ని కోల్పోతున్న విషయాన్ని వాళ్ళు తెలుసుకోలేకపోతున్నారు. నాకెందుకో చిన్నప్పట్నుంచీ మాపల్లెన్నా ఈ నిశ్శబ్ధం అన్నా చాలా ఇష్టం. రణగణ ధ్వనులు నాకు చిరాకు కలిగిస్తాయి. సాయంత్రం పూట ఈపొలంలో కూర్చుంటేనాకు సమయమే తెలియదు. అందుకు ప్రతీ శనివారం ఇక్కడికి కొచ్చేస్తాను. శ్రీశ్రీశ్రీ మహాప్రస్థానంలో చెప్పినట్లు

" పొలాలన్నీ

హాలలదున్ని

ఇలా తలంలో హేమా పిండగ

జగానికంతా సౌఖ్యం నిండగ

విరామ మెరుగక పరిశ్రమించే

కర్షకవీరుల కాయంనిండా

కాలువ కట్టే ఘర్మ జలానికి

ధర్మ జలానికి ఖరీదులేదోయ్..."

ఎంత చక్కగా వ్రాసేదు శ్రీశ్రీశ్రీ..

" పదండి మీకు మాపెద్ద చెరువుని చూపిస్తాను" అంటూ దూరంగా ఉన్న చెరువుకి తీసికెళ్ళాడు. మైత్రాయి జాగ్రత్తగా పొలం గట్లని దాటుకుంటూ ఆచెరువు గట్టునిచేరుకుంది.

గట్టు ఎక్కువగానే ఒక్కసారిగా చల్లటి గాలిపవనాలు ఆమెని ఉక్కిరి బిక్కిరి చేసాయి.

దూరంగా కనుచూపుమేరంతా నీటి వలయం.. ఆచెరువుమధ్యలో ఎగురుతున్న తెల్లటి కొంగలు, నల్లటి నీటిజాతులు.. అవి ఎగురుతుంటే నీరు వలయాలుగా కెరటాల సాయంతో ముందుకువస్తూన్నది. అదృశ్యం ఒక తైలవర్ల చిత్రంలా ఆమెకి గోచరించసాగింది.

" చాలా బాగుంది మీ చెరువు.. మొత్తానికి ఈప్రాంతమంతా ప్రకృతికి ఆలవాలంలా ఉంది.

అలా చూస్తున్నంతలోనే పడమర సంధ్య ఎరువు వర్ణంలోకి మారిపోసాగింది. సూర్యుని కిరణాలు చెరువులోకిపడి ఎర్రటి గీతలో రూపుదిద్దుకుంది.

దూరంగా గోర్జలో ఆవులమంద కనిపించింది. వాటిమీద ధూళి.. ఇంటికి వెళ్ళిపోతున్నాయి.

"మైత్రేయి! పదండి... చీకటిపడుతోంది. గట్లమీద ఈసమయంలో ప్రయాణం మంచిదికాదు. మీరెపుడైనా 'గోధూళివేళ' అనీ విన్నారా? ఆపశువులమంద ఇంటికి వెళ్ళేసమయాన్ని అంటా సూర్యాస్తయమానికి ముందర సమయాన్ని అంటారు." అన్నాడు చెరువు గట్టుదిగుతూ..

ఇద్దరూ గట్టుమీదవడివడిగా నడవసాగేరు ఇల్లు కొంచెందూరంలో ఉండగా మైత్రేయి అడిగింది. " ఉదయం మీ వరండాలో ఒకఫోటో చూసాను. మీతోపాటున్నది. ఎవరు?" ఆమె మాటల్లో తీక్షణత వినిపించింది.

ఓ హెూ! అదా.. నాస్నేహితుడు విహారిది. మేమిద్దరుం కలిసి చదువుకున్నాము. వాళ్ళది ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నపల్లె.. ఏం.. మీకాయనతెలుసా?"

ఆమె కొద్దిసేపు మౌనం వహించింది. ఆతరువాత ఇల్లువచ్చేదాకా ఆమె మాట్లాడకపోవడం అతనికాశ్చర్యం కలిగింది.

రాత్రి భోజనాల తరువాత ఇద్దరూ డాబామీద వెన్నెట్లో కూర్చున్నారు. ఇంతలో సందీప్‌కి ఫోన్‌రావడంతో అతను దూరంగా ఉన్న పిట్టగోడదగ్గరకు వెళ్ళి చాలాసేపు ఎవరితోనుమాట్లాడట. ఆమె గమనించసాగింది.

కొంచెం సేపటితరువాత అతను వచ్చి నిశ్శబ్ధంగా ఆమె ప్రక్కన కూర్చున్నాడు.

"మైత్రేయి గారు.. నాస్నేహితుడు విహారి గురించి అడిగి తరువాత మీరెందుకు మౌనందాల్చేరు. అతను మీకు తెలుసా? ఏదో ఉంది.. చెప్పండి?"

" నాకాయన వ్యక్తిగతంగా తెలియదు. కానీ నాస్నేహితురాలు దీపాంజలి అతన్ని ప్రేమించింది. దీపాంజలి నేను ఇంటర్ దాకా కలిసిచదువుకున్నాము. తరువాత ఆమె విశాఖపట్నం వెళ్ళిపోయింది. వాళ్ళ

నాన్నగారికి ట్రాన్స్పర్ అయిపోవడంతో అక్కడే డిగ్రీలో చేరింది. అపుడే మీ స్నేహితుడు ఆమెకి పరిచయం అయ్యాడు. ఆమెని ప్రేమలోకి దించాడు. దీపావాళ్ళ నాన్నగారు బాగా డబ్బున్నవాడు. ఆ ఆస్తికోసమే అతను మీకు తెలుసా? ఏదో ఉంది.. చెప్పండి?

" నాకాయన వ్యక్తిగతంగా తెలియదు.. కానీ నాస్నేహితురాలు దీపాంజలి అతన్ని ప్రేమించింది. దీపాంజలి నేను ఇంటర్ దాకా కలిసిచదువుకున్నాము. తరువాత ఆమె విశాఖపట్నం వెళ్ళిపోయింది. వాళ్ళ నాన్నగారికి ట్రాన్స్ఫర్ అయిపోవడంతో అక్కడ డిగ్రీలో చేరింది. అప్పుడే మీస్నేహితుడు ఆమెకి పరిచయం అయ్యాడు. ఆమెని ప్రేమలోకి దించాడు. దీపావాళ్ళ నాన్నగారు బాగా డబ్బున్నవాడు. ఆ ఆస్తికోసమే అతను దీపని ప్రేమలోనికిదించాడనీ దీపావాళ్ళ నాన్నగారికి తెలిసింది. ఇది నాలుగేళ్ళ క్రితం సంగతి. ఆతరువాత ఇప్పటిదాకా వాళ్ళ మద్య గొడవలు జరుగుతునే ఉన్నాయి. నేను రెండేళ్ళ క్రితం దీపావాళ్ళింటికి వెళ్ళినపుడు ఈ సంగతులన్ని అది చెప్పింది. ఆతరువాత వాళ్ళ కుటంబంలో ఎన్నె ఘర్షణలు.. గొడవలు.. అందుకే ఆ అబ్బాయి ఫోటోని చూడగానే అవన్ని గుర్తుకువచ్చాయి." అంది మైత్రేయి..

" అతను మంచివాడు కాదనీ, డబ్బుకోసమే ఆమెని ప్రేమించాడనీ మీకెలా తెలుసు? ఆఅమ్మాయి దీపమీకు చెప్పిందా?" సందీప్ అసహనంగా అడిగాడు.

" దీప చెప్పలేదు కానీ వాళ్ళ అమ్మ, నాన్నలిద్దరూ చెప్పారు"

" మీ ఫ్రెండ్ దీప చిన్న పిల్లేమీకాదు.. పై నామోసం చేసేవాడైతే వాళ్ళ ప్రేమ ఇన్నాళ్ళుండదు. ఆఅమ్మాయి వాడినెపుడోవదిలేసేది. ఇక తల్లితండ్రులెపుడూ కొంచెం నెగిటివ్గా ఆలోచిస్తారులెండి.."

" మీ స్నేహితుడు కాబట్టి మీరు అలాగే అంటారు. అతని మంచి మీకు కనిపిస్తుంది. నాణేనికి రెండో వైపు తెలియదు."

" అదేంలేదు.. మీకు అతని గురించి వాళ్ళు తప్పు చెప్పినట్లున్నారు. ఇపుడు ఫోన్ వాడి దగ్గర్నుంచే.. వాడు ఓ సమస్యలో యిరుక్కున్నాడు. అందుకు రేపు నేను వాళ్ళ ఊరు వెళుతున్నారు."

" సరే.. నన్ను రైల్వేస్టేషన్తో దింపేయండి. నేను ఎ.పి. ఎక్స్ప్రెస్కి ఢిల్లీ వెళ్ళిపోతాను." అంది మైత్రేయి.

" మైత్రేయి గారు.. రేపు నాతోరండి. వాళ్ళో ఊరు కూడా చూద్దురు గాని.. మీకు అతని గురించి తెలుస్తుంది." అన్నాడు.

మైత్రేయి ఇంకేమీ మాట్లాడకుండా మౌనం దాల్చింది.

-----

## 3

నేను ఇంటర్లో చేరగానే మొదటి రోజు పరిచయమయ్యాడు విహారి. మొదట్లో ఆపేరుని చూసి వింతగా ఉందే అనుకున్నాను.

అతనిదే మాజిల్లాయే కావుటతో మా ఇద్దరికీ స్నేహం బాగా కుదిరింది.

ప్రతీ శలవులకు ఇద్దరం ఒకే బస్సుఎక్కి స్వంత ఊళ్ళకు బయలుదేరే వాళ్ళం.

మొదటి వాళ్ళ ఊరు వచ్చేది. కృష్ణాపురం, ఇంకో గంటన్నర ప్రయాణం తరువాత మాఊరు వచ్చేది. వశిష్టపురం మాది.

మొదటి సంవత్సరం దసరా శలవులకి నేను వాళ్ళ ఊరు వెళ్ళాను. వాళ్ళ నాన్నగారు పాతికెకరాల భూస్వామి ఆ ఊరికి పంటకాలవ ఉండటంతో పంటలు బాగా పండుతాయి. ఇద్దరం సాయంత్రం పూట పంటకాలవలోకి వెళ్ళి ఈత కొట్టేవాళ్ళం. సాయంకాలాలు ఆఊరి ఏటిగట్టు దగ్గర వాలీబాల్ ఆట ఆడేవాళు ్ళ చాలామంది. నాకు కూడా ఆఆట ఆడాలని ఉండేది. కానీ విహారి మాత్రం వాళ్ళతో ఆడోద్దనేవాడు.

విహారి మందు నుంచి కమ్యూనిష్ట్ భావాలుగలవాడు. ఎప్పుడూ సమసమాజం, పేదవాళ్ళు, పీడిత ప్రజలు, భూస్వాములు, విప్లవం..ఇలాంటి మాటలు ఎక్కువగా వాడి నోటంటవస్తుండేవి. శ్రీశ్రీ సాహిత్యాన్ని ఎక్కువగా చదువుతుండేవాడు. విరసం సభలకు వెళ్తూ ఉండేవాడు.

సిందూరం రక్త చందనం
బంధూకం, సంధ్యారాగం
పులిచంపిన లేడి నెత్తూరూ
ఎగరేసిన ఎర్ర జెండా
రుద్రాలిక నయన జ్యాలిక
కలకత్తా కాళిక నాలిక
కావాలోయ్నవకవనానికి
రాబందుల రెక్కల చప్పుడు
పొగగొట్టపు భూంకార ధ్వని
అరణ్యమున హరీంద్ర గర్జన
పయోధర ప్రచండ ఘోషం
ఖడ్గమృగో దగ్రవిరావం
ఝంఝానిల షడ్జధ్యానం
కావాలోయ్ నవకవనానికి

అన్న కవిత ప్రతీ సభలో గానం చేసేవాడు. ఇంటర్ తరువాత నేను లా చదువుకునేందుకు యూనివర్సిటీకి వెళ్ళిపోయాను. రెండవ సంవత్సరం ఇంటర్లో వేసవిశలవులకు నేను విహారి ఊరు వెళ్ళాను. విహారి ఇంటి దగ్గర ఉన్నపుడు ఎక్కువగా వ్యవసాయం పనులు చూసేవాడు.

ఆ వేసవిశలవుల్లో ఆఊళ్ళోవారికి ఒక సమస్య బాక్సైట్ ఖనిజరూపంలో వచ్చింది.

తూర్పున ఏటి కవతల పెద్ద కొండలున్నాయి. పదిహేనేళ్ళ క్రితం జియాలిజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు సర్వే చేసి ఆకొండల్లో భారీగా బాక్సైట్ మైకా గనులున్నాయనీ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది.

ఆ తరువాత రాష్ట్ర మైనింగ్ శాఖ మరింత సర్వేలు జరిపి కొన్ని వేల టన్నుల బాక్సైట్ ఆకొండల్లో నిక్షిప్తమై ఉందనీ, దానిని తవ్వితీస్తే కొన్ని లక్షలకోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తుందనీ ప్రకటించింది.

మరో రెండు నెలలకి రెండు పెద్ద కంపెనీలకు ఆబాక్సైట్, మైకాగనుల్ని తవ్వితీయడానికి, కాంట్రాక్ట్లిచ్చింది. ఆసమయంలో కొన్ని వందలకోట్లు అధికారపార్టీకి ఆకంపెనీలు ముట్టచెప్పాయని పత్రికల్లో వార్తలొచ్చాయి.

వెంటనే ఆకంపెనీలు వందలు ఎక్సవేటర్స్, టిప్పర్స్‌ని తీసుకొచ్చి బ్లాసింగ్ చేసి తవ్వడం మొదలుపెట్టాయి. అంతే! ఒక నెలలోనే ఆఊరి స్వభావమే మారిపోయింది. ఎక్కడ చూసిన ధూళి, దుమ్ము.. పొలాలమీద ఎర్రటి మట్టి, పచ్చటచేలన్నీ ఎర్రగా మారిపోవడం మొదలైంది. నిర్మలంగా ఉండే నీలాకాశం కాస్తా ఎర్రగా మారిపోయింది. చెట్లనీ ఆదుమ్ము, ధూళికి ఎండిపోవడం మొదలైంది.

పక్షులు ఉక్కిరిబిక్కిరి అయిపోవడం మొదలైంది. తోటలు మాడిపోసాగాయి.

నెలరోజులైన తరువాత ఆ ఊరితోపాటు చుట్టుప్రక్కల పది ఊళ్ళకు ఆదుమ్ము, ధూళి వ్యాపించింది. వాతావరణ కాలుష్యం కోరల్లో ఆచుట్టు పక్కల గ్రామాలన్నీ చిక్కులున్నాయి.

అప్పటికి విహారి గ్రాడ్యుయేషన్ పూర్తైంది. వెంటనే విహారి నన్ను పిలిచాడు. నేను వారంరోజులు తరువాత కృష్ణాపురం వెళ్ళాను. అప్పటికే అక్కడి ప్రజల్లో ఆందోళన మొదలైంది. మైనింగ్ పోరాటు సమితి పేరిట ఆందోళనలు మొదలయ్యాయి. విహారి కూడా అందులో ఏక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ప్రతీరోజు ఆచుట్టు పక్కల ఊళ్ళనుంచి ప్రజలు వేలాదిమందిగా వచ్చి మైనింగ్ ప్రాంతాల్లో లారీలను అడ్డుకోవడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి అరెస్ట్లు చెయ్యడం మొదలు పెట్టింది. చుట్టుపక్కల ఊళ్ళల్లో 144వ సెక్షన్ పెట్టారు. కృష్ణాపురం ఊళ్లో పోలీస్ పెకెటింగ్..

ఈ అల్లర్ల వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందనీ, ఆజిల్లా మంత్రికి ఆమైనింగ్ కాంట్రాక్ట్‌లో వాటాలున్నాయనీ పేపర్లలో వచ్చింది. ఈమైనింగ్‌కు ముఖ్యకారణం హర్షవర్ధనరావ్... అతను ఆమైనింగ్ కంపెనీ ఛైర్మన్. ముఖ్యమంత్రికి కావలసినవాడు. రాష్ట్రంలో పెద్ద పెద్ద నీటిపారుదల ప్రాజెక్ట్ కాంట్రాక్టులన్నీ అతని కంపెనీయే దక్కించుకుంది. సంవత్సరానికి 50000 కోట్లటర్నోవర్.. దేశంలో పెద్ద కంపెనీల్లో చోటు సంపాదించుకుంది. ఏ ప్రభుత్వం అతన్ని ఏంచెయ్యలేవు. ఒక వేళ అతని మీద కేసులు వేసినా వాదించడానికి పెద్ద పెద్ద లాయర్లున్నారు. అతనితో ఏ అధికారి ఢీకొన్న శంకరగిరిమాన్యాలు పట్టువలసిందే.

అటువంటి సమయంలో నేను అక్కడికి వెళ్ళాను. అప్పటికి నా 'లా' పూర్తైంది. దగ్గర్లోని పట్నంలో అప్పుడే 'లా' సిండికేట్ పెట్టి కేసులు వాదించడం మొదలుపెట్టాను.

నేను వెళ్ళేసరికి విహారిలేడు. ఊళ్లో జనాలని పోగుచేసుకొనీ ఆగని తవ్వకాల వల్లకలిగే నష్టాలను వివరిస్తున్నాడు. ఊళ్లో చాలా రోజుల నుంచి మనం అందరం ఏటికి ఎగువన కొండ దగ్గర చిన్న ఆనకట్ట కడితే చుట్టు పక్కల ఊళ్ళన్న సశ్యశ్యామలం అవుతాయనీ ఎమ్మెల్యేకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదు. కానీ మనకు నష్టంతెచ్చే ఈబాక్సైట్ మైనింగ్‌ని మాత్రం మొదలుపెట్టించి మనకు అన్యాయం చేసాడు.

ఈసారి అతను మన ఊరువస్తే అతన్ని వదలిపెట్టోద్దు." అనీ ఆవేశపూరితంగా మాట్లాడటం చూసాను. అతను చెబుతున్నది. ఊళ్ళో వాళ్ళంతా ఆసక్తిగా వినడం నాకు ఆశ్చర్యం కలిగింది.

ఆసాయంత్రం వాడు ఇంటికి వచ్చినపుడు నన్ను చూసి ఆనందించాడు.

" సందీప్! నిన్నెందుకు రమ్మన్నానో అర్ధ అయింది కదా? ఇలా ఊళ్ళల్లో ఉద్యమాలు చేస్తే ప్రభుత్వం పోలీసుల చేత దమనకాండ చేయించి ఉద్యమకారుల్ని జైల్లో పెట్టిస్తుంది. దీనివల్ల కొన్నాళ్ళకు ఉద్యమం నీరు కారిపోతుంది. అందుకనీ దీన్ని మనం న్యాయపోరాటం ద్వారా సాధించాలి. నీకు లాయర్‌గా బాగా తెలివితేటలున్నాయి. వెంటనే మనం హైకోర్టులో ఒక పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్' పిటిషన్ వేద్దాం. అలాగే ఈచుట్టూ పక్కల ఊళ్ళలోని పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందని, దీనికి రాష్ట్రప్రభుత్వం ఎలా అనుమతులిచ్చిందనీ, జాతీయ హరిత ట్రిబ్యునల్ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్.జి.టి) లో ఫిర్యాదు చెయ్యడం.. ఇలా పోరాడితే తప్ప ఫలితాలు రావు." అందుకే నిన్ను పిలిచాను. నువ్వు ఈవిషయంలో సీరియస్‌గా ఆలోచించి పిటిషన్లు తయారుచెయ్యి. ఓ స్నేహితుడిగా ఈసహాయం చెయ్యమనీ నిన్ను అభ్యర్ధిస్తున్నాను" అన్నాడు ఆవేశంగా విహారి.

" అది సరే.. అలాగే చేస్తాను. కానీ నువ్వేంటి ఇలా తయారయ్యావ్.. బాగా చదువుకున్నావ్. సైన్స్‌లో పీజీ చేసావు. రీసెర్చి చెయ్యాలన్నావ్.. సైటింస్టునవుతానన్నావు. ఆఖరికి ఉద్యమకారుడిగా మారిపోతున్నావ్ ఏమిట్రా" అని అడిగాను.

" సందీప్! మొదట్లో బాగా చదివి పెద్ద సైంటిస్టునికావాలనీ తద్వారా దేశానికి సేవచెయ్యాలనీ అనుకున్నాను. కానీ దీనివల్ల నీనొక్కడికే మహా అయితే నాకుటంబానికే ప్రయోజనం. అది స్వార్ధం అవుతుంది.

మానవుడు సామాజిక జీవి అనీ అరిస్టాటిల్ అంటే మానవుడు భయంకరమైన ప్రాణి అనీ థామస్ హాబ్స్ చెప్పాడు. ఈరెండింటిలోనూ సత్యం ఉంది. అదే ఈలక్షణాన్ని ఉపనిషత్తులు కూడా చెబుతున్నాయి. అలాగే చాణిక్యుడు అర్ధశాస్త్రంలో 'మత్స్యన్యాయం' గురించి చెప్పాడు. అంటే పెద్ద చేపల్ని చిన్న చేపల్ని తినేయడం. ఇవన్నీ చదివి, సమాజాన్ని చూసిన తరువాత నాకెందుకో వ్యక్తిగత ఎదుగుదల మీద విముఖత కలిగింది.

" నాహమర్ధరోదేవి లోకమా వస్తుముత్సహే విద్ధిమామృషిభిస్తుల్యం కేవలం ధర్మ మాస్తితమ్" అనీ రాముడు తాను అరణ్యానికి వెళతాడో వెళ్ళడో అనీ శంకిస్తున్నకైకేయితో అంటాడు. తాను అర్ధం ప్రధానుడనడు కాననీ, ధర్మానికీ ప్రాధాన్యత ఇస్తాననీ చెబుతాడు...

అందుకే నేను ఈవూరి బాగుకోసం, చట్టుపక్కల ఊళ్లకోసం నిలబడతాను. ఇదినేను నాకు నేనుగా తీసుకున్న వ్యక్తిగతనిర్ణయం. కాబట్టి నువ్వు వారం రోజుల్లో ఈపిటిషన్లు వెయ్యాలి. ఈదుర్మార్గాన్ని ఆపాలంటే ఇవే ఆయుధాలు" అన్నాడు విహారి...

నేను కాలేజిలో చదువుతున్నపుడు చూసినవి విహారికి ఇపుడు చూస్తున్న విహారికి ఎంతటి తేడా?

అతనిలో వచ్చిన ఈ పరిణామ క్రమానికి కారణం నాకర్థం కాలేదు..

ఆ రాత్రి ఇద్దరం భోజనాల తరువాత ఏటివైపు వెళ్ళాం. పౌర్ణమి కావడంతో శరత్ వెన్నెల ఆహ్లాదకరంగా ఉంది.

" దీపసంగతి చెప్పావు కాదు" అని అడిగాను.

దీప అతనికి డిగ్రీలో క్లాస్‌మేట్. అది కొద్దికాలంలోనే పరిచయానికి, ఆపరిచయం ప్రణయానికి దారితీసింది. కానీ దీప తల్లితండ్రులకు ఎందుకో విహారితో పరిచయం నచ్చలేదు. వాళ్ళు వ్యతిరేకించడం మొదలుపెట్టారు.

మొదట్లో ఒకటి రెండు సార్లు విహారి దీప ఇంటికి వెళ్ళి నా పెద్దగా పట్టించుకోని తల్లితండ్రులు ఆతరువాత ఆపరిచయం ప్రణయంగా మారకుండా అడ్డుకట్ట వెయ్యడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాము.

ఒక సారి విహారి దీప ఇంటికి వెళ్ళినపుడు ఆమెతండ్రి రామ్మూర్తి అతన్ని తనకూతురి కలవవద్దునీ గట్టిగా హెచ్చరించడంతో విహారి ఆమె ఇంటికి వెళ్లడం మానుకున్నాడు.

అయినా దీప తండ్రి మాట లెక్కచెయ్యకుండా అతన్ని కలుస్తునే ఉంది. ఈలోగా రామ్మూర్తి దీపకు పెళ్ళి సంబంధం చూసి పెళ్ళి చెయ్యాలనీ ఆలోచించి ఆమెకి ఓ అమెరికా సంబంధం చూస్తే దీప ఆఅబ్బాయితో తన ప్రేమ వ్యవహారం గురించి ఫోన్‌లో చెప్పడంతో ఆసంబంధం తప్పిపోయింది.

ఆతరువాత వీళ్ళ రెండు కుటుంబాల మధ్య గొడవలు ముదిరాయి. దీప తల్లితండ్రులతో గొడవపడి యూనివర్సిటీ హస్టల్లో ఉంటోంది. విహారి అప్పుడప్పుడు వెళ్ళి ఆమెని కలిసి వస్తుంటాడు.

" సందీప్! అన్నీ సమస్యలేనురా.. ఇవతల ఊళ్లో ఈసమస్య, అవతల నాప్రేమ, పెళ్లి ఓ సమస్య.. ఇవన్నీ ఎపుడు తీరతాయో' అన్నాడు.

ఆమర్నాడే నేను గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టుల్లో కేసుల్ని దాఖలు చేసి ఇంటికొచ్చాను.

----

## 4

ఇది నాస్నేహితుడు విహారి కథ... ఈకేసుల విషయం గురించి మాట్లాడటానికి రేపు నన్ను రమ్మన్నాడు. రేపు హరితట్రిబ్యునల్ నుంచి ఓఉన్నతస్థాయి బృందం ఆఊరువస్తోంది. ఈబాక్సైట్ విషయమై ఆసంస్థ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపడం, దాన్ని శాసనసభలో ప్రతిపక్షాలు ప్రస్తావించి సభను స్తంబించిచేయడంతో ఇపుడు రాష్ట్రంలో ఇది ఒక ప్రధాన సమస్యగామారింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ నాయకత్వంలో ఓ ఉన్నతస్థాయి బృందాన్ని పంపిస్తోందనీ వార్తలు రావడంతో నన్ను అక్కడికి రమ్మానమనీ విహారి ఫోన్ చేసి రమ్మన్నాడు.." అనీ జరిగిన దంతా మైత్రేయికి చెప్పాడు.

ఆమర్నాడు తెలతెలవారిక ముందే వాళ్ళిద్దరూలేచి తయారై జీపులో బయలుదేరాము. స్టేషన్‌కెళ్లే లోపల జరిగిన విషయాలన్నీ ఆమెకి చెప్పాడు సందీప్.

కొద్ది సేపటికీ జీపు స్టేషన్‌కి చేరుకుంది. అప్పటికింకా పాసింజరు రాలేదు.

" మీరే చెబుతున్నారు.. ఆడూళ్లో ఉద్యమాలు జరుగుతున్నాయనీ.. అందుకే దీపకు నేను తండ్రిని వ్యతిరేకించవద్దనీ, తల్లితండ్రులు చెప్పిన ప్రకారం నడుచుకుంటే మంచిదనీ చెప్పినా వినలేదు. ఇపుడు చూడండి ఏంజరుగుతుందో ఎవ్వరికీ తెలియదు" అంది చెట్టు కింద ఉన్న బెంచీమీద కూర్చుంటూ..

పాసింజర్‌కి బెల్ కొట్టడంతో అపుడే జనాలి రాకమొదలైంది.

" జీవితం మనం అనుకున్నట్లు సాగితే అందులో గొప్పతనం ఏముంది. ప్రతీదానికి భయపడితే ఏపనీ చెయ్యలేము. ఆఅమ్మాయి తనకిష్టమైన పనిచేస్తూన్నందుకు అభినందించాలి. అంటే ఆమె విహారిని మనసా, వాచా కర్మణా ప్రేమిస్తున్నట్లు అనుకోవచ్చు.

ఇంతలో పాసింజర్ వస్తున్నట్లు రెండవ బెల్లు కొట్టారు. మైత్రేయి బేగు పట్టుకుంటూ లేచి నిలబడి" సందీప్ గారూ! మరో పదిరోజుల తరువాత నేను కోనసీమ దగ్గర ఒక పల్లెటూరు వెళ్ళాలి. అక్కడ నాస్నేహితురాలుఉ వరూధిని ఉంది. వాళ్ళ నాన్నగారు మా ఊరిస్కూల్లో టీచరుగా పనిచేసారు. నేను ఢిల్లీ వెళ్ళకముందు అక్కడ 8వ తరగతి దాకా చదువుకున్నాను. ఆతరువాత విడిపోయాము. వాళ్ళ నాన్నగారు మంచి సంగీతకారులు. మేం అందరం ఆయన దగ్గర వర్లాల దాకా సంగీతం నేర్చుకున్నాను. ఇపుడు అది సంగీత పాఠశాల నడుపుతూ అందరికీ సంగీతం, వీణ నేర్పుతున్నాది. వాళ్ళ ఊళ్ళో రామాలయం కొత్తగా కట్టించారుట. ఆరోజు నాతో రావాలి... మీరుకాదన కూడదు." అంది మైత్రేయి..

ఇంతలో పాసింజర్ ప్లాట్‌ఫారం మీదకు వచ్చింది. ఆమె రిజర్వ్‌డ్ భోగీలో ఎక్కుతూ అతనికి వీడ్కోలు పలికింది.

సందీప్ కూడా ఆమెకు చేయి ఊపుతూ వీడ్కోలుపలికాడు.

" మైత్రేయి గారు! వెళ్లగానే చేరినట్లు ఫోన్ చెయ్యండి. మీరు మళ్ళీ ఎప్పుడు మాఊరు వస్తారు. కార్తీకంలో రండి. బాగుంటుంది... " అన్నాడు. అప్పటికే రైలు కదిలిపోయింది.

" అలాగే... మరి మీరు కోనసీమవస్తారా లేదా? అంది కిటికిలోంచి అతన్ని చూస్తూ...

అతను చేయి ఊపుతూ " వస్తాను లెండి" ... అన్నాడు.....

అలా రానురాను ట్రైను పూర్తిగా కనుమరుగయ్యే దాకా అక్కడే ఉండి అతను కృష్ణపురం బయలుదేరాడు.

కృష్ణాపురం అతను చేరేసరికి మధ్యహ్నం పన్నేండైంది. అప్పటికీ జాతీయ హరితట్రిబ్యునల్ సభ్యులు ఆబాక్సైట్ గనులు తవ్వుతున్న కొండల్ని పరిశీలించడం మొదలైంది. వాళ్ళదగ్గర జియోలాజికల్ మేపులున్నాయి.

ఆసభ్యులతో పాటు కలెక్టర్, సబ్-కలెక్టర్, తహసీల్దార్, మైనింగ్ డైరెక్టర్స్.. ఇలా రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద బృందాన్నే పంపింది. ఎందుకంటే పర్యావరణ విషయంలో హరిత ట్రిబ్యునల్ చెప్పిందే వేదం. ఒకసారి గానీ అది రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగాని తీర్పు ఇస్తే సుప్రీం కోర్టుకూడా ఏమీ చెయ్యలేదు.

మధ్య మధ్యలో వాళ్ళు తహశీల్దార్‌ని, కలెక్టర్ని కొన్ని ప్రశ్నలు వేస్తుంటే సరియైన సమాధానలు ఇవ్వటంలేదు వాళ్ళు.

ఆ సమయంలో నేను కల్పించుకొనీ " సార్! నాపేరు సందీప్... ఇతను విహారి.

" మేము మీకు ఈమైనింగ్ విషయమై ఫిర్యాదు చేసాము." అని పరిచయం చేసుకున్నా సందీప్.

" ఒకే ! చెప్పండి మీ అభ్యంతరాలు ? దీనివల్ల మీకు ఏవిధంగా నష్టం?

" సార్! రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మైనింగ్ ప్రాజెక్టుని మొదలు పెట్టే మందు జాతీయహరిత ట్రిబ్యునల్ యొక్క అనుమతి తీసుకోలేదు. అసలు దీన్ని ప్రారంభించే ముందు గ్రామసభల అనుమతి తీసుకురాలేదు. అసలు దీన్ని ప్రారంభించేముందు గ్రామ సభల అనుమతి తప్పనిసరి.. ఈచుట్టూ పక్కల ఉన్న సుమారు 25 గ్రామాలు అన్నీ వ్యవసాయం ప్రధాన వృత్తిగా బతికే రైతులున్న గ్రామాలు. ఇక్కడ రెండు పంటలు పండుతాయి. నీటికి కొదవలేదు. 20 అడుగుల్లోనే ఏటి ఒడ్డున ఉండడంవల్ల నీరు పడుతుంది. అటువంటిది ఈబాక్సైట్ ఖనిజాన్ని వెలికితీస్తే పర్యావరణాని ఎంత ముప్పోమీరు చూడండి. గ్రామాల్లో ఎక్కడ చూసిన దుమ్ము, ధూళి.. పక్షులన్నీమాయమైపోతున్నాయి. నీటికాలుష్యం వల్ల చాలా మందిరోగాల బారిన పడుతున్నారు. సాయంత్రం అయ్యేసరికి రోడ్లమీద ఇళ్లమీద రెండు ఇంచీలమందంతో ఎర్రటి ఖనిజం పేరుకుపోతుంది. తాగే బావుల్లోనూ, చెరువులు ఈ బాక్సైట్ దాటికి విషపూరితంగా మారిపోతున్నాయ్. రెండునెలలకే ఇలా అయితే ఎలాచెప్పండి. దీన్ని వెంటనే ఆపకపోతే ఈచుట్టూ పక్కల గ్రామాలన్నీ నాశనం అయిపోతాయి." అన్నాను అతనికి దండం పెడుతూ.

ఆమర్నాడు కూడా ఆబృందంలో పర్యటించి రిపోర్ట్ని త్వరగా పంపించి వెంటనే స్టాప్ ఆర్డర్స్ ఇవ్వమనీ వాళ్ళను కోరేము.

ఆబృందం ఇంకో రెండుసార్లు వచ్చే అవకాశం ఉందనీ తెలిసింది.

మరోవారం రోజుల తరువాత కోర్టులో మాపిటిషన్ వాదలనికవచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అవ్వకేట్ జనరల్ వాదిస్తూ ఈకేసు అసలువాదనార్థ మైనది కాదనీ, ప్రభుత్వం మైనింగ్శాఖ అన్నీ జాగ్రత్తలు, అనుమతులు తీసుకొని ఈపనులు మొదలుపెట్టిందనీ, కాబట్టి ఈకేసుని డిస్మిస్ చెయ్యమనీ కోరాడు.

అపుడు సందీప్ పిటిషనర్ తరుపున వాదిస్తూ " రాష్ట్ర ప్రభుత్వం కోర్టును తప్పుదారి పట్టిస్తోంది. ఏఅనుమతులు తీసుకోలేదు. జాతీయ హరిత ట్రిబ్యునల్స్ యొక్క ఆమోదం తీసుకోలేదు. ఈమైనింగ్ వల్ల చుట్టుపక్కల వందల గ్రామాల్లో పర్యావరణ సమస్యలు తలెత్తి ప్రజలు ప్రాణాలకు, జంతువులకు, పక్షులు ఉనికి ప్రమాదం ఏర్పడుతుంది. మేము హరిత టిబ్రునల్కి ఫిర్యాదు చేస్తే ఆబృందం మొన్ననే పర్యటించింది. ఒక వేళ రాష్ట్రప్రభుత్వమే గానీ అనుమతులు తీసుకుంటే ఆబృందం ఎందుకొస్తుంది. కాబట్టి కోర్టువారు వెంటనే దీన్ని ఆపివేసే ఉత్తర్వులు ఇవ్వాలనీ కోరుతున్నాను." అంటూ వాదనలు ముగించాడు సందీప్.

మొత్తంమీద రెండురోజులు సందీప్ అడ్వకేట్ జర్నల్వాదనలు వినిపించాయి.

మూడవరోజు కోర్టు పిటిషన్ని స్వీకరించి రాష్ట్రప్రభుత్వానికి, హరిత ట్రిబ్యునల్కి, మైనింగ్శాఖకి నోటీసులు జారీ చేసి పదిహేనురోజుల తరువాత రమ్మనమనీ కేసుని వాయిదా వేసింది.

ఒక విధంగా ఇది మాకు విజయమే... అసలు హైకోర్ట్‌లో కేసు ఎడ్మిట్‌కాకుండా చూడాలనీ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలుచేసింది. అందుకోసం లక్షల రూపాయలుఖర్చు పెట్టి పెద్ద న్యాయకోవిదులను రంగంలోకి దించింది. అయినా మావాదనలో ఉండేవాస్త వికత, నిజాలు కేసుకి బలమై నోటీసుల దాకా వచ్చింది.

విహారి ఆసాయంత్రం సందీప్‌ని కావలించుకొనీ అభినందిస్తూ" సందీప్! నాకు మొదట్నుంచీ నీమీద నమ్మకం.. నీకు సర్వీస్, పెద్దగా లేకపోయినా నీవాదనా పటిమ, కేసు పరిశోధనలో తీసుకునే జాగ్రత్తలు, ప్రత్యర్థా వ్యూహాల్ని పసికట్టే నేర్పు... దీనివల్ల నువ్వు భవిష్యత్తులో గొప్ప న్యాయవాదినయ్యే సూచనలు మెండుగా ఉన్నాయి. న్యాయవాది వృత్తి చదరంగం ఆటలాంటిది. ప్రత్యర్థి ఎత్తుల్ని ఎవరైతే ముందుగా పసికట్టి తదనుగుణంగా వ్యూహత్మాకంగా ఎత్తులు వేస్తారో వారు గెలుస్తారు. అది నీలో పుష్కలంగా ఉన్నాయి. " అంటూ ఆకాశంలోకి ఎత్తేసాడు.

ఆసమయంలో సందీప్‌క్ తను చదివిన న్యాయశాస్త్రం గుర్తుకురాసాగింది.

ఎప్పుడైతే జాతీయహరిత ట్రిబ్యునల్ మాఫిర్యాదుపై స్పందించి తనిఖీ బృందాన్ని పంపడం, కోర్టు వాళ్ళు కేసుని స్వీకరించి అందరికీ నోటీసులు జారీచేయడంతో కృష్ణాపురంతోపాటు చుట్టు పక్కల గ్రామాల్లో ఉద్యమాలు ఊపందుకున్నాయి. మైనింగ్ కంపెనీకి చెందిన టిప్పర్స్‌ని కొందరు ఆందోళనకారుల తగుల బెట్టడంతో మైనింగ్ కార్యకలాపాలను ఆకంపెనీ తాత్కాలికంగా ఆపివేసింది.

సందీప్ ఇంటికొచ్చి వ్యవసాయ పనుల్లో మునిగిపోయాడు. వారం రోజుల తరువాత ఒకరోజు అతనికి మైత్రేయి నుంచి ఫోన్ వచ్చింది. తాను ఫ్లైట్‌కి రాజమండ్రి వచ్చి అక్కడినుంచి కోనసీమకి బయలుదేరుతున్నానీ, మీరు కూడా బయలుదేరిరావలెను 'అనీ చెప్పడంతో సందీప్ ఆలోచనలోపడ్డాడు. మొదట్లో వెళ్ళాలావద్దా అనీ సంశయించినా ఆమె అంతగా చెప్పడంతో కాదనలేక వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

విశాఖ దాకా స్కార్పియోలో వచ్చిన తరువాత అతనితో ఆలోచనవచ్చింది. మళ్ళీ బస్సుకి బయలుదేరడం, అక్కడనుండి ఇంకెన్నో మారి ఆఊరుకి వెళ్ళడంకన్నా జీపులోనే వెళ్లిపోతే తిన్నగా ఆఊరెళ్ళిపోవచ్చు. మళ్ళీ పని అయ్యాక తిరిగి వచ్చేయవచ్చు అనీ అతని కనిపించి మైత్రేయికి ఫోన్‌చేసిచెప్పాడు.

వెంటనే ఆమె తను రాజమండ్రిలో ఎదురుచూస్తూ ఉంటాననీ, కలిసి వెళ్లిపోవచ్చనీ చెప్పింది.

విశాఖ నుంచి రెండున్నర గంటల్లో రాజమండ్రి చేరుకున్నాడు. ఆమె చెప్పిన ప్రకారం వెళ్ళి ఆమెని ఎక్కించుకొని మళ్ళీ బయలుదేరింది స్కార్పియో..

" మైత్రేయి గారూ! ఆమె అంటే మీ స్నేహితులరాలు మీరు వెళ్ళడం సహజం. కానీ మీతో పాటు నేను వస్తే వాళ్ళేమనుకుంటారో? మీకు ఇబ్బందికాదా? మనగురించి ఎవరు తప్పుగా అనుకున్నా బాధపడాలి" అన్నాడు సందీప్..

" మనం ఎలా ఉన్నా సమాజం ఏదో ఒకటి అనుకుంటూనే ఉంటుంది. దానిగురించి మీరు పెద్దగా ఆలోచించేకండి. అయినా వరూధినితో నేను అన్నీ చెప్పాను. మీరునాకు తోడుగా వస్తున్నారనీ, ఈప్రదేశం

నాకు కొత్త అనీ దానితో చెప్పాను. కాబట్టి అదేమి సమస్యకాదు. దానిగురించి మీరు ఎక్కువగా ఆలోచించకండి అనీ చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నాడు సందీప్..

ఆతరువాత ఆమె చెప్పిన ప్రకారం జీపు బయలుదేరింది. ముందుగా కోనసీమ ముఖద్వారమైన రావులపాలెం చేరుకుంది. అక్కడనుంచి అమలాపురం దారిపట్టింది. కాలువ ఒడ్డుమీద నుంచి చాలా దూరం ప్రయాణించినతరువాత ఐనవిల్ల తరువాత ఆపల్లె.

పచ్చటి కొబ్బరితోటల మధ్యలోంచి, కాలవగట్టు మీదనుంచి వెళుతుంటే అతనికి చాలా ఆనందం కలగసాగింది. ý2

ఇంక మైత్రేయి కైతే ఆపచ్చటి ప్రకృతిని చూసి మనస్సు పులకించిపోసాగింది. ద్రాక్షారామం గుడికి వెళ్ళి దర్శనం చేసుకున్నారు. అక్కడ శివుడిలింగం చాలా పొడవుగాఉంది. ఆగుడికూడా చాలా పురాతనంగా ఉంది. చాలా సేపు ఆగుడి సౌందర్యాన్ని చూసిన తరువాత కోటిపల్లి రేవుకి చేరుకున్నారు.

అది గోదావరి ఒకపాయ.. ఒడ్డుని రాసుకుంటూ గోదావరి ప్రవహిస్తోంది. గట్టంతా పచ్చటి కొబ్బరిచెట్లు.. కనుచూపుమేరంతా సముద్రంలా గోదావరి దూరంగా తెరచాపలతో పడవుల రేవువైపు వస్తున్నాయి. సూర్యుడి కిరణాలు గోదావరి తగలపైపడి పరావర్తనం చెందుతున్న దృశ్యం మైత్రేయికి చాలా నచ్చింది.

కోటిపల్లి రేవంటే ఆమెకి చాలా ఇష్టం. చాలా సినిమాల్లో ముఖ్యంగా బాపు సినిమాల్లో ఎక్కువగా చూసింది. సాక్షి, బుద్ధిమంతుడు సినిమాల్లో చూసింది.

ఎత్తైన గోదావరి ఒడ్డు, ఒడ్డు మీదనే విశాలమైన వటవృక్షం, దీనికింద కాంక్రీటు చవటా.. నిర్మలంగా పార్ గోదావరి ... కోనసీమకి గోదావరంటే ప్రేమ. వాళ్ళకి అది జీవనాధారం..

" గలగలనీ వీచు చిరుగాలిలో కెరటమై
జలజలనిపోరు సెలయేటిలో తేటనై"

అన్న కృష్ణశాస్త్రి కవిత ఆమెకు ఆక్షణంలో గుర్తుకొచ్చింది.

ఎక్కడోనాసికాత్రయంబయంలో ఒక చిన్నపాయగా పుట్టిన గోదావరి కోనసీమ కొచ్చేసరికి విశాలత్వాన్ని సంతరించుకొని మూడుపాయలుగా విడిపోయి సముద్రంలో కలవడం... గోదావరి ఆంధ్రుల జీవనవాహిని. ఒక్కసారి గట్టు మీదనుంచి మెట్లద్వారా దిగి ఆనదీమ తల్లి వీటిని తలమీద చల్లుకుంది.

ఆతరువాత వచ్చి జీపులో కూర్చుంది. మళ్ళీ జీపు ప్రయాణం మొదలైంది.

పచ్చటి కొబ్బరి తోటలమధ్యలోంచి, అమాయకమైన పల్లెసీమల్లోంచి.. వెళుతోంది.

" పచ్చని పచ్చికల మధ్య
విచ్చిన తోటలమధ్య
వెచ్చని స్వప్నాల మధ్య
మచ్చికపడని పావురాల మధ్య
పరుగెత్తే నిర్ఘరులమధ్య

తెరలెత్తేముని మాపులమధ్య" తిలక్

అమృతం కురిసిన రాతిలోని గేయం గుర్తుకు వచ్చింది.

సాయంత్రం అవుతుండగా వాళ్ళు ఆఅగ్రహారం చేరుకున్నారు. పచ్చటితోటల మధ్య ఉందా ఊరు. మధ్యలో పెద్ద కాలవు, దానికో వంతెన, మధ్యలో రాములవారి గుడి.. ఊరినిండా జనాలు. చూడటానికి ఆపల్లె చాలా బాగుంది. సందీప్‌కి బాగానచ్చింది.

ఆసాయంత్రం ఊళ్లోకి వెళ్ళారు. ఊరంతా సందడే ప్రతీ ఇల్లు తోరణాలతో, అలంకరణలతో వెలిగిపోతున్నాయి. ఆమర్నాడు రామాలయంలో ధ్వజరోహణం, విగ్రహప్రతిష్ట అక్కడ పురాతన రామాలయం ఉండేది. అది పాడుపడిపోతే వరూధినినడంకట్టి దానికి మరమ్మతులు చేయించింది.

వరూధిని భర్త శంకరం ఆఊరి సర్పంచ్.. మంచివ్యక్తి. భార్య మాటకు గౌరవం ఇచ్చేవక్తి. బాగా చదువుకున్నవాడు. ఆఊళ్లోవాళ్ల కుటుంబంచాల మోతుబరి కుటుంబం... ఊరికోసం పాటుపడే కుటుంబం.

వరూధిని ఆఊరిరామాలయం పక్కనే ఒక సంగీత పాఠశాలని ప్రారంభించింది. సుమారు ఏభైమంది విధ్యార్థునులు అందులో సంగీతం నేర్చుకుంటున్నారు. కర్నాటక సంగీతం.

సందీప్‌ని, మైత్రేయిని వరూధిని ఆపాఠశాలకు తీసికెళ్ళి నేర్చుకుంటున్న అమ్మాయిలను పరిచయం చేసింది.

ఆమర్నాడు రామాలయంలో వరూధిని బృందం కర్నాటక సంగీతగాత్ర కచేరి ఉంది. అందుకే వాళ్ళంతా రిహార్సెల్ చేసుకుంటున్నారు.

అందరూ త్యాగరాజు కృతులు, అన్నమయ్య కీర్తనలు పాడుతున్నారు. సందీప్‌కి సంగీతంలో కొద్దిగా అభినివేశం ఉంది. అందుకే వాళ్ళని నిశితంగా గమనించాడు.

ఒక మూల నుంచి పిబరే రామరసం... రసన్ అన్నత్యాగయ్య కృతివీనులకు విందు చేస్తుంటే ఇంకో పక్కనుంచి పంచరత్న కీర్తనల్లోని 'ఎందరో మహానుభావులు' చెవులకు ఇంపుగా వినిపించసాగింది.

అది చాలా విశాలమైన హాలు... గోడలనిండా ప్రముఖ వాగ్గేయకారుల పెద్ద పెద్ద చిత్రపటాలు ఆహుతులను ఆకర్షిస్తున్నాయి. త్యాగరాజస్వామి, అన్నమయ్య, శ్యామాశాస్త్రి, వాసుదేవాచారి.. ఇలా ఎందరో ప్రముఖుల చిత్రాలు.. ఇంకోపక్క బాలమురళీకృష్ణ గారి చిత్రం, ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి, వసంతకుమారి ఇలా ఈశతాబ్ధపు వాగ్గేయకారులవి కూడా ఉన్నాయి.

ఆహాలుని చూస్తుంటే వరూధిని కళాహృదయాన్ని మెచ్చుకోలేకుండాపోయాడు సందీప్..

" వరూధిని గారూ! అసలు ఈపాఠశాలని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మీరు చేసిన పని చాలా గొప్పది. కొన్ని తరాలు గుర్తుండిపోయేపనిని మీరు చేసారు. అసలు కర్నాటక సంగీతమన్నా, కీర్తనలు, కృతులన్నా మరచిపోతున్న ఈ తరంలో మీరు ఆవాగ్ధేవికి మళ్లీ పట్టాభిషేకం చేస్తున్నారు. అందుకు మీకభినందనలు.. మైత్రేయి గారు నన్ను బలవంతపెట్టకపోతే నేనే గొప్ప అవకాశాన్ని కోల్పోయేవాడిని. అందుకు ఆవిడకి కూడా కృతజ్ఞతలు.. ఆత్యాగయ్య అన్నట్లు ఎందరో మహానుభావులు.. మీలాంటివారు.. అందరికీ వందనములు అన్నాడు. సందీప్ తన చెదుర్చిన కళ్ళనుతుడుచుకుంటూ..

ఏమండోయ్! వరూధిని గారూ.. కాసేపు మీపిల్లలతో ముచ్చటించవచ్చా? వరూధిని గారూ.. కాసేపు మీ పిల్లలతో ముచ్చటించవచ్చా? అని అడిగాడు సందీప్...

" తప్పకుండా! మాట్లాడండి... నిజానికి వాళ్ళకి సంగీతంతోపాటు ఆవాగ్గేయకారులు, రాగాల గురించి కొద్ది కొద్దిగా నాకుతెలిసినవి అపుడప్పుడు చెబుతున్నాను" అంది వరూధిని..

" పిల్లలూ! మీకు త్యాగరాజు గురించి తెలుసా?"

" తెలుసు మాస్టారూ! రాముడిమీద కృతులు వ్రాసిన భక్తుడు".

అతను ఎక్కడపుట్టాడో... ఎపుడు పుట్టాడో, అతనే భాషలో వ్రాసాడో తెలుసా? సంగీత త్రయం గురించివిన్నార? పంచరత్న కీర్తనలు ఏవి.. ఇలా కొన్ని విషయాలు చెబుతాను వినండి.

" త్యాగరాజుస్వామి ఇంటిపేరు కాకర్ల.. అతని పూర్వీకులది ప్రకాశం జిల్లాలోని కాకర్ల అన్నగ్రామం. ఆతరువాత వాళ్ళ కుటుంబం ప్రస్తుత తమిళనాడులోని తంజా ఊరు వెళ్ళిపోయారు.. త్యాగరాజు 18వ శతాబ్ధానికి చెందినవాడు. అతను రామభక్తుడు. మొత్తం కీర్తనలన్నీ రాముడి మీదే వ్రాసాడు. జగదానందకారకా, దుడుకుగల నన్నే, సాధించెనే, కనకనరుచిరా, ఎందరో మహానుభావులు.. ఈ ఐదంటినీ పంచరత్న కృతులు అంటారు. రాగంతానం పల్లవి ఉండేటట్లు ఇవన్ని వ్రాయబడ్డాయి. ఇందులో జగదానంద కొరక నాటాయి రాగంలో, దుడుకుగల గౌళరాగంలో, సాధించెనే అరభిరాగంలో, కనకన రుచిర వరలిరాగంలో, ఎందరో మహానుభావులు శ్రీరాగంలో స్వరపరచబడ్డాయి.

త్యాగయ్య, శ్యామాశాస్త్రి, ముత్తు స్వామిదీక్షితార్లు వీళ్ళని సంగీతత్రయం Trinity of Casuatic Music అంటారు.

అలాగే తాళ్లపాక అన్నమాచార్యులది కడపజిల్లాలోని తాళ్ళపాక గ్రామం. 16వ శతాబ్ధం కవి.. అన్ని ఆ ఏడు కొండలవాడిపై కీర్తనలు వ్రాసేడు. సుమారు 33,000 కీర్తనలు మనకు లభించాయి. కొండలలో నెలకొన్నా కోనేటిరాయుడువాడు లాంటి గొప్ప కీర్తనలు ఆయన రాసేడు. ఆపద కవితా పితామహుడు 95 సంవత్సరాలు ఈభూమి మీద నివసించి ఆస్వామికి ఎంతో పదసేవ చేసాడు."

సర్లేండి.... మిగతావి మీటీచరుగారు చెబుతారు" అన్నాడు. సందీప్..

" చాలా మంచివి, తెలియని విషయాలు మాకు మాపిల్లలకు చెప్పారు. మీకు సంగీతంలో, వాగ్గేయకారులమీద మంచి అభినివేశం ఉందని తెలుస్తోంది. " అంది వరూధిని చప్పట్లు కొడుతూ..

ఆసాయంత్రం గోదావరి ఒడ్డుకి వెళ్లారు మైత్రేయి, సందీప్..

పడమటి సంధ్యారాగం... పడమర కొండల్లోకి సూర్యుడు జారుకుంటున్నాడు. ఎర్రటి కిరణాలు గోదావరిలో మిలమిల మెరుస్తూన్నాయి.

" మీకు సంగీతంలో బాగా జ్ఞానం ఉన్నట్లు ఈరోజు తెలిసింది. మంచి విషయాల చెప్పారు." అంది మైత్రేయి.

" పల్లెల్ని ఈగ్లోబలైజేషన్ మింగేస్తోంది. ఈతరం వాళ్ళు పల్లెల్లో ఉండటానికి ఇష్టపడటంలేదు. వీళ్లంతా మన సంస్కృతీ ఉండటానికి ఇష్టపడటంలేదు. వీళ్లంతా మన సంస్కృతీ వారసత్వ సంపదను

దూరం చేసుకుంటున్నారు. చూడండి.. ఈపల్లె జీవనం ఎంత బాగుందో.. ఎంతసేపు విమానాల్లో ప్రయాణం, కంప్యూటర్లు, మొబైల్స్, స్మార్ట్‌ఫోనులు.. సాఫ్ట్‌వేర్.. పిజ్జాలు.. బర్గర్స్.. ఇంగ్లీషుభాష, పాశ్చాత్యపోకడలు. ఇలా సమాజం ఎక్కడికో గమ్యం తెలియని పయనం కొనసాగిస్తోంది.

దీనివల్ల మన తరువాత తరానికి రాగ ద్వేషాలుతగ్గిపోతాయి. మానవసంబంధాల్లో పెద్ద మార్పులు రావోచ్చు." అన్నాడు సందీప్ నిరాశగా..

" మీరు చెప్పింది నిజం.. ఈమార్పుల్ని ఎవ్వరూ ఆపలేరు. పదండి వెళదాం.. గోధూళి వేళ ప్రవేశిస్తోంది." అంది నవ్వుతూ..

## - 6 -

ఆమర్నాడు సాయంత్రం రామాలయంలో కొత్తగా తయారు చేసిన ధ్వజారోహణం, సీతారాముల విగ్రహాలు ప్రతిష్ఠ చెయ్యడం జరిగింది.

ఆసందర్భంగా ఆఊరి పెద్దలు, వరూధిని సందీప్‌ని ప్రసంగించమన్నారు.

" ప్రతీ మానవుడూ తన జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవిస్తుంటాడు. ఈకష్టాలకు కారణం ఏమిటో అనీ జాగ్రత్తగా పరిశీలిస్తే నూటికి తొంభై శాతం కారణం తోటి మానవుడే అనీ స్పష్టం అవుతుంది.

మానవుడికి అత్యధికంగా దానవత్వము, కొంచెం మానవత్వము ఉంటాయనీ శంకరాచార్యులవారు చెప్పారు.

మానవునిలో స్వార్ధపరత్వం జీవితాంతం అతన్ని వెన్నంటి ఉంటుంది. ఒక్క క్షణం కూడా విడిచిపెట్టాడు. ఈ స్వార్ధపరత్వాన్ని ఉపనిషత్తులు కూడా చాటి చెబుతున్నాయి.

అందుకే లోకంలో స్వార్ధకం, అవినీతి, బంధుప్రీతి ఆధర్మం పెరిగిపోతున్నాయి. మనలో ధర్మాచింతన తగ్గిపోతోంది.

ఆధ్యాత్మికచింతన పెరిగితే మానవుడిలో స్వార్ధంతగ్గుతుంది. పరులకు సేవ చెయ్యాలి. ఇవన్నీ పెంపోందాలంటే ప్రతీ వాళ్ళు రామయణాన్ని విధిగా చదవాలి. రాముణ్ణి ఆదర్శంగా తీసుకురావాలి.

" ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వైదైశ్చసమ్మితమ్‌య: పఠే ద్రామ చరితం సర్వ పాపై: ప్రముచ్యతే॥ రామచరిత్ర పరిశుద్ధిని కలిగించును. పాపములను నశింపచేయును. పుణ్యములను ఇచ్చును. ఇది వేదాలతో సమానం దీన్ని చదువువానికి సర్వపాపములు తేగలను.

మీ అదృష్టం కొద్దీ ఈరామాలయం మళ్ళీ కొత్తగా నిర్మించబడింది. రామాలయం అన్నది ప్రతీ ఊరికి ఒక ఆధ్యాత్మిక కేంద్రం. ఇది ఉంటే ఊళ్ళో శాంతి, సౌభాగ్యం వెల్లివిరుస్తాయి. ఇది ఉంటే సాయంత్రాలు భజనలుఉ, హరికథలు, మంచిని చెప్పే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు.. ఇలా ప్రతీ వారికీ ఈగుడి ఒక పాఠశాలలలా మంచిని బోధిస్తుంది.

ప్రతీ పల్లెలో ఈరామాలయాలు సాంస్కృతిక కేంద్రాలుగా భాసిల్లాలి. అందుకే రామాలయంలేని ఊరు ఉండదు.

క్రేంచపక్షిని వేటాడి చంపిన తరువాత బోయవాడైన వాల్మీకి మహర్షిగా మారి రామాయణాన్ని

మనకందించాడు. ఈమార్పు ప్రతివానిలో రావాలి. చెడుపై మంచి విజయం రామాయణం.

రామాయణం చదివితే ఏం ప్రయోజనం కలుగుతుందనీ ఈతరం యువతకు ఓ సందేహం. రామాయణాన్ని చదివితే మనుషులు పరిపూర్ణ వ్యక్తులుగా మారతారు. దీనివల్ల చిన్న చిన్న కష్టాలకు ఆత్మహత్యలు చేసుకునే ఆలోచనలు గానీ, ఆస్తిపాస్తులకోసం అన్న తమ్ములతో తగవులు గానీ, పెట్టుకోరు.

దశరథపుత్రుడైన రాముడు తన జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించాడు? ఎన్నో పరీక్షలు ఎదుర్కొన్నాడు? అయినా ధైర్యాన్ని వీడలేదు. ఓటమిని అంగీకరించలేదు.

రాముడుతో మనకి పోలికేమిటి? అన్నీ అనుకోరాదు. రాముడు ఎక్కడాతాను దేవుడిననీ చెప్పుకోలేదు. అలా ప్రవర్తించనూలేదు. సాధారణ మనిషిగానే జీవించి, ఆటుపోట్లని తట్టుకొని జీవితాన్ని గడిపాడు. విజయాలను అందుకున్నాడు. రామాయణం అంటే రాముడు నడిచినదారి.

వాల్మీకం చదవకపోతే మనం ఎంతో కోల్పోతాము. ఇందులో సకలవేదాలసారం, ఉపనిషత్తుల రహస్యం ఇమిడిఉన్నాయి. వ్యక్తిధర్మం, రాజుధర్మం, పుత్రధర్మం, అన్నింటికీ మించిన మానవధర్మం రామకథలో అంతర్లీనంగా చెప్పబడింది.

కాబట్టి కొత్తతరం యువకులు రామాయణ, భారత, భాగవతాలు చదవండి. సక్రమమార్గంలోనడవండి. ఈకొత్తగా కట్టిన రామాలయం మీ ఊరికంతటికీ విలువులు నేర్పి, భక్తిని పొందిస్తున్నది అనీ నమ్ముతున్నాను.

చివరగా యోగవాసిష్టంలో వశిస్టుడు రామునితో ఇలా అంటాడు.

" తరవోసి హి జీవంతి జీవంతి మృగపక్షిణ:

సజీవతిమనోయస్యమననే వహిజీవతి"

అంటే చెట్లు, మృగాలు, పక్షులు జీవిస్తాయి. కానీ ఎవరైతో మనసుతో మనసారా జీవిస్తారో వాళ్ళే నిజంగా జీవించినట్లు. వాళ్ళ జీవితమే సార్థకం."

" చలంతి గిరయ: కామం

యుగాంత పవనాహతా:

కృచ్ఛేపినచలత్వేన

ధీరాణా నిశ్చలంమన:"

అంటే ఎట్టి పరిస్థితుల్లోను ధీరుల మనస్సు చలించదు".

అనీ సందీప్ తన ప్రసంగాన్నీ ముగించడంతో ఆలయప్రాంగణమంతా చప్పట్లు మారుమ్రోగిపోయింది.

వెంటనే అక్కడ దీపస్తంభంలోని దీపాలను వెలిగిస్తూ.

"దీపం జ్యోతి పరం బ్రహ్మ

దీపం సర్వత మోపహం

దీపేన సాధ్యతే సర్వం

సంధ్యా దీపం నమోస్తుతే" అనీ నమస్కారం చేసి క్రిందికి దిగిపోయాడు సందీప్..

ఆతరువాత ప్రజలంతా సీతారాముల్ని దర్శించుకున్నారు.

మరో గంటకు ఆలయ ప్రాంగణంలో కొత్తగా కట్టిన స్టేజిపై వరూధిని తన సంగీతాలా పన ప్రారంభించింది.

ముందుగా " ఎందరో మహానుభావులు

అందరికీ వందనములు" పాడింది..

ఆతరువాత జగదానందకారకా, ఆతరువాత పిబరే రామరసం... నిధి చాలా సుఖమా.. రాముని సన్నిధి సేవ సుఖమా...

ఆకీర్తనలు వింటూ ప్రజలు మైమరిపోవడం సందీప్ గమనించసాగేడు. ఆతరువాత అన్నమయ్య పదార్చన ప్రారంభమైంది.

అదివో అల్లదిగో శ్రీహరివాసము..

జో అచ్యుతానంద జోజోముకుందా

అలా ఎన్నో కీర్తనలు ఆమెనోట్లోంచి జాలువారాయి.

చివరగా భక్తి రామదాసు

రాముని వారము మాకేమి విచారము' పాడి కచేరిని ముగించింది.

ఆమర్నాడే సందీప్, మైత్రేయి బయలుదేరి ఇంటికి వచ్చేసారు.

బాగా అలసిపోడంతో మైత్రేయి పూర్తిగా ఆరోజంతా సందీప్ వాళ్ళింట్లో విశ్రాంతి తీసుకొని మర్నాటి ఉదయాన్నే యబలుదేరింది.

ఆమెని స్టేషన్ దగ్గర వదిలి పెడుతున్నపుడు సందీప్ " మైత్రేయి గారు మీకభ్యంతరం లేకపోతే మీరు మాకంపెనీలో చేరవచ్చుకదా... మాదగ్గర ఇపుడు కేసులు బాగాపెరిగాయి. ముఖ్యంగా ఈబాక్సైట్ కేసులు వాటిని చాలా జాగ్రత్తగా బోలెడన్నీ చట్టాలు, శాస్త్రాలు జర్నల్స్ తిరగేసివాదనలు వినిపించాలి. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రముఖలాయర్లని పెట్టుకొంది. వాళ్ళ సలహాలతో కేసునడుస్తుంది. కాబట్టి మీరు చేరితే మనం ఈకేసుల్ని బాగా ప్రజెంట్ చెయ్యవచ్చు. మీకూ ఎక్సిపీరియన్స్ వస్తుంది. మీకిష్టంలేకపోతే ఎప్పుడైనా మానివేయవచ్చు. ఇంటికెళుతున్నారు కదా ఆలోచించండి." అంటూ ఆమెకి వీడ్కోలు పలికాడు.

వారంరోజుల తరువాత మైత్రేయి సందీప్ కంపెనీలో లీగల్ ఎడ్వైజర్గా జాయిన్ అయింది.

బాక్సైట్ మైనింగ్ కేసు- పదిహేను రోజుల్లో వాదనలు మొదలౌతాయి. ఈలోగా ఎఫిడవిట్ తయారుచెయ్యాలి. ఆపనిని సందీప్ మైత్రేయికి అప్పచెప్పాడు.

ఆమె రాత్రి, పగలు కష్టపడి, ఎన్నోన్యాయశాస్త్ర గ్రంథాలు పరిశీలించి, చట్టాలను ఉంటకిస్తూ దాన్ని తయారుచెయ్యడంలో నిమగ్నమైంది.

చివరకు నలభై పేజీల డ్రాఫ్ట్ తయారైంది. దాన్ని సందీప్ ఒకసారి చదివి, విహారితో చర్చించి, దానికి తుదిరూపు ఇచ్చాడు. చివరకు డ్రాఫ్టు తయారైంది. దీన్ని వాదనలు ప్రారంభమవడానికి ఒకరోజు

ముందు కోర్టులో దాఖలుఉ చేసారు.

ఆరోజు వాదనలు ప్రారంభమయ్యాయి. మొదటగా ప్రభుత్వం తరుపు పబ్లిక్ తన వాదనలు వినిపెంచడం మొదలుపెట్టాడు.

" బాక్సైట్ చాలా ఖరీదైన, అరుదైన ఖనిజం. దానివిలువ అపారం, ఆఖనిజాలు భూమిలో నిక్షిప్తమై ఉంటే మానవాళికి ఉపయోగం ఉండదు. భూమిలో ఉన్న ప్రతీ రాయి, రప్ప, ఖనిజాలు, ఇసుక,.. అన్నీ ప్రభుత్వ ఆస్తులు.. వీటిని వెలికితీస్తే ప్రభుత్వానికి మంచి ఆదాయంతో పాటు మానవాళికి ఉపయోగపడుతుంది. దీన్ని వెలికితీసి ఆవచ్చే ఆదాయంతో పేదలకు ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేయబోతోంది. ఈప్రభుత్వం. పేదలకు ఉచితవిద్య, వైద్యం, ఇల్లు.. అన్నీ సమకూర్చడానికి నిధులను బడ్జెట్‌లో కేటాయించింది. ప్రభుత్వ అదీకాక ఈఖనిజాన్ని కాంట్రాక్టర్లు ప్రభుత్వం ఖనీజాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో వెలికితీస్తుంది. కాబట్టి ఇందులో ప్రభుత్వానికి, ప్రజలకు అన్యాయం జరిగే ప్రసక్తి ఉండదు. ఇంక మైనింగ్‌శాఖ పర్యావరణంపై దీనివల్ల పెద్దగా ప్రభావం ఉండదనీ, ఈప్రాంతంలో కేవలం 15 చిన్నగ్రామాలున్నాయనీ, జనభా మొత్తం మూడువేలు కూడాలేదనీ రిపోర్ట్ ఇవ్వడం వల్ల ప్రభుత్వం ఈ కాంట్రాక్ట్‌ని ఖరారుచేసింది. ఇది ప్రజల అభివృద్ధికి ఉపయోగపడే ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. కాబట్టి కోర్టు వారు ఈకేసుని కొట్టివేయవలసిందిగా కోరుచున్నాము." అనీతనవాదనలు వినిపించి ఎఫిడవిట్‌ని దాఖలు చేసింది.

ప్రతివాది తరుపున సందీప్ దాఖలు చేసిన ఎఫిడవిట్‌లో " ఈప్రాంతం చాలా సశ్యశ్యామల ప్రాంతం. సుజలావతి అనే చిన్న ఏరు ఈప్రాంతాల్లో పోరుతోంది. ఇది సుమారు వందకిలోమీటర్లు ప్రవహించి నాగావళిలో కలుస్తోంది. దీని మీద రామకృష్ణాపురం వద్ద ఆనకట్ట కూడా కట్టారు. దానివల్ల ఇక్కడ మంచి పంటలు పండుతున్నాయి. దీనివల్ల 150 గ్రామాలకు మంచి నీరు అందుతోంది. సుమారు 100 పాఠశాలలు, 50 ఆరోగ్య కేంద్రాలు, 2 లక్షలు ఎకరాలవ్యవసాయం, దీని పరివాహక ప్రాంతంలో ఉంది.

అటువంటిది ఈప్రాంతంలో మైనింగ్‌వల్ల అందులో బాక్సైట్ ఖనిజం వల్ల కాలుష్యం విపరీతంగా పెరిగి పర్యావరణం బాగా దెబ్బతింటుందనీ మైనింగ్‌శాఖ మొదట్లో ఓరిపోర్ట్ ఇచ్చింది. అదికావాలన్ ప్రభుత్వం దాచిపెట్టింది. దీనివల్ల డేమ్ యొక్క రిజర్వాయర్‌లో నీరు విషపూరితమై ప్రజలు అనారోగ్యంపాలయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉందనీ ప్రముఖ శాస్త్రవేత్త ప్రభుత్వానికి లేఖ కూడా వ్రాసారు. ఆఉత్తరాన్ని జతచేస్తున్నారు. ఇదివరకటి పర్యావరణ, అటవీశాఖ కార్యదర్శి, ఐయ్యేయస్‌ఆఫీసర్ రాఘవన్ ప్రభుత్వానికి ఈప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి చాలా నష్టమనీ హెచ్చరించినట్లు పేపర్లలో వార్తలొచ్చాయి.

వీటిన్నింటికన్నా ఈప్రాంతాల్లో గిరిజన జనాభా ఎక్కువగా ఉంది. వాళ్ళు కొండలపై తండాల్లో నివసిస్తున్నారు. ఈమైనింగ్ వాళ్ళ ఉనికి ప్రమాదమనీ వాళ్ళు నిరసనలు తెలియజేస్తున్నారు. మరోముఖ్య విషయం దానికి జాతీయ హరిత ట్రిబ్యునల్ యొక్క అనుమతిలేదు. ప్రభుత్వం ఆసంస్థకి ఈప్రాజెక్టు గురించి తెలియపరచలేదు. కాబట్టి కోర్టువారు జోక్యం చేసుకొనే ఈప్రాజెక్ట్‌ని వెంటనే రద్దుచేసి ఈప్రాంత ప్రజల ప్రాణాల కాపాడాలనీ కోరుచున్నాము." అనీ వ్రాసి దాఖలు చేసాడు.

మధ్యాహ్నం హరిత ట్రిబ్యునల్ నుంచి హాజరైన సభ్యుడిని మీశాఖ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించడంతో అతను నిలబడి మాబృందం ఆప్రాంతం పర్యటిస్తోందని, వాళ్ళ రిపోర్ట్‌రాగానే ఎఫిడవిట్ దాఖలు చేస్తాము. అనీ చెప్పడంతో కోర్టు నెలరోజులు ఆకేసుని వాయిదావేసింది.

విహారి ఆసాయంత్రం సందీప్ ఆఫీసుకి వచ్చి మంచి వాదనలు వినిపించాననీ అభినందించాడు. సందీప్ నవ్వుతూ " దీన్ని మైత్రేయి తయారుచేసింది. ఆమెని అభినందించు.. ఆమె చాలా ఫైళ్ళు, పేపర్& క్లిప్పింగ్స్ సేకరించి దీన్ని తయారుచేసింది. ఈకేసులో ప్రభుత్వానికి చుక్కెదరు తప్పదు." అన్నాడు సందీప్.

" అది సరే విహారీ.. ఇంతకీ దీప సంగతి ఏమిటైంది. ఇప్పుడేం చేస్తోంది?"

" మాప్రేమని వాళ్లతల్లితండ్రులు ఒప్పుకోవటంలేదురా. దీప మాత్రం భయపడకుండా నన్నే పెళ్ళాడతాననీ పట్టుబట్టి కూర్చుంది. అమెరికా సంబంధాలను తెస్తే ఆమె ఒప్పుకోవటంలేదు. నెలరోజుల క్రితం యూనివర్సిటీ హాస్టల్‌కి మారిపోయింది. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తోంది. నేనే అప్పుడప్పుడు వెళ్ళి ఆమెని కలుస్తున్నాను. ఈఊళ్ళోనే ఉన్నారోజుకుదరటంలేదు. నేను కూడా మాకృష్ణాపురంలో రెండుమూడురోజులే వారానికి ఉంటూ మిగతా సమయాల్లో ఇక్కడే ఉంటున్నాను. ఈమధ్యనే ఇక్కడ ఓయిల్లు కూడా కొన్నాను. అందులో ఉండమని దీపకి చెప్పినా ఆమె వినకయూనివర్సిటీలో ఉంటోంది."

అంటూ తన బాధని చెప్పుకున్నాడు విహారి.

మైత్రేయి మౌనంగా వింటూ తన పనితాను చేసుకోసాగింది.

వారంరోజుల తరువాత సందీప్ తన ఊళ్ళో పొలం పనులు చూసుకుంటున్న సమయంలో విహారి నుంచి అర్జెంటుగా రమ్మానమని ఫోన్ వచ్చింది.

వెంటనే బయలుదేరాడు సందీప్.... బహుశా ఈకేసు విషయాలను మాట్లాడటానికి కేసూ అనీ అనుకున్నాడు.

అతను వెళ్ళేసరికి సాయంత్రం అయింది.

విహారి బయటకొచ్చి" ఈరోజు నువ్వు పేపరుచూడలేదా? అని అడిగాడు.

" లేదు.. ఉదయం నుంచి పొలంలో ఉండటం వల్ల  ఏవీ చూడటం కుదరలేదు".

విహారి అతనికి ఆరోజు పేపరు ఇచ్చాడు.

" ఎన్జీటీ సెక్రటరీ రోడ్డు ప్రమాదంలో మృతి.. హత్యగా అనుమానం.. పోలీసుల రహస్య పరిశోధన" అన్న హెడ్డింగ్ పక్కన అతని ఫోటో వేసి ఉంది.

" ఈరోజు రాత్రి 12 గంటలు సమయంలో ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళేదారిలో టీ జంక్షన్ వద్ద ఒకవ్యక్తి ప్రమాదానికి గురై మరణించినట్లు ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం తెలుస్తోంది. ఇతను ప్రయాణిస్తున్న జీపు రోడ్డు డివైడర్నీ ఢీ కొనడం వల్ల తలకు బలంగా గాయలైచనిపోయినట్లు పోలీసులు చెబుతున్నారు. జీపు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఇతను జాతీయ హరితట్రిబ్యునల్ సెక్రటరీ అనీ, ఢిల్లీ నుంచి నాలుగురోజులు క్రితం వచ్చారనీ మిగతా విషయాలు పరిశోధన అనంతరం వెళ్ళడిస్తామనీ

జిల్లా ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారు. అతనిపేరు రాఘవన్ అనీ, మిగతా విషయాలు తెలియవలసి ఉన్నాయని  అందులో వ్రాసిఉంది.

“ అతను మాఊరు కృష్ణపురం బాక్సైట్ మైనింగ్ కేసు పనిమీద మాఊరు వచ్చాడు. నేను అతన్ని మాఊళ్ళో నాలుగురోజుల కిందట చూసాను. అతను ఆటీమ్‌కి లీడర్. ఈయన ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా కోర్టులో కేసుమీద వాదనలు జరుగుతాయి. నా ఉద్ధేశ్యంలో ఇతనిది ప్రమాదం కాదు. హత్య అనీ అనుమానం” అన్నాడు విహారి.

“ ఎవరు చేసారంటావు.. ఇదంతా నీ ఊహ... అనీనా అనుమానం” అన్నాడు సందీప్.

“ లాజిక్‌గా ఆలోచించాడు. ఇతను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్ట్ రాసాడనుకో. దానివల్ల ఆప్రాజెక్ట్‌ని కోర్టు రద్దు చేయవచ్చునీ బహూశా ఆపనులు చేస్తున్న సంస్థ ఈపనిచేయించిందేమో”.

“ విహారీ! ఇది చాలా విచిత్రమైన వాదన.. ఇంతకీ పోలీసుల విచారణ పూర్తైతే వాళ్ళే చెబుతారు. రేపటి దాకా ఆగుదాం.” అనీ చెప్పి సందీప్ వెళ్ళిపోయాడు.

ఆమర్నాడుదయాన్నే మళ్ళీ విహారి వచ్చి “ సందీప్! నేనుకున్నంత అయింది. దీపమీద హత్యప్రయత్నం జరిగింది. ఏదో జరగబోతోంది. మమ్మల్ని ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నట్లున్నాయి.” అన్నాడు గాబరాపడుతూ..

“ కూల్ విహారీ.. ఏం జరగదులే... నీదంతా బట్టి అనుమానమే.. పద.. ఇపుడు దీప ఎక్కడుంది.”

“ దీపరాత్రి 9 గంటలప్పుడు హాస్టల్ నుంచి మెడికల్ షాప్‌కి వచ్చినపుడు ఎవరో ఆమెని వెంబడించి మోటారు సైకిల్‌తో డేష్ ఇచ్చే ప్రయత్నం చేసారని ఆమె చెబుతోంది. అదేకాక మొన్నరాత్రి రాఘవన్‌ది హత్యేనని, తాను ప్రత్యక్షంగా చూసాననీ చెబుతోంది... నువ్వోస్తే అన్ని వివరాలు చెబుతానంటోంది. అనీ చెప్పడంతో సందీప్ వెంటనే మైత్రేయిని యూనివర్సిటీ హాస్టల్‌కి రమ్మనమనీ చెప్పి విహారితో హస్టల్‌కి బయలుదేరాడు.

వీళ్ళు హస్టల్‌కి వెళ్ళే సరికి బెడ్‌మీద పడుకొని ఉంది దీప. ఆమెకు నుదురుమీద బేండేజ్, చేతులకు కట్లు వేసిఉన్నాయి.

“ దెబ్బలేమీ తగల్లేదన్నాడు విహారి” అన్నాడు దీపను చూసి సందీప్..

“ గాబరాపడతారనీ నేనే చెప్పలేదు”

“ ఇంతకీ ఏంజరిగింది?”

“ మీకు చాలా చెప్పాలి. మొన్న రాఘవన్ గారు చనిపోయిన రోజు రాత్రి పదిగంటలకు నేను ఓ స్నేహితురాల్ని రిసీవ్ చేసుకునేందుకు స్టేషన్ కెళ్ళా తిరుగుప్రయాణంలో ఆటోలోవస్తూ ఉంటే అప్పుడు సమయం 10.30-11 మధ్య ఇద్దరు వ్యక్తులు ఒకమోటారు సైకిల్ వచ్చి ఒకకారుని ఢీకొట్టడం, ఆకారు డివైడర్‌ని ఢీకొట్టి ఆగిపోగానే వాళ్ళు పరుగునవచ్చి ఆకారం తలుపుతీసి అతన్ని చాకుతో పొడిచి పారిపోవడం నేను చూసాను. వెంటనే నాకు చాలా భయంవేసింది. ఆటోవాడు నన్ను అక్కడవదిలేసి పారిపోయాడు. నేను చూసాను. వెంటనే నాకు చాలాభయం వేసింది. ఆటోవాడు నన్ను అక్కడవదిలేసి పారిపోయాడు.

నాకొంచెయ్యాలో తోచక పోలీసుస్టేషన్ 100 కి ఫోన్ చేసాను. ఎవరోఫోన్ ఎత్తితే వెంటనే ఈహత్యగురించి చెప్పాను. అతను నాపేరు, ఎక్కడుంటానో వివరాలు కనుక్కొని నేను మా కానిస్టేబుల్‌ని పంపిస్తానని చెప్పి ఫోన్ పెట్టేసాడు.

నేను వెంటనే కొంచెం దూరం నడిచి ఇంకో ఆటోలో మాహస్టల్‌కి వెళ్ళిపోయాను. ఉదయం తెల్లవారినతరువాత తెలిసింది. ఆచనిపోయినవ్యక్తి యన్‌జీటి కి సంబంధించిన పెద్ద అధికారిని, అదీ ప్రమాదంలో చనిపోయాడనీ, ఆవివరాలు అన్ని పేపర్లు వ్రాసాము. కానీ హత్య అనీ ఎవ్వరూ రాయలేదు. కానీ నేను హత్య అనీ ఎవ్వరూ రాయలేదు. కానీ నేను ప్రత్యక్షంగా చూసాను అది ముమ్మాటికి హత్యే.

" వీళ్ళను నువ్వు చూసావా?

" చూసాను... అదృష్టవశాత్తూ అక్కడే పెద్దలైట్సు టవర్ ఉండటం వల్ల ఆవ్యకులిద్దర్నీ చూసాను.

" మరి చూస్తే గుర్తుపట్టగలవా?"

" గుర్తుపట్ట గలను".

" మరి ఈవిషయం పోలీసుస్టేషన్‌లో కంప్లేంట్ ఇచ్చావా?

" ఎలాగూ పోలీసుస్టేషన్‌లో కంప్లాయింట్ చేసాను కాబట్టి మళ్ళీ ఫిర్యాదు చెయ్యలేదు." కానీ రాత్రి మందులకోసం ఓ మెడికల్‌షాప్‌కి బయటకు వచ్చినపుడు అత్యంత వేగంతో ఓమోటార్ సైకిల్ నన్ను డేష్ ఇవ్వాలనీ ప్రయత్నించింది. ఒక్క క్షణం ఆలస్యం అయితే నాశరీరం నుజ్జు నుజ్జు అయ్యేది కానీ అదృష్టవశాత్తు ఓ కుక్కవల్లనేను బతికి బయటపడ్డాను."

" అది హత్యప్రయత్నమనీ మీకెలా తెలుసు? ప్రమాదవశాత్తు జరగవచ్చుకదా?

" లేదు.. ఆవేగం, నేను చేతులు అడ్డుపెడుతూవద్దంటున్నా అత్యంత వేగంతో నామీదకు వచ్చే విధానం చూస్తే అది తప్పకుండా నన్ను చంపాలనే అంత వేగంతో వచ్చారనీ తెలుస్తోంది."

" ఆ మోటారుసైకిల్‌పై ఎందరున్నారు"? ఆమెచెప్పింది విన్న సందీప్ విహారితో

" ఇది హత్యాప్రయత్నంలాగే ఉంది. బహుశా నిన్న ఆహత్యకు చూసింది. కాబట్టి బహుశా సాక్ష్యం లేకుండా చేద్దామనీ ఎవరో ఈపని చేసి ఉంటారు. చూస్తుంటే ఇదేదో పెద్ద కుట్రలాగుంది.. ఈరాత్రికి నువ్వు ఈహాస్టల్లో ఉండోద్దు. మైత్రేయితో ఆమె ఇంటికి వెళ్లిపో. రేపు పోలీసుస్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదుచేద్దాము." అనీ చెప్పాడు సందీప్..

--8--

పోలీస్‌స్టేషన్.. స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారంతో సందీప్ మాట్లాడుతున్నాడు. ఎదురుగుండా దీప, మైత్రేయి, విహారి ఉన్నారు. జరిగినదంతా దీప సి.ఐ.తో చెప్పింది. తాను ఫోన్ చెయ్యడం, పోలీస్‌స్టేషన్‌లో ఎవ్వరో ఫోన్ ఎత్తడం.. తనమీద హత్యాప్రయత్నం అని చెప్పింది.

" నాఉద్దేశ్యంలో ఆమె ఫోన్‌చేసింది. రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్‌కి అయి ఉంటుంది." అటూ ఆస్టేషన్‌కి ఫోన్ చేసాడు రాజారం.

“ లేదు సందీప్ గారూ.. వాళ్లెవరికో ఫోన్ రాలేదంటునారు. అయినా నేను కనుక్కుంటానులెండి” అంటూ ఆమెను జరిగింది రాసి ఇమ్మన్నాడు. రైటర్‌సాయంతో ఆమె కంప్లైంట్ రాసిచ్చింది. అలా ఆకేసులో ఎఫ్.ఐ.ఆర్. రికార్డ్ చేయ్యబడింది.

ఇంతలో సందీప్ అతనిలో ఆరోజు అన్ని ప్రముఖపత్రికల్లో పడ్డ వార్తని చూపించాడు. ముఖ్యంగా అధికార ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ప్రతిపక్షనేతల పత్రికల్లో ప్రముఖంగా ప్రచురించబడిందా వార్త.

“ రాఘవన్‌ది హత్య.. ప్రభుత్వ పెద్దల హస్తం... నిజాలు దాస్తున్న పోలీసుశాఖ... ప్రమాదంగా చిత్రంచే ప్రయత్నం....” అన్న వివిధ హెడ్డింగుల కింద వివరాలు వ్రాయబడ్డాయి.

తాము చేసే మైనింగ్‌కి వ్యతిరేకంగా రిపోర్ట్ తయారుచేసిన హరిత ట్రిబ్యునల్ మెంబర్ సెక్రటరీ రాఘవన్‌ది ముమ్మాటికీ హత్యేననీ, ఇందులో అధికార పార్టీలోని కొందరి పెద్దల హస్తం ఉందనీ, దీన్ని ఏక్సిడెంట్‌గా చిత్రంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, పోలీసుశాఖ ఒత్తిళ్లకు లొంగి ఎఫ్.ఐ.ఆర్.ని మార్చివేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

రాఘవన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్ట్ తయారుచేసాడనీ, అది రెండు రోజుల్లో కోర్ట్‌లో దాఖలుచెయ్యావలసి ఉన్నదనీ, యన్‌సిటీ వర్గాలు తెలిపాయి. ఆరిపోర్ట్ బయటకు రాకుండా ఈప్రాజెక్ట్‌కి సంబంధించిన పెద్దలెవరో ఈపనికి పూనుకొని ఉంటారని పుకార్లు వినిపిస్తున్నాయి.

ఆపక్కనే ఇంకొక బాక్స్ ఐటమ్..

ఎవరీ రాఘవన్.... అతను వ్రాసిన రిపోర్ట్‌లో ఏముంది?

“ జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో మెంబర్ సెక్రటరీగా పనిచేసి దారుణ హత్యకుగురైన రాఘవన్ మొదట నుంచి ముక్కుసూటిగా పనిచేసే మనస్తత్వం గల సైంటిస్టు అనీ ఆశాఖలో పనిచేస్తున్న ఇంకొక సైంటిస్తు రాజేశ్వర్ చెప్పారు. అతను కృష్టాపురం బాక్సైట్ మైనింగ్‌ని క్షుణ్ణంగా దగ్గరుండి సర్వేచేసి ఎన్నో విషయాలను సేకరించి దగ్గరుండి ప్రయోగశాలలో పరీక్షలు చేసి సమగ్రమైన రిపోర్ట్ చాలారహస్యంగా తయారుచేసినట్లు చెబుతున్నారు. ఆరిపోర్ట్‌లో అతను చాలా విషయాలను ప్రస్తావించారనీ, బాక్సైట్‌ఖనిజాన్ని తవ్వకాల వల్ల ఆప్రాంతం మొత్తం అంతా కాలుష్యం బారినపడుతుందనీ, దగ్గర్లోనే రిజర్వాయర్ ఉండటం వలన ఆర్సెనిక్, గంధకం, బొగ్గు పోటాషియం, మెగ్నీషియం మొదలైన ప్రమాదకరమైన రసాయనాలు నీటిలో కలిసి నీటిని విషపూరితం చేస్తాయనీ దాన్ని తాగిన మనుషులు, పశుపక్ష్యాదులు కాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలబారిన పడతారనీ, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ బాక్సైట్ ఖనిజ తవ్వకం ఈప్రాంత పర్యావరణానికి మంచిదికాదనీ ఆరిపోర్ట్‌లో పొందుపరిచినట్లు తెలిసింది. కానీ దీనికి ప్రభుత్వం వివరణ ఇవ్వవలసి ఉంది. ఇంతకీ రాఘవన్ మృతి ప్రమాదం వల్ల జరిగిందాలేక హత్యా? ఈవిషయంలో ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. జిల్లా ఎస్పీని వివరాలు అడిగితే కేసు పరిశోధన జరుగుతోందనీ, అన్ని వివరాలు సేకరిస్తున్నామనీ, ఆతరువాత కోర్టులో ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేస్తామనీ ఎస్పీ మిశ్రీ చెప్పారు.

హరిత ట్రిబ్యునల్ రిపోర్ట్ వ్యతిరేకంగా వస్తే ఏంజరుగుతుంది? ఎవరికి నష్టం?

విశ్వసనీయ వర్గాల కథనుప్రకారం ప్రస్తుతం ఖనిజాన్ని తవ్వితీసే కార్యక్రమాలను నిర్వహిస్తున్న

సంస్థ చాలా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ పెద్దలకు డబ్బుని ముట్టజెప్పి ఈకాంట్రాక్ట్‌ని పొందారనీ, అటువంటిది ఈ రిపోర్ట్ వ్యతిరేకంగా వస్తే మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా ఆపివేయవలసి ఉంటుందనీ, ఇటువంటి పనులకు హరిత ట్రిబ్యునల్ యొక్క ఆమోదం తప్పనిసరనీ అందువల్ల ఆకంపెనీ బాగా నష్టపోతుందనీ నిపుణులు చెబుతున్నారు. కాబట్టి రాఘవన్ యొక్క హత్యలో ఆకంపెనీకి ఏమైనా సంబంధ ఉన్నదా అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్పీ దగ్గరుండి కేసునిపర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది."

పేపరులో వ్రాసినమొత్తం విషయాన్ని చదివి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారాంకి వినిపెంచాడు సందీప్.. చూడండి. పేపర్లలో చాలావస్తాయి. వాటినన్నింటినీ పట్టించుకుంటే ఏకేసుముందుకు వెళ్ళలేదు. వాస్తవాలు ప్రకారం మేము పరిశోధిస్తాం.. దీపగారి మొబైల్ నెంబర్, ఎడ్రస్ ఇవ్వండి. ఆవిడకి రక్షణ కల్పిస్తాం" అనీ చెప్పడంతో వాళ్ళంతా బయటకొచ్చేసారు.

వారంరోజులు తరువాత కోర్టులో వాదనలు మొదలయ్యాయి. ప్రభుత్వం రాఘవన్ హత్యాదంతాన్ని కోర్టుకి తెలపలేదు. హరిత ట్రిబ్యునల్ అధికారి ఒకతను వచ్చి కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేసాడు. దర్యాప్తు చేస్తున్న తమ అధికారి రాఘవన్ ఆకస్మికంగా చనిపోవడంతో రిపోర్ట్ ఆలస్యం అయిందనీ, వారంరోజులు సమయం కావాలని కోరడంతో కోర్టు మంజూరుచేసింది.

సందీప్ కోర్టుకి ఒక అప్లికేషన్‌పెట్టాడు. కృష్ణాపురం బాక్సైట్ కేసులో హరితట్రిబ్యునల్ సెక్రటరీ రాఘవన్ హత్యకుగురయ్యాడు. ఇదిహత్య అనడానికి మాదగ్గర ప్రత్యక్షసాక్షి ఉన్నారు. దీప అనే ఒకయూనివర్సిటీ విద్యార్థిని ఆహత్యని రాతిపూట ప్రత్యక్షంగా చూసారు. నాకు తెలిసి రాఘవన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్ట్ రాసాడనీ, అతన్ని ప్రభుత్వానికి సహకరించేటట్లు రిపోర్ట్ ఇమ్మనీ ప్రభుత్వాధికారులు, కాంట్రాక్ట్ ఏజన్సీలు ఒత్తిడి తెచ్చాయనీ, అతను వినకపోయేసరికి హత్య చేసారనీ మాకు తెలిసింది. ఈవిషయంలో మేము పోలీసుస్టేషన్లో ఫిర్యాదుచేసాము. కానీ ఇప్పటిదాకా రాఘవన్‌ది హత్యని ఎఫ్.ఐ.ఆర్. కూడా పోలీసులు దాఖలు చేయలేదు. కాబట్టి సెషన్స్ కోర్టు వారు ఈకేసు నిత్వరగా పరిశోదించి దోషులును పట్టుకోవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించివలసిందిగా కోరుచున్నాను. ఈకేసులో మావాదనలు వినకుండా ఏవిధమైన తీర్పును ఇవ్వవద్దనీ కోరుచున్నాము." అనీ వ్రాసిచ్చాడు.

కోర్టు ఆఅప్లికేషన్ చదివి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీద కోప్పడింది. ఎందుకు కోర్టుకి ఆవిషయం చెప్పలేదని ప్రశ్నించింది. రాఘవన్ హత్యకూ, ఈకేసుకూ సంబంధంలేదనీ అతను వాదిస్తే కోర్టు అతని వాదనలతో విభేధించి వెంటనే ఆకేసుని రిజిస్టర్ చేసి, ఆస్టేషన్ రిపోర్ట్‌ని కోర్టుకి సమర్పించాలని కోరింది. చనిపోయిన రాఘవన్ ఈకేసు యొక్క పర్యావరణ అనుమతులమీద రిపోర్ట్ ఇచ్చే అధికారి కాబట్టి ఈకేసుకి, హత్యకు సంబంధం లేదనడం సహేతుకం కాదు అని కోర్టు అభిప్రాయపడింది.

కేసుని పదిరోజులకు వాయిదా వేసింది.

సివిల్ కోర్టులో వాజ్యాలంటే ఇలాగే ఉంటాయనిపించింది విహారికి.

సందీప్ విహారికి చెప్పి అతని ఊరు బయలుదేరాడు.

పదిరోజుల గడిచాయి. ఒకరోజు ఉదయాన్నే ఊళ్లోఉన్నపుడు విహారి, దీప, మైత్రేయి ముగ్గురు వచ్చారు.

మైత్రేయి ముందుగా చెప్పడం వల్లనోఏమో దీపకు ఊరు బాగానచ్చింది. కొండపక్కన, ఏరు, పచ్చటి పొలాలు, మా ఇంటిడాబా, కొబ్బరిచెట్టు, వెన్నెల, పొలంలో బోరింగ్ షెడ్డు, చెరువు.. ఇలా అన్ని రెండు రోజులు మైత్రేయి ఆమెకు చూపించింది.

ఒకరోజు రాత్రి డాబామీద నలుగురు మాట్లాడుతున్నపుడు సందీప్ మైత్రేయితో ఆర్ట్‌గేలరీ గురించి అడిగాడు. మైత్రేయి చిత్రకారిణి అప్పుడప్పుడు బొమ్మలు గీస్తుంది. ఢిల్లీలో జరిగే ఆర్ట్‌గేలరీ ఆ బొమ్మలను ప్రదర్శిస్తుంది. వచ్చే నెలలో ఆమె బొమ్మలు విజ్ఞాన్ భవన్‌లో జరిగే ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు అవకాశం వచ్చింది.

“ కనీసం 15 చిత్రాలు ప్రదర్శనకి పెట్టాలి. ఇంకా నాలుగు చిత్రాలు తుదిదిశలో ఉన్నాయి.” అంది మైత్రేయి.

“ ఓహో! మైత్రేయి గారు కూడా బొమ్మలు గీస్తారా? దీపమంచి చిత్రకారిణి. ఎన్నో ఆర్ట్ ఎగ్జిబిషన్స్‌లో ఆమె చిత్రాలు ప్రదర్శించబడ్డాయి. అపుడప్పుడు హిందూలో కూడా వస్తుంటాయి.”

“ దీప గారూ! అయితే ఈసారి నేను తప్పక మీ ఎగ్జిబిషన్‌కి వస్తాను.. ఎన్నేళ్ళ నుంచి మీరు గీస్తున్నారు? అని అడిగింది మైత్రేయి.

ఇంతలో సడెన్‌గా సందీప్ “దీపగారు! మీరు హంతకులను దగ్గరగా చూసానన్నారు కదా వాళ్ళ చిత్రాలు గీయకూడదూ. ఆతరువాత వారికోసం ప్రయత్నించవచ్చు.” అన్నాడు.

“ చాలా మంచి ఆలోచన మీది. తప్పకుండా ప్రయత్నిస్తాను.” అంది దీప..

“ విహారి! ఈసారి కోర్టుగానీ స్టేయిస్తే మన పని సులువవుతుంది. ఈహత్యకేసులోని ఖనిజాలు తెలిస్తే, శాశ్వతంగా ఈగనుల్ని మూసేయవచ్చు. అందుకనీ ఈరాఘవన్ కేసు మీద మనం ఎక్కువ దృష్టిపెట్టాలి. దీప గారి సాక్ష్యం ఇందులో చాలా కీలకం. ఆసలు ఆవ్యక్తుల్ని పట్టుకుంటే కేసుకి ఓపెద్ద మలుపవుతుంది.” అన్నాడు సందీప్..

ఆమర్నాడే దీప, విహారి వెళ్ళిపోయారు.

నాలుగురోజుల తరువాత దీప ఫోన్‌చేసి సందీప్‌ని హాస్టల్‌కి రమ్మంది. మైత్రేయితో కలిసి అతను యూనివర్సిటీ హాస్టల్‌కీ వెళ్ళాడు. ఉదయం 11 గంటలు కావడంతో హాస్టల్ అంతా ఖాళీగా ఉంది.

వాళ్ళిద్దర్నీ చూడగానే దీప బయటకువచ్చి తన రూమ్‌లోనికి తీసికెళ్ళింది. ఇద్దరికీ కాఫీలిచ్చింది.

కొద్దిసేపటి తరువాత స్టేండుపై ఉన్న రెండు చిత్రాలను తీసి సందీప్‌కి చూపించింది.

ఆచిత్రాలు చాలా బాగా గీయబడ్డాయి.

వాటిని కాసేపు పరిశీలించి మైత్రేయి కిచ్చాడు. మైత్రేయి వాటిని తనమొబైల్ కెమెరాలతో స్కాన్ చేసింది. “ దీపగారూ ! మీ మేథో సంపత్తికి జోహరు.. కొద్దిక్షణాలు అదికూడా ఒక భయంకర భయానికి దృశ్యాన్ని చూసే క్షణాలు.. ఆసమయంలో చూసిన ఇద్దర్నీ మెదడులో నిక్షిప్తం చేసుకొని అదీ 20 రోజుల తరువాత వాళ్ళని చిత్రీకరించడం అన్నది చాలా గొప్పపని.. మనం ఈఫోటోల్ని పోలీసులకిచ్చి వీళ్లెవరో

కూపీలాగుదాం.. అపుడు ఈకేసులో అసలువ్యక్తులు బయటకు వస్తారు." అన్నాడు..

ఆమర్నాడు దీప, మైత్రేయిలతో కలిసి మొదట కంప్లైంట్ ఇచ్చిన పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళాడు. రాజారాం గారు అదృష్టవశాత్తూ అక్కడే ఉన్నాడు. కొద్ది సేపుకేసు విషయాలు మాట్లాడిన తరువాత దీప గీసిన అనుమానితుల చిత్రాలను అతనికి చూపించాడు.

"సార్ ! దీప ఆరోజు ఆహంతకుల్ని దగ్గరగా చూసింది. కొబట్టి వాళ్ళ రూపాలను నిక్షిప్తం చేసుకొనీ చాలా కష్టపడి గీసిన చిత్రాలు.. వీటిని చూస్తే బహుశా మీకు వాళ్లని గుర్తుపట్టే అవకాశం ఉంటుందనుకుంటున్నాను." అన్నాడు సందీప్.

అతను ఆచిత్రాలను రెండు మూడు సార్లు నిశితంగా పరిశీలించి తన కెదురుగా ఉన్న కంప్యూటర్ని ఓపెన్‌చేసాడు. అందులో చాలా మంది క్రిమినల్స్ ఫోటోలతో వాటిని సరిపోల్చి చూసాడు. చాలా సేపు అలా చూసిన తరువాత " సందీప్! ఈఫోట&ఓలో మాదగ్గర ఉన్న క్రిమినల్స్ ఫోటోలతో సరిపోలటంలేదు.. బహుశా వీళ్ళు అంతర్రాష్ట్ర క్రిమినల్స్ అయి ఉంటారు. ఈకేసులో ఇప్పటికి నేను చాలా మందిని విచారించాను. అనుమానితులను అరెస్ట్ కూడా చేసాను. అయినా ఇంటరాగేషన్‌లో వాళ్ళకెవరికీ ఈకేసులో సంబంధంలేదు. అందుకే కోర్టులో ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేయలేకపోతున్నాము. మీరు ఓపని చెయ్యండి. నేను మీకొక నెంబరు ఇస్తాను. అతను మాడేటా ఎంట్రీ ఆపరేటర్.. యస్సై అతను.. పేరు బలరాం... అతను క్రిమినల్స్ యొక్క వేలుముద్రలు, ముఖం, అనుమానం ఉన్న ఏదిచ్చినా వాళ్ళ వివరాలు మీకు చెప్పగలడు. వీలైతే రేపు నేనుకూడా వస్తాను. కానీ ఈచిత్రాలు ఇంకెవరికీ చూపకండి. చాలా గోప్యంగా ఉంచాలి. ఇదికేసులో చాలా కీలకంకావచ్చు." అన్నాడు..

" సార్! రాఘవన్ గారి పోస్ట్‌మార్టెమ్ రిపోర్ట్ వచ్చిందా? " వచ్చింది సందీప్! దాంట్లో అతను కత్తిపోట్ల వల్లేచనిపోయాడనీ, రోడ్డు ప్రమాదం వల్ల కాదనీ డాక్టర్లు అభిప్రాయపడ్డారు. అందుకే ఆక్రిమినల్స్ కోసం వెతుకుతున్నాం. ఆరోజు ఆప్రాంతంలో సీసీ కెమెరాలు కూడా పనిచెయ్యలేదు. లేకపోతే ఈపాటికి వాళ్ళని ట్రేస్ చేసేవాళ్ళం" అన్నాడు.

ఆతరువాత వాళ్ళు హాస్టల్‌కి వచ్చేసారు.

ఆమర్నాడు బలరాం దగ్గరికి దీపని తీసుకొని సందీప్ వెళ్లాడు.

బలరాం అప్పటికే తన పని మొదలు పెట్టాడు.

" సార్ ! రాజారాం గారు చెప్పారు. ఈ చిత్రాలు ఎవరు గీసారు? అని అడిగాడతను.

" ఈవిడే. మిస్‌దీప" అంటూ పరిచయం చేసాడు.

" మేడం.. మీరు వీళ్ళని దగ్గరగా చూసారా? " అని అడిగాడు..

" చూసాను.. అప్పుడు నేను ఆటోలో ఉన్నాను. మా ఆటోని చూసి వాళ్ళు అతన్ని పొడిచిన వెంటనే పారిపోయారు" అంది దీప..

మేడం.. మీరు ఇటోచ్చి ఈకంప్యూటర్‌లో ఉన్న వాళ్ళ ఫోటోలు చూడండి. వీళ్లు వివిధ రాష్ట్రాల్లోని

ఇటువంటి హత్యలకు పాల్పడేవాళ్ళు. వీళ్ళలో ఎవరైనా మీరు చూసిన వాళ్ళలో ఉన్నారా?" పోలిస్తే చెప్పండి" అన్నాడు.

ఆమె వెంటనే అటువైపువెళ్ళి స్టూల్ మీద కూర్చొని మౌస్‌తో స్క్రోల్ చేస్తూ ఓపదిహేను నిముషాలపాటు అందులో ఉన్న సుమారు 300 మందిని చూసింది. మొదట్లో కొంచెం కన్ఫ్యూజ్ అయి మళ్లీ చూసింది. ఓపదిహేను నిముషాల తరువాత ఓరెండు ఫోటోలను అతనికి చూపించి 'వీళ్ళే' అంది. అతను కూడా తాను సెలెక్ట్ చేసిన వాటితో పోల్చి చూసి నా అంచనా మీ అంచనా ఒక్కటే... వీళ్లే... వీళ్ళు బీహార్ గాంగ్... ఒకడు విక్రంసింగ్.. ఇంకొకడు 'రాంసింగ్'.. నేను రాజారాం గారికి ఈవివరాలు పంపిస్తాను. మీరెళ్ళండి" అన్నాడు..

సందీప్ అతనికి థ్యాంక్స్ చెప్పి అతను చెప్పిన వివరాలు నోట్ చేసుకొని బయటికి వచ్చాడు. అతని వెనకే దీప కూడా బయలుదేరింది.

కొంచెం దూరం వెళ్లినతరువాత బలరాం బయటకు వచ్చి " సందీప్ గారూ! ఒక్క క్షణం' అంటూ పిలిచాడు.

సందీప్ త్వరగా బలరాం దగ్గరికి వెళ్ళాడు.

" వీళ్ళని ట్రెస్ చేయ్యడం, పట్టుకోవడం పెద్ద పనికాదు మావాళ్ళకీ.. కానీ ఈకేసులో ఎవరిదో మావాళ్ళ అదృశ్యహస్తం ఉంది. లేకపోతే వీళ్ళు ఇక్కడకొచ్చి ఈహత్యచెయ్యలేరు. అందుకనీ చాలాజాగ్రత్తగా డీల్ చెయ్యాలి.. అయినా రాజారాం గారు చాలా సీనియర్ ఆఫీసర్.. ఆయనకు వీళ్ళ గురించి తెలిస్తే వీళ్ళను బయటకు లాగుతాడు. అది చెప్పడానికి మిమ్మల్ని పిలిచాను. ఒక వేళ మావాళ్ళు వీళ్ళని పట్టుకోలేకపోతే మీరే వీళ్ళ పేర్లని కోర్టుకి దీప గారి ద్వారా చెప్పించండి. అప్పుడు కోర్ట్ డైరెక్టివ్ ఇస్తుంది... ఓకే... మీరు లాయర్ గారనీ ఇవన్నీ చెప్పాను. ఉంటాను' అంటూ వెళ్లిపోయాడాయన..

' థాంక్యూ వెరీమచ్ సర్' అంటూ సందీప్ వీడ్కోలు తీసుకున్నాడు.

## -9-

ఆరోజు ఆదివారం అప్పటి వారం రోజులునుంచి సందీప్ తన పల్లెకురాలేదు. అందుకే ఆరోజు ఉదయాన్నే ఇంటికొచ్చి కాఫీ తాగి రైతులతో కాసేపు పొలం గురించి, పంటల గురించి మాట్లాడి పొలానికి బయలుదేరాడు. అది వరికోసే సమయం.. మొత్తం ఊరంతా ఆపనిలో ఉంది.

సందీప్ రెండవ పంట వేసే పొలానికి బోరింగ్ షెడ్డు దగ్గరికి వెళ్ళి నీరు పెట్టసాగేడు. బోరింగ్ స్విచ్ వెయ్యగానే పాతాళగంగ ఉప్పొంగినట్లు నీళ్ళు బట్టి ద్వారా పొలం వైపు పరిగెడసాగడం అతను ఆనందంతో చూడసాగేడు.

ఆసమయంలో రైతు వచ్చి విహారి బాబు, ఇంకో అమ్మావచ్చారని చెప్పాడు. అతను సోమన్నతో "నేనిపుడు రావడం కుదరదు. వాళ్లని ఇక్కడకు తీసుకురా... మా భోజనాలు కూడా కాలేజిలో పెట్టి మనీ అమ్మకి చెప్పు" అనీ చెప్పడంతో అతను వెళ్లిపోయాడు.

మరో గంట తరువాత విహారి, దీప ఇద్దరూ సందీప్ దగ్గరకు వచ్చారు.

ఓ గంట కబుర్ల తరువాత దీపవాళ్ళకి భోజనాలు వడ్డించింది. ఆబోరింగ్ షెడ్డులో ప్లేట్లు, ఫ్రిజ్, క్రాకరీ డైనింగ్ టేబుల్ అన్నీ ఉన్నాయి. సందీప్‌కి అక్కడ భోజనం చెయ్యడం అలవాటు.

భోజనం చేస్తూ విహారి చెప్పడం మొదలుపెట్టాడు. " దీపకి వాళ్ళ నాన్నగారు ఓ అమెరికా సంబంధం చూసారు. అతను ఓపదిహేను రోజుల్లో ఇక్కడికి వస్తున్నాడు. ఆసమయంలో పెళ్ళిచేసెయ్యాలనీ అతను నియమం పెట్టాడుట. క్రితం వారం దీపని పిలిచి వాళ్ళ నాన్నగారు ఎట్టిపరిస్థితుల్లోనైనా ఈపెళ్ళికి ఒప్పుకోవలసిందే.. మంచి సంబంధం" అంటూ బలవంతం పెట్టారట. దీపక్ ఏంచెయ్యాలో తోచక నాదగ్గరకు వచ్చింది. ఏంచెయ్యాలో అర్థం కావట్లేదు" అన్నాడు.

" దీపా! మొన్న నేను హాస్టల్‌కి వచ్చినపుడు నీరూమ్‌లో ఒకఫోటో చూసాను. అతను శ్రీహర్షకదూ" అని అడిగాడు.

" అవును.. మాఅన్నయ్య.." మీకెలా తెలుసు?"

" నాక్లాస్‌మేట్.. మేంఇద్దరం ఇంటర్‌దాకా కలిసే చదువుకున్నాము. ఇప్పుడెక్కడున్నాడు."

" ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడు. కానీ చాలా సమస్యలో చిక్కుకున్నాడు. ఇక్కడ ఎమ్బీయ్ చదువుకొని అమెరికా వెళ్ళి అక్కడ ఉద్యోగంలో చేరాడు. కొన్నాళ్ల తరువాత ఆఉద్యోగం మానేసి ఓ కంపెనీ పెట్టాడు. ఆసమయంలో మానాన్నగారి పాతికలక్షలు కావాలని అడిగాడు. నాన్నగారు ఆఉద్యోగం మానివేసి మా ఊరు వచ్చేయ్యమనీ చెప్పారు. మాకు మాఊళ్లో 30 ఎకరాల పొలం, మామిడితోట అన్ని ఉండేవి. కానీ వాడు కోపంతో 4 నెలలు నాన్నగారితో మాట్లాడలేదు. ఆతరువాత నాన్నగారు పొలం అమ్మి డబ్బిస్తానని చెబితే అప్పుడు వచ్చాడు.

నాన్నగారు మామిడితోట, 10 ఎకరాల పొలం అమ్మి వాడికి పాతికలక్షలు ఇచ్చారు. దాంతోవాడు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించాడు. అది రెండేళ్ళలో బాగా అభివృద్ధి చెందింది. 50 మంది దాకా ఉద్యోగస్థులు అందులో పనిచేస్తున్నారని ఓసారి నాకు ఫోన్ చేసాడు కూడా..

ఆకంపెనీలో మాధూలిక అనే మన ఇండియన్ కుటుంబానికి చెందిన అమ్మాయిని అతను ప్రేమించాడు. వాళ్ల ప్రేమ పెళ్లిదాకా వచ్చింది. నాన్న గారికి చెబితే ఆయన అమెరికా పిల్ల వద్దనీ చెప్పారు. కానీ వాడు నాన్నగారి మాట కాదనీ ఆమధూలికని పెళ్లాడాడు. ఆపెళ్ళి తరువాత సంవత్సరం దాకా వాడు మా ఊరురాలేదు. ఈలోగా చాల సంఘటనలు జరిగిపోయాయి. పెళ్లి తరువాత ఆఅమ్మాయి వాడిని మోసం చేసింది. ఆకంపెనీలో వాటాలు మార్పించుకొని ఆకంపెనీనుంచి మా అన్నయ్యని వెళ్ళగొట్టింది. ఆమెకు ఇదివరకే ఒక అమెరికన్‌తో ఎఫైర్ ఉందట. అతనితో చేతులు కలిపి అన్నయని కంపెనీ నుంచి వెళ్ళ గొట్టింది. దాంతో అన్నయ్య పిచ్చివాడైపోయాడు. ఎక్కడెక్కడో తిరిగి సంవత్సరం తరువాత మాఊరు వచ్చాడు. వాణ్ణి చూసిన తరువాత మా అమ్మ నాన్నలిద్దరూ అనారోగ్యం పాలయ్యారు. నాన్నగారు వాడిని మాఊళ్లోనే ఉండిపోయి వ్యవసాయం చేసుకొమ్మన్నారు. అయినా వాడు వినకుండా కోర్టులో పోరాడు తానని చెప్పి మరో ఐదులక్షలు పట్టికెళ్లాడు. ఆతరువాత ఏంజరిగిందో తెలియదు. మాతో ఆరునెలలకో సారి మాట్లాడుతుంటాడు.

అలా మా అన్నయ్య పెళ్ళి విషయంలో దెబ్బతిన్న నాన్నగారు నాపెళ్ళి అలా జరగకూడదనీ, తెలిసిన సంబంధంమే చేస్తాననీ, ప్రేమ పెళ్ళి ఒప్పుకోవటంలేదు" అంది అన్నాన్ని వడ్డిస్తూ..

" అమెరికా సంబంధం అంటే ఇష్టంలేని మీనాన్నగారికి ఇప్పుడే అమెరికా సంబంధం ఎలా నచ్చింది?"

" అతను నాన్నగారి బంధువుల అచ్చాయట.. అతను నాలుగేళ్ళైంది అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడట."

నీ దగ్గర ఆఅబ్బాయి నెంబరు ఉంటే ఇవ్వగలవా? నేను అతనిలో ఒకసారి మాట్లాడతాను. మళ్ళీ ఆదివారం నేను మీ ఊరెళ్లి మీనాన్నగారితో అన్ని విషయాలు మాట్లాడతాను. మీ అదృష్టం బాగుంటే ఆయన మీపెళ్ళికి ఒప్పుకోవచ్చు. ఏం అంటావ్ విహారి" అన్నాడు సందీప్".

" అన్నయ్య! ఆ అబ్బాయి పేరు రోహన్... నెంబరు నాదగ్గర ఉంది. ఇస్తాను నువ్వు మాట్లాడు... నాన్నగారితో మాట్లాడితే మంచిదే" అంది దీప...

" ఇదే సమస్య మైత్రేయికి కూడా ఎదురైంది. వాళ్ల నాన్నగారు కూడా ఆమెకి సంబంధాలు చూస్తున్నారు.

" అన్నయ్య! చాలా రోజుల నుంచి అడుగుదా మనుకుంటున్నాను. మైత్రేయిది, నీది  ఎటువంటి స్నేహం? " అసలు సంవత్సరం క్రితం దాకా నాకు మైత్రేయి ఎవరో తెలియదు. నేను ఢిల్లీ ఒక సెమినార్ కోసం వెళ్లినపుడు ఆమె పరిచయమైంది. ఆమెకూడా లా చదవడం వల్ల మా స్నేహం పెరిగింది. ఆతరువాత ఆవిడ అనుకోకుండా వాళ్ళ కజిన్ పెళ్ళికోసం మాఊరు రావడం, ఆఅమ్మాయి మా మేనమామ కూతురు కావడంతో పరిచయం ఇంకాస్త పెరిగింది. ఆతరువాత ఆవిడని లీగల్ ఎడ్వైజర్‌గా కంపెనీలోకి తీసుకున్నాను. ఆవిడ వచ్చినతరువాత చాలా వరకు పనులు పూర్తవుతున్నాయి. అంతే మాస్నేహం. మేం అంతకన్నా ఎక్కువగా ఎప్పుడూ  మాట్లాడుకోలేదు. మా అమ్మకూడా ఆఅమ్మాయి నీకోసం ఎందుకు వస్తోందనీ ఎప్పుడూ అడగలేదు. మైత్రేయి గురించి వాళ్ళింట్లో చెప్పిందో లేదో నాకు తెలియద. నేను ఎవరో ఏదో అనుకుంటారని పెద్దగా పట్టించుకోను. మనం పవిత్రంగా ఉంటే ఎవ్వరు ఏవనుకున్నా పట్టించుకోనవసరం లేదు. వచ్చిన బాధ ఏంటుంటే మనదేశంలో అమ్మాయి, అబ్బాయిల స్నేహం అంటే పెద్దగా ఏక్సెప్టన్స్‌లేదు. " అదీ బాధ" అన్నాడు సందీప్...

ఆమర్నాడు విహారి, దీప వెళ్ళిపోయారు.

సందీప్‌కి వారంరోజులు తరువాత రాఘవన్ హత్యకేసు సెషన్స్‌కి రాబోతున్నట్లు కోర్టు నుండి ఉత్తరం వచ్చింది. ఇదవరకే దీప తరపున లాయర్‌గా కోర్టుకి ఎఫిడవిట్ ఇవ్వడంతో ఆరోజు దీపతో సహా హాజరు కమ్మని అందులో ఉంది.

సందీప్ పోలీసుస్టేషన్‌కి వెళ్ళి రాజారాంని కలిస్తే కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపాడు. ఏవన్ ముద్దాయిగా విక్రంసింగ్, ఏ2 గా రాంసింగ్‌లుగా నిర్ధారిస్తూ ఛార్జి షీట్‌లో పొందుపరిచారు. సాక్షిగా దీపని పేర్కొన్నారు.

ఇంకా ఛార్జిషీట్‌తో పాటు అనుబంధాల (ఎనెక్జుర్) దాఖలు చేసారు. అందులో డాక్టర్ ఇచ్చిన పోస్టుమార్టెమ్ రిపోర్ట్.. అందులో రాఘవన్‌ది హత్యనని, ప్రమాదం కాదన్న వివరాలున్నాయనీ రాజారాం చెప్పాడు. ఈకేసు సెషన్స్‌కి రాబోతుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంకా ఎఫిడవిట్ దాఖలు చెయ్యలేదని తెలిసింది. ఇంకా గ్రీన్ ట్రిబ్యునల్ కూడా తన జవాబుని కోర్టుకి సమర్పించాలి.

సందీప్‌కి మొత్తం సమయమంతా ఈ రెండు కేసుల పరిశోధనతోనే సమయం గడిచి పోతుంది.

రాజారాం గారు ముద్దాయిలిద్దరూ దొరకలేదనీ, వారిని పట్టుకునేందుకు మరింత సమయంకావాలనీ కోర్టుని కోరుతాము అనీ చెప్పాడు.

మైత్రేయి ఢిల్లీ వెళ్ళి వారంరోజులైంది. రేపు తను వస్తున్నట్లు ఫోన్ చేసింది. ఆసమయంలో సందీప్‌కి ఒక ఆలోచనవచ్చింది. వెంటనే మైత్రేయికి ఫోన్ చేసి " మైత్రేయి! మీరు పాట్నా వెళ్ళి అక్కడ డీజీపీ ఆఫీసుకి వెళ్ళి విక్రమ్‌సింగ్, రాంసింగ్‌ల వివరాలు కనుక్కొనిరండి. అది మనకు కేసులో బాగా ఉపయోగపడుతుంది." అనీ చెప్పాడు..

ఆమె పాట్నా వెళ్ళి డీజీపీ ఆఫీసుకి వెళ్లి వాళ్ళ వివరాలు సేకరాచడానికి నాలుగురోజుల పట్టింది. అదృష్టవశాస్తు ఆమె స్నేహితురాలి అన్నయ్య అక్కడ ఎస్పీగా పనిచేస్తుండడంతో పని సులువైంది.

అక్కడ నుంచి ఆమె సందీప్ ఊరు వెళ్లింది. ఆమె చెప్పిన వివరాలు విని సందీప్‌కి మతిపోయింది. విక్రంసింగ్, రాంసింగ్ లిద్దరూ రెండు విడివిడి కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్నారు. రాఘవన్ హత్యకి పది రోజుల ముందు ఒకలెటరు వచ్చింది. అందులో విక్రంసింగ్, రాంసింగ్ లిద్దరూ ఒక దొంగతనం కేసులో అనుమానితులనీ, వాళ్ళిద్దర్నీ తమకు అప్పచెప్పాలనీ వ్రాసి ఉండటంతో ఆఇద్దర్నీ ఆంధ్ర పోలీసులకు అప్పచెప్పారనీ ఆఎస్పీ చెప్పాడు. ఆమె లెటర్ మీద సంతకం చూసింది. చక్రపాణి అనీ ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతకం ఉంది దానిమీద.

ఆవివరాలు అన్ని నోటు చేసుకున్నాడు సందీప్.

## -10-

రాఘవన్ కేసులో సెషన్స్ కోర్టులో వాదనలు మొదలయ్యాయి.

ముందుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సన్యాసిరావు తన వాదనలు మొదలుపెట్టాడు..

రాఘవన్ జాతీయ హరిత ట్రిబ్యునల్ స్పెషల్ ఆఫీసర్. కృష్ణాపురం మైనింగ్ విషయంలో పంపిన టీమ్‌కి ఆయన హెడ్.. అతను మొత్తం నెలరోజుల్లో మూడు సార్లు వచ్చి ఆప్రాంతమంతా పర్యటించి సర్వేచేసి తిరిగి ఢిల్లీ వెళ్ళే సమయంలో హత్యకి గురయ్యాడు. ఈకేసుని రాజారాం అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బృందం పరిశోధించింది. అదే సమయంలో ఈ కేసులో సాక్షి ప్రత్యక్షసాక్షి మిస్ దీప పోలీసుస్టేషన్‌కి వచ్చి తాను ఆహత్యని చూసినట్లు చెప్పడంతో ఆమెవాఙ్మూలం కూడా తీసుకున్నాము. ఆమర్నాడు ఆమె ఉంటున్న హాస్టలోకి సమీపంలో ఆమె మీద హత్యాప్రయత్నం కూడా జరిగింది.

ఆమె చెప్పిన ఆధారాలతో క్రిమినల్స్‌ని పరిశీలించి ఇందులో విక్రంసింగ్, రాంసింగ్‌లనే అంతర్రాష్ట్ర నేరస్థులు ముద్దాయిలుగా నిర్ధారణకు వచ్చింది. స్పెషల్ ఇన్వెస్టిగేటింగ్ టీమ్.. ఈకేసులో చాలా విషయాలు తెలియవలసి ఉన్నాయి. 90 రోజుల సమయం పూర్తవుతున్నాందు వల్ల ఛార్జిషీట్ దాఖలు చేస్తున్నామనీ,కానీ ఇంకా పరిశోధన చెయ్యవలసి ఉందనీ, నేరస్తులను అరెస్ట్‌చెయ్యవలసి ఉన్నదనీ దానికి ఒక నెలరోజుల సమయం కావలసి ఉందనీ కోర్టుకి వివరించాడు.

ఆతరువాత మెజిస్ట్రేట్ గారు సందీప్ వైపు తిరిగి మీరు చెప్పవలసినది ఏమైనా ఉందా? అని అడిగాడు.

సందీప్ కొద్దిసేపు మౌనం వహించిలేచి నిలబడి చెప్పడం మొదలుపెట్టాడు.

" యువర్ ఆనర్... ఈకేసులో పోలీసులు చాలా విషయాలు దాస్తున్నారనిపిస్తోంది. కృష్ణాపురం బాక్సైట్‌ఖనిజం తవ్వకాలను ఆపు చెయ్యాలనీ మేము వేసిన కేసుకి ఈరాఘవన్ హత్యకేసుకి సంబంధం ఉ ంది. ప్రభుత్వం బాక్సైట్ మైనింగ్ కేసులో జాతీయ హరిత ట్రిబ్యునల్ యొక్క అనుమతి తీసుకోకుండా టెండరు నిఖరారు చేసింది. అసలు ఏప్రాంతంలో ఖనిజాన్ని తవ్వితియ్యాలన్నా ట్రిబ్యునల్ అనుమతి తప్పనిసరి. ఆబాక్సైట్ తవ్వకంతో మాప్రాంత గ్రామాలన్నీ కాలుష్యబారిన పడతాయి. అందులో ఉండే విషపు పదార్థాల వల్ల ప్రజలు అనేక రోగాల బారినపడతారు. చివరకు కోర్టువారి జోక్యంతో హరిత ట్రిబ్యునల్ తమ అధికారుల బృందాన్ని సర్వే కోసం పంపింది. ఆసర్వే బృందానికి ప్రస్తుత కేసులో హత్యకుగురైన రాఘవన్ అధిపతి. మాకుతెలిసిన సమాచారం ప్రకారం అతను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్ట్ ఇచ్చినట్లు తెలిసింది. ఆమైనింగ్ వల్ల ఆప్రాంతమంతా కాలుష్యం బారినపడి పర్యావరణానికి హాని కలుగుతుందనీ, ప్రజలు రోగాల బారిన పడతారనీ, అక్కడనదిలోని నీరు, రిజర్వాయర్‌లో ఉన్న నీరు మొత్తం విషపూరితం అవుతాయనీ ఆయన తనరిపోర్ట్‌లో పేర్కొన్నాడనీ, అది తెలిసీ ఆకాంట్రాక్ట్ పొందిన కంపెనీవారు, ప్రభుత్వంలోని కొందరు పెద్దలు, అధికారులు అతనిమీద వత్తిడి తెచ్చి ఆరిపోర్ట్‌ని ఇవ్వకుండా ఆపే ప్రయత్నం చేసారనీ, కానీ అతను ముక్కుసూటి ఆపేప్రయత్నం చేసారనీ, కానీ అతను ముక్కు సూటి అధికారికావడం వల్ల వీళ్ళ మాట వినలేదని, అందుకే అతన్ని హతమార్చారనీ పేపర్లలో, ఛానల్స్‌లో కథలు, కథలుగా వస్తున్నాయ్."
అనీ చెబుతుండగా మెజిస్ట్రేట్' మిస్టర్ సందీప్.. కట్టు కథలు, ఆధారాలు లేని వార్తలు చెప్పకండి. మీదగ్గర ఏదైనా ఆధారాలుంటే కోర్టుకి సమర్పించండి' అనీ చెప్పారు.

ఆసమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సన్యాసిరావు లేచి' అబ్జెక్షన్.. లాయర్ సందీప్ చెప్పినవి కట్టు కథలు.. ఒక్కటీ నిజం కాదు.. అన్ని ఇలా జరిగి ఉండవచ్చు ఊహలు.. వీటిని కోర్టు పరిశీలనలోకి తీసుకోవద్దని కోరుతున్నాను. అన్నాడు.

సందీప్ లేచి యువరానర్. ఈకేసులో ముద్దాయిలు దొరకలేదనీ, అరెస్ట్‌లు చెయ్యలేదనీ చెబుతోంది. కానీ వాస్తవలమేమిటంటే ఈహత్యకు ముందు ఆంధ్ర పోలీసులు, ఈపట్నంలోని రెండవ పట్నం స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీహార్ ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసి ఈఇద్దరు క్రిమినల్స్‌ని ఆంధ్రకు తీసుకువచ్చినట్లు మాకు బీహార్ పోలీసులు సమాచారం ఇచ్చారు. కోర్టువారు ఆసి.ఐ. వ్రాసిన ఉత్తరాన్నీ,బీహారు పోలీసులు

అప్పుచెప్పినపుడు ఇచ్చిన ఉత్తరాలను కోర్టువారి దృష్టికి తీసుకువస్తున్నాను" అంటూ రెండు ఉత్తరాలను మెజిస్ట్రేట్ క్లర్క్‌కి ఇస్తే అతను జడ్జిగారి కిచ్చాడు.

అంటే పోలీసులకు వీళ్ళు ఎక్కడున్నారో తెలుసన్నమాట. దొంగతనం కేసులో ముద్దాయిలు అనీ బీహార్ ప్రభుత్వానికి వ్రాసారు. కానీ ఈఊరి రెండు పోలీసుస్టేషన్లలో ఏదొంగతనం కేసునమోదుకాలేదు." అన్నాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిలబడి రకరకాల కేసుల్లో అనుమానితులను పిలిపించుకోవడం ఎప్పుడూ జరుగుతూ ఉండే ప్రక్రియ. అందులో తప్పేంలేదు" అన్నాడు.

" ఎంక్వారీకి పిలిస్తే తప్పులేదు. కానీ ఎంక్వారీకి పిలిచిన వాళ్ళను రెండురోజులు పాటు పోలీసుస్టేషన్ లాకప్‌లో ఎందుకుపెట్టారు. వాళ్ళను లాకప్‌లో పెట్టినట్లు రిజిష్టర్లో ఎందుకురాయలేదు. అంటే ఇందతా ఒక కుటంత్రతో వ్యవహరించనట్లు అర్థం అవుతోంది." యువరానర్..ఈవిషయంలో ఆ రెండవపట్టణ పోలీసుస్టేషన్ ఎస్సై రాఘవరావుని నేను కొన్ని ప్రశ్నలు వెయ్యదల్చుకున్నాను. మీరనుమతిస్తే ఇవ్వండి" అన్నాడు సందీప్.

మెజిస్ట్రేట్ గారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వైపుతిరిగి 'ఆయస్సైగా రొచ్చారా? అని అడిగాడు. " వచ్చారు సారు" అనీ ఆయన్ని పిలిచారు.

అతను ఐదు నిముషాల తరువాత లోను లోకి వచ్చాడు.

" మీపేరు చెబుతారా?" సందీప్ అడగటం మొదలుపెట్టాడు.

" రాఘవరావు" మీరెన్ని సంవత్సరాలైంది ఆపోలీసుస్టేషన్లో పనిచేస్తున్నారు.

" మూడేళ్ళ నుంచి"

రాఘవన్ అనే అధికారి హత్య 15వ తేదీన జరిగింది. 5,6 తేదిల్లో ఈనేరస్థులిద్దరూ మీ పోలీసుస్టేషన్ లాకప్‌లో ఉన్నారా లేదా?" అంటూ విక్రంసింగ్, రాంసింగ్‌ల ఫోటోలు ఆయనకు చూపించాడు.

అతను ఆఫోటోలను ఓరెండు నిముషాల పాటు చూసి, కొద్ది సేపు ఆలోచించి చివరకు " ఉన్నారు".

" వాళ్లని ఎందుకు లాకప్‌లో పెట్టారు?"

" ఏదో దొంగతనం కేసనీ మాసీఐ గారు చెప్పారు"

" మరి ఆవిషయం ఎక్కడైనా పొందుపరిచారా? అసలు మీరూల్స్ ఏమిటి?"

" ఎవరినైనా అనుమానితులను ఎంక్వారీకి పిలిస్తే వారి దగ్గర స్టేట్‌మెంట్ తీసుకొనివదిలేస్తాము. లాకప్‌లో పెట్టాలంటే వారిని అరెస్ట్ చెయ్యాలి. అప్పుడు కేసుని రిజిస్టర్ చేసి రిజిస్టర్‌లో నమోదు చెయ్యాలి. మరి ఈఇద్దర్నీ ఎందుకు పిలిచారో, అరెస్ట్ చేసారా, ఆకేసువివరాలు కేస్ షీట్‌లో వ్రాసారా?

" నాకు తెలిసి రాసినట్లులేదు"

" ఇంక మీరు వెళ్ళవచ్చు." ఇంతే యువరానర్. అంటే ఈకేసులో ఇద్దరు ముద్దాయిలను పోలీసుస్టేషన్ లాకప్‌లో పెట్టిన విషయాన్ని ప్రభుత్వం చార్జిషీట్‌లో కోర్టువారి దృష్టికి ఎందుకు తేలేదు?

అంటే ఈకేసులో పోలీసుల పాత్ర ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది" అన్నాడు సందీప్.

ఈలోగా ఒంటి గంట సమయం కావడంతో ఆమర్నాటికి కేసు వాయిదా పడింది.

మర్నాడు పదకొండ గంటలకు కోర్టులో మళ్ళీ మైత్రేయి కూడా కోర్టుకి వచ్చింది.

పదకొండు పావుకి జడ్జిగారు కోర్టుకి వచ్చారు. మరో అరగంటలో వాదనలు మొదలయ్యాయి.

" మిస్టర్ సందీప్! మీరు మీ వాదనలు వినిపించవచ్చు"

" ఓకే యువర్‌రానర్! రాఘవన్ హత్య జరిగిన రోజుకి రెండు రోజులు ముందునుంచి ఇద్దరు ముద్దాయిలు విక్రంసింగ్, రాంసింగ్‌లు పోలీసుస్టేషన్ లాకప్‌లో ఉన్నట్లు యస్సై రాఘవరావు గారి స్టేట్‌మెంట్ ద్వారా తెలిసింది. దీన్ని బట్టి ఈకేసులో ముద్దాయిలే హత్యచేసారని తెలుస్తోంది." అన్నాడు సందీప్ .. ఇంతలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి నిలబడి" యువరానర్! ఈ కేసులో మొదట్నుంచి డిఫెన్స్ లాయర్ చాలా తెలివిగా తన వాదనలు వినిపిస్తూ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రెండురోజుల నుంచి ముద్దాయిలు అత్యంత ఏకఢ్బందీగా పోలీసుస్టేషన్లని లాకప్ రూమ్‌లో ఉన్నపుడు రాఘవన్‌ని వాళ్ళు ఎలా హత్య చేస్తారు. లాకప్‌ని బద్దలు కొట్టి వెళ్లారంటారా? ఇంత క్లియర్ వాళ్ళు లాకప్‌లా ఉన్నానరీ తెలిసి కూడా వాళ్లే హత్యచేసారని ఎలా చెబుతారు.

కాబట్టి డిఫెన్స్ వారి వాదన శుద్ధ అబద్ధం.. కోర్టు వారి దీన్ని గమనించాలి" అన్నాడు.

" ఓకే.. మీరు కొనసాగించండి" అన్నాడు మేజిస్ట్రేట్ సందీప్‌తో..

" ఈ కేసులో ఆరోజు డ్యూటీలో ఉన్న ఎస్సై సీతారామరావు వాఙ్మలం చాలా కీలకమైనది యువరానర్.. అతన్ని ఇంటరాగేట్ చేస్తే చాలా విషయాలు తెలుస్తాము. కాబట్టి కోర్టువారు అనుమతిస్తే ఆయన్ని కొన్ని ప్రశ్నలడుగుతాను"

" అయ్యా! పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారూ! ఆసీతారామారావు గారిని ప్రవేశపెట్టండి.." అనీ కోర్టు క్లర్కు చెప్పాడు. సార్! ముందు చెప్పకుండా సడెన్‌గా వాళ్ళు కావాల్ని వీళ్ళు రావాలి అంటే కుదరదు. అతను ఇపుడు డ్యూటీలో ఉన్నాడు. ఇపుడు రావడం కుదరకపోవచ్చు" అన్నాడు సన్యాసిరావ్.

" ఒకే ఈకేసుని మధ్యాహ్నం మూడు గంటలకి వాయిదా వేస్తున్నాను. అతన్ని పిలిపించండి" అంటూ ఆయన లేచిపోయాడు.

"కోర్టు ఈజ్ ఎడ్‌జార్నుడ్" అనీ గట్టిగా చెప్పాడు కోర్ట్ ఎటెండెంట్..

ఈలోగా సందీప్, మైత్రేయి కేసువిషయాల మాట్లాడుకొనీ, దగ్గర్లోని హోటల్లో భోజనం చేసి మళ్ళీ 3 గంటలకు కోర్టుకి వచ్చారు.

ఈలోగా ఎస్సై సీతారామారావు కోర్టుకి వచ్చారు. బోనులోకి రాగానే సందీప్ ఇంటరాగేషన్ మొదలైంది.

" రాఘవన్ హత్య జరిగిన రోజు.. ఆరోజు శనివారం... 20వ తారీఖు.. ఆరోజు రాత్రిడ్యూటీలో ఎవరున్నారు.. సందీప్ అడిగాడు.

" నేనే ఉన్నాను.

" ముద్దాయిలు విక్రంసింగ్, రాంసింగ్ లిద్దరూ ఆరాత్రి ఎక్కడ ఉన్నారు?"

" ఆరోజు వాళ్ళిద్దరూ లాకప్‌లో ఉన్నారు."

" మీరు పోలీస్‌స్టేషన్లో ఎంతవరకు ఉన్నారు?"

" నేను తెల్లవార్లు అక్కడే ఉన్నాను."

" లేదు... నేను నాడైరీ చూసి చెబుతున్నాను. నేను స్టేషన్లోనే ఉన్నాను.

" ఒక్కసారి ఈపేపర్ చూడండి.. ఇందులో ఒకవార్త ప్రచురింపబడింది. అదేరోజు రాత్రి 9 గంటలకు ఇద్దరు రౌడీలు తాగి కారుడ్రైవర్ చేస్తూ ఒక ఆటోని గుద్దేయడంతో నలుగురువ్యక్తులు ప్రమాదవస్థలంలోనే మరణించడంతో అక్కడ పెద్ద గొడవ జరిగింది.

ఆరౌడీలిద్దర్నీ ప్రజలు చితకబాదారు. అపుడు తీసిన ఫోటోలో చూడండి. అందులో ఉన్నది మీరేనా? అంటూ అతనికి పేపర్ చూపించాడు.

అతను ఆఫోటోని చూసి ఒక్క క్షణం మౌనం దాల్చేడు. అతని ముఖంలో రంగులు మారటాన్ని గమనించాడు. సందీప్.

ఈలోగా " అబ్జెక్షన్" అంటూ సన్యాసిరావు లేచాడు. " అతను ఎస్సై.. ఎక్కడో జరిగిన గొడవకి దీనికి సంబంధం ఏమిటి? డిఫెన్స్ లాయర్ మళ్ళీ అనవసరమైన విషయాన్ని లేవనెత్తుతున్నారు. అన్నాడు.

" యువరానర్! ఈకేసుకీ ఈ సంఘటనకీ సంబంధం ఉంది. చెప్పండి.. సీతారామారావు గారూ! ఈఫోటోలో ఉంది మీరా కాదా?

" నేనే.. ఇప్పుడు గుర్తుకువస్తోంది. ఆరోజు సుమారు 9 గంటల ప్రాంతంలో నేను డ్యూటీలో ఉన్నపుడు ఒక ఫోన్ వచ్చింది. ఎవరో ఫోన్ చేసి లక్ష్మీనగర్ జంక్షన్ దగ్గర ఒక ప్రమాదం జరిగిందనీ, నలుగురు వ్యక్తులకు బాగా గాయాలయ్యాయనీ, గొడవ జరుగుతోందనీ వెంటనే రావలసిందిగా చెప్పి ఫోన్ పెట్టేసాడు. ఆసమయంలో నేనొక్కణ్ణే స్టేషన్‌ల్లో ఉన్నాను. ఏంచేయ్యాలో తోచక ఆలోచిస్తున్న సమయంలో మా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చక్రపాణి జీపులో వచ్చారు. నన్ను చూసి కోప్పడి" లక్ష్మీనగర్‌లో గొడవ జరుగుతోంది. నువ్వు వెంటనే కానిస్టేబుల్‌ని పిలిచి అక్కడికి వెళ్ళు" అన్నారు. అప్పుడు నేను " సార్ స్టేషన్లో ఎవ్వరూ లేరు. నేను వెళ్ళిపోతే ఎలా?" అని అడిగితే నేనుంటానులే... నువ్వెళ్లు" అని చెప్పడంతో నేను ఆప్రమాదస్థలానికి వెళ్ళిపోయాను." అన్నాడు సీతారామారావు సంఘటనని గుర్తుకు తెచ్చుకుంటూ..

"యువర్‌ఆనర్! ఇతను చెప్పిన వివరాలు విన్న తరువాత కేసులో నిజా నిజాలు బయటకువస్తున్నాయి. అంటే హత్య జరిగిన రోజున 9 గంటలనుండి పోలీసుస్టేషన్లో చక్రపాణి అనే సర్కిల్ ఇనస్పెక్టర్ తప్ప యింకెవ్వరూ లేరు. ఇదే చక్రపాణి గారు బీహార్ డీజిపికి ఉత్తరం రాసి ప్రస్తుతముద్దాయిలిద్ద 8కీ ఆంధ్రలో జరిగిన దొంగతనం కేసులో సంబంధాలున్నాయనీ,వాళ్ళని విచారించవలసిన అవసరం ఉందనీ, కాబట్టి ఆ ఇద్దర్నీ ఆంధ్ర పోలీసులుకు అప్పచెప్పాలనీ కోరారు. నిజానికి ఏదైనా కేసులో ఇంకో రాష్ట్ర డీజిపికి ఉత్తరం

ఉత్తరం రాస్తే కనీసం ఎస్పీ స్థాయి సంతకం చెయ్యాలి. ఆవిషయాలన్ని తెలిసిన చక్రపాణిగారు ఆఉత్తరం మీద సంతకం ఎందుకుచేసారో, ఆబీహారు పోలీసులు ఈముద్దాయిలిద్దర్నీ ఎలా వీళ్ళకి అప్పచెప్పారో అర్ధంకాని విషయాలు.. అంటే ఈకేసులో చాలా పెద్ద కుట్ర జరిగింది. ప్రీప్లాన్డ్‌గా, ముందు చూపుతో జరిగిన హత్య ఇది. చక్రపాణి తన ఎస్పీకి ఈ విషయంచెప్పారోలేదో ఇతను బీహారు పోలీసులకు ఉత్తరం రాసిన విషయం అతనికి తెలుసోలేదో ప్రభుత్వం చెప్పాలి. ఈకేసులో అతి కీలక అనుమానితుడు సీ.ఐ. చక్రపాణి. ఆరాత్రి కావాలనే సీతారామారావు ఎస్సైని స్టేషన్ నుంచి బయటకు పంపించి ఆసమయంలో నేలా కప్పులో ఉన్న ఇద్దరు ముద్దాయిలను బయటకు వదిలేసాడు. వాళ్ళు బయటకొచ్చి కాపుకాసి రాఘవన్‌ని హత్యచేసారు. ఇదీ జరిగింది. కానీ ఇందులో ప్రభుత్వ పెద్దలు, పోలీసు అధికారులు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్ల పాత్ర ఉందన్నది నిర్వివాదంశం. ఈకేసులో చక్రపాణిని విచారిస్తే అన్ని విషయాలు తెలుస్తాయి. కానీ అదృష్టవశాత్తు మిస్ దీప ఈహత్యని ఆసమయంలో ప్రత్యక్షంగా చూడటంతో ఈహత్యవివరాలు బయటకొచ్చాయి. లేకపోతే ఈకేసు అన్ని కేసుల్లాగే మరుగునపడిపోయేది. కాబట్టి చక్రపాణిని అరెస్ట్‌చేసి పరిశోధిస్తే ఈకేసులో అసలు ముద్దాయిలు తెలుస్తారు. అందుకే ఈముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేయలేదు. ఎందుకంటే హత్యజరిగిన తరువాత వీళ్ళే వాళ్ళని వదిలేస్తారు." అని విపులంగా వివరించాడు సందీప్".

అప్పటికి సమయం 4 గంటలవడంతో జడ్జి గారు కేసుని పదిరోజుల తరువాతకి వాయిదా వేసారు.

బయటకొచ్చిన తరువాత సందీప్‌ని వాదనలు బాగా వినిపించినందకు విహారి, దీప, మైత్రేయి అభినందించారు.

దీపని హాస్టల్ దగ్గర దించుతూ " శ్రీహర్ష నెంబరు ఇస్తే అతనితో మాట్లాడుతాను" అనగానే ఆమె ఆనెంబర్ అతనికి పంపించింది.

ఆమర్నాడు సందీప్ తన పల్లెకువెళ్ళిపోయాడు. మరోరెండు రోజులు తరువాత విహారి ఫోన్‌చేసి ఊళ్ళో అల్లర్లు మొదలయ్యాయనీ చెప్పడంతో జీపులో కృష్టాపురం బయలుదేరాడు.

విహారి దార్లోనో కలిసాడు.

" ఏం జరిగింది"?

" మైనింగ్‌ని పూర్తిగా ఆపివేయాలనీ గ్రామస్తులు మొన్న కంపెనీ దగ్గరకి వెళ్ళి మేనేజర్‌తో చెబితే ప్రభుత్వం నుంచి మాకు ఆపమనీ ఆర్డర్స్ లేవనీ, కాబట్టి ఆపే ప్రసక్తిలేదు. అనీ చెప్పడంతో మా వాళ్ళు అక్కడ ధర్నా మొదలుపెట్టారు. చుట్టుప్రక్కల ఊళ్లోనుంచి ఒక్క పనివాడు కూడా అక్కడికి వెళ్ళి పనిచెయ్యకూడదనీ మా జాయింట్ ఏక్షన్ కమిటీ తీర్మానించడంతో వాళ్ళు కేంప్‌లే బర్ని తెచ్చిపనులు చెయ్యడంతో గొడవలు మొదలుయ్యాయి.

రెండురోజుల క్రితం మాఊరి దళితవాడలోని అమ్మాయిని వాళ్ళు అల్లరిచెయ్యడంతో మావాళ్ళు ఆకంపెనీ వాళ్ళను కొట్టి ఒకటిప్పర్‌ని కాల్చివేయడంతో గొడవలు ముదిరి పోలీసుస్టేషనుదాకా వెళ్ళింది. ఒకళ్ల మీద ఒకళ్లు కేసులు పెట్టుకున్నారు.

ఎమ్మేల్యే వస్తే అతన్ని అడ్డగించి పనులు ఆపించాలనీ గొడవచేసారు. అందుకే నిన్న రెండువందల మంది పోలీసులు వచ్చి ఇక్కడ కేంప్‌చేసారు. అందుకే నిన్న రెండువందల మంది పోలీసులువచ్చి ఇక్కడ కేంప్ చేసారు. కాబట్టి మనం మైనింగ్ కేసులో మళ్ళీసారి వాదనలపుడు స్టే అడిగితే మంచిది. లేకపోతే గొడవలు పెద్దవవచ్చు" అన్నాడు విహారి.

" తప్పకుండా! మళ్ళీవారం ఈకేసు సెషన్స్‌కి వస్తుంది. అపుడు మనం స్టే అడుగుదా. ఈలోగా ప్రభుత్వంద్వారా అపనులు ఆపితే దుమ్ము, ధూళి తగ్గి కాలుష్యం తగ్గుతుంది. ఎమ్మేల్యే బెదిరిస్తేనే కానీ ఆపనులు ఆగవు. జాతీయ హరిత ట్రిబ్యునల్ వాళ్ళు ఈమైనింగ్‌వల్ల పర్యావరణానికి నష్టమా కాదా అన్న రిపోర్ట్‌ని కోర్టుకిదాఖలు చెయ్యాలి. అది తయారుచేసే రాఘవన్ గారు హత్యకు గురయ్యారు కాబట్టి ఆలస్యం అవుతుందనుకున్నాను. నిన్న ఢిల్లీలో మైత్రేయి వాళ్ళ ఆఫీసులో ఎంక్వైరీ చేస్తే రాఘవన్ గారు హత్యకుగురైన రోజే ఆరిపోర్ట్‌ని మెయిల్ ద్వారా పంపారనీ, కాబట్టి మళ్లీవారం కోర్టులో దాఖలు చేస్తామని చెప్పారుట. ఆరిపోర్ట్ కాపీని కూడా మైత్రేయి చదివిందట... అందులో ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా ఉందనీ చెప్పింది. కాబట్టి మైనింగ్ విషయంలో కోర్టు మనకి అనుకూలంగా తీర్పు ఇస్తుందనీ అనుకుంటున్నాను." అన్నాడు సందీప్.

వారంరోజులు తరువాత మైత్రేయితో కలిసి దీపావాళ్ళ ఊరు సీతారాంపురం బయలుదేరి వెళ్ళాడు సందీప్...

మైత్రేయికి పల్లెలంటే ఇష్టం.. చిన్నప్పట్నుంచీ కుదరలేదు. సందీప్‌తో పరిచయం తరువాత అప్పుడే చాలా ఊళ్ళు చూసింది. కొన్ని పల్లెలు ఏటిపక్కన ఉంటే, మరికొన్ని కొండల పక్కన.. అందంగా విసిరేసినట్లు.. ప్రశాంతమైన వాతావరణం.. రానురానుపట్న వాతావరణం అంటే ఆమెకు విముఖత కలిగించసాగింది.

వాళ్ళు వెళ్ళేసరికి దీప నాన్నగారు పరమేశ్వరం ఇంట్లోలేడు.. వాళ్ళమ్మగారు సీతమ్మ వాళ్లకి కాఫీలిచ్చింది. కొంచెం సేపటి తరువాత సందీప్ మైత్రేయి బయటకెళ్లి ఊరంతా తిరిగి వచ్చారు.

" శ్రీహర్ష ఇంటర్‌నుంచి తెలుసు. నారూమ్మేట్ కూడా ఎన్నోసార్లు ఈఊరురమ్మన్నాడు. కానీ అప్పట్లో కుదరలేదు. ఇపుడు వాడులేకపోయినా వాడికోసం, దీపకోసం రావలసివచ్చింది. అందుకే జీవితం చాలా విచిత్రమైనది అంటారు.

కాలేజీలో శ్రీహర్ష నామీద బాగా ప్రభావం చూపాడు. అతను కమ్యూనిస్టువాది. ఎపుడు శ్రీశ్రీని చదివేవాడు. సమసమాజం అంటూ వాపోయేవాడు మహా ప్రస్థాన్నాన్ని వదిలేసాడు కాదు. ఆపుస్తకాన్ని చదవమనీ చెబు అందరికీ చెప్పేవాడు.

సిందూరం రక్త చందనల<br>
బంధూకం సంధ్యారాగం<br>
పులిచంపిన లేడి నెత్తురూ<br>
ఎగరేసిన ఎర్రని జెండా

రుద్రాలిక నయన జ్వాలిక

కలకత్తా కాళిక నాలిక

కావాలోయ్ నవకవనానికి అంటూ పాడుకునేవాడు.

అలాంటివాడు ఆమెరికా వెళ్ళడం, అక్కడ వ్యాపారం, పెళ్ళి.. ఇవన్నీ చూస్తుంటే జీవితంలో ఏదీ మన చేతుల్లోలేదనిపిస్తోంది. సర్లేండి.. ఇవన్నీ చెప్పకపోతే గంటలు సరిపోవు.. పదండి.. ఇంటికి వెళ్దాం.. ఆయన వచ్చి ఉంటారు" అన్నాడు సందీప్...

వాళ్ళు ఇంటికి వచ్చేసరికి పరమేశ్వరం ఇంటి దగ్గర ఉన్నారు.

సందీప్ ఆయనకు నమస్కారం పెట్టి " నాపేరు సందీప్. మాది పక్కనే ఉన్న వశిష్టపురం. శ్రీహర్ష నేను కలిసి చదువుకున్నాం." ఈమె మైత్రేయి. నాస్నేహితురాలు " అనీ పరిచయం చేసుకున్నాడు.

కొంచెం సేపు మాట్లాడినతరువాత పరమేశ్వరం గారు" చెప్పండి ఏపనిమీద వచ్చారు." అని అడిగాడు.

" ఆమధ్యన నేను శ్రీహర్షతో ఫోన్‌లో మాట్లాడును.

వాడు ఏదోకేసులో ఇరుక్కున్నాననీ, కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నాననీ చెప్పడంతో అక్కడ నాకు తెలిసిన స్నేహితులతో చెప్పి కోర్టులో కేసువేయించాను. మొన్ననే అతనికి అనుకూలంగా కోర్టు తీర్పువచ్చింది. ఆకంపెనీ మళ్ళీ అతని చేతుల్లోకి వచ్చింది... మరికొన్ని రోజుల్లో అన్ని సమస్యలు తీరిపోతాయి. భార్యతో విడాకులు కూడా మంజూరయ్యాయి. ఆమెని అరెస్ట్ కూడా చేసారు. ఇవి మీకు చెబుదామనే వచ్చాను" అనీ చెప్పాడు సందీప్.

ఆమాటలు విన్న పరమేశ్వరం ఒక్కసారిగా అనందంతో ఉచ్చితచ్చిబ్బయ్యాడు.

" సందీప్ గారూ! చూడపోతే మీరు దేవుడిలా ఉన్నారు. వాడివల్ల నేను జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. ఆర్థికంగా చితికిపోయాను. అయినావాడి జీవితం గాడిలో పడలేదనే భాధ నన్ను మానసికంగా కుంగదీసింది. లోపపడలేదన్ బాధ నన్ను మానసికంగా కుంగదీసింది. ఇన్నాళ్లకు నీద్వారా మంచి మాటవిన్నారు. దయచేసి వాణ్ణి ఇండియాకి తీసుకువచ్చే ప్రయత్నం చెయ్యండి. ఇంక ఆఅమెరికాలో ఉండోద్దనీ చెప్పండి. ఆ అమెరికాయ్ వాడి జీవితాన్ని నరకంలోకి నెట్టింది." అన్నాడు సందీప్‌కి చేతులు జోడిస్తూ...

" పెద్దవారు నాకు నమస్కారం పెట్టోదు. తప్పకుండా ఆకంపెనీని వేరొకరికి అమ్మేసి ఇక్కడికి వచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మీరేమి గాబరాపడకండి. వాడు ఒకనెలలో ఇక్కడికి వచ్చేస్తాడు." అనడంతో ఆయన స్తిమితపడ్డాడు.

ఆతరువాత పరమేశ్వరం గారు మైత్రేయితో మాట్లాడారు. మైత్రేయి తన వివరాలన్నీ ఆయనతో చెప్పింది.

ఆతరువాత వాళ్ళు ముగ్గురికి భోజనం వడ్డించింది. సీతమ్మ....

భోజనాలపుడు సందీప్ దీపగురించి ప్రస్తావించే ప్రయత్నం చెయ్యాలని ఆలోచిస్తున్నాడు. కానీ ఎలాగ మొదలు పెట్టాలో తెలియటంలేదు.

" సార్! మైత్రేయి,దీప ఇద్దరూ స్నేహితురాళ్ళు. ఇంటర్ కలిసే చదివారు. అలాగే దీప క్లాస్‌మేట్ వి దీహారి నాస్నేహితుడు. మేమిద్దరం కలిసి చదువుకున్నాము." అనీ చెప్పటం మొదలుపెట్టాడు.

విహారి పేరు వినగానే పరమేశ్వరంగారి భృకుటి ముడివడడాన్ని గమనించాడు సందీప్...

పరమేశ్వరం మౌనంగా భోజనం చెయ్యటం గమనించాడు...

" నేను దీపా, విహారిల వివాహం గురించి మాట్లాడటానికి వచ్చాను. నిజానికి మీవంటి అన్నీ తెలిసిన పెద్దలతో ఇటువంటి వివాహ విషయం మాట్లాడటం జీవితంకాదనీ నాకు తెలుసు. అయినా ప్రస్తుతం పరిస్థితుల్లో తప్పకరావలసివచ్చింది. అందుకుక్షంతవ్యుణ్ణి" అన్నాడు.

అయినా పరమేశ్వరం మౌనం వీడలేదు.

" నేను సంవత్సరం నుంచి వాళ్ళని గమనిస్తున్నాను. వాళ్ళు మానసికంగా వివాహం చేసుకోవాలనీ నిర్ణయించుకున్నారు. కాకపోతే తండ్రికి యిష్టంలేకుండా పెళ్ళి చేసుకోకూడదని దీపకోరిక అందుకే వాళ్ళు వివాహ విషయంలో తొందరపడటంలేదు. ఇవన్నీ మీకు తెలిసినవే.. కాబట్టి మీరు పెద్ద మనసుతో ఆలోచిస్తే ఓ సమస్య తీరుతుంది. కొద్దిగా ఆలోచించండి" అన్నాడు సందీప్...

కొంచెం సేపటికి పరమేశ్వరం మనం వీడేడు. " మీకు దీప, విహారి కొన్ని విషయాలే చెప్పి, మరికొన్ని అసలు విషయాలు దాచినట్లు తెలుస్తోంది. దీపని చిన్నప్పట్నుంచి మామేనల్లుడు రవికిచ్చి పెళ్లి చెయ్యాలనే మాకుటుంబాలు అనుకున్నారు. తరువాత విహారి మాకులం వాడుకాదు. అది నాకూ ఇష్టంలేదు. మా కుటుంబాల్లో ఇటువంటివి ఒప్పుకోరు. దీనివల్ల అనేక సమస్యలు మాకుటుంబం ఎదుర్కోవలసి ఉంటుంది. ఇవన్నీ మీకు అర్థంకావు.. ఇప్పటికీ నాకొడుకు చేసిన పనికి నేను తలెత్తుకోలేకుండా ఉన్నాను. ఇప్పుడీ పిల్ల... అంటే నాపెంపకంలోనే ఏదోలోపం జరిగినట్లుంది. లేకపోతే ఇద్దరూ నాఅభీష్టానికి విరుద్ధంగా ఎందుకుచేస్తారు?" అన్నాడు. అప్పటికీ అతను భోజనం ముగించాడు.

"సార్! నేనొక విషయం చెప్పమంటారా? పదిపదిహేనేళ్ళ నుంచి తరాలలో మార్పు వచ్చింది. 1990 తరువాత గ్లోబిలైజేషన్ వల్ల విదేశీవలసలు పెరిగాయి. ఆచార వ్యవహారాల్లో చాలా మార్పులు చూసింది. మన సమాజం. కంప్యూటర్లు, మొబైల్స్, సాఫ్ట్‌వేర్‌లు మానవసంబంధాల్లో చాలా మార్పులు తెచ్చాయి. నాకు తెలిసి వందలమంది శోత్రీయులు అమెరికా వెళ్లి అక్కడి వారిని వివాహం చేసుకుంటునారు. ఒకపుడు మాంసారం తినడం తప్పు.. మధ్యపానం నిషేదం.. స్త్రీ, పురుషుల మధ్య ఒక విభజన రేఖ ఉండేది.. సమానత్వం ఉండాలనీ స్త్రీలు అనుకున్నా ఒప్పుకోని సమాజం. కానీ ఇప్పటి తరం వాటిని వ్యతిరేకిస్తోంది. వీరీ ఆలోచనా సరళి వేరుగా ఉంది. మీరేమో వేయి పడగలు లాంటి పుస్తకాలు చదివి పెరిగారు. కానీ ఇప్పటి స్త్రీలు తమకు స్వేచ్ఛస్వత్వంత్ర్యం కావాలనుకుంటున్నారు. కాబట్టి ఈతరంలోని మీలాంటి పెద్దలు మారితే చాలా సమస్యలు తీరతాయి. ఒకవేళ దీప వివాహాన్ని మీరుకాదన్నా తీరతాయి. ఒకవేళ దీప వివాహాన్ని మీరు కాదన్నా ఆమె మీమాట వినకపోవచ్చు. ఒక వేళమీమాట వింటే ఆమె జీవితం సాఫీగా సాగకపోవచ్చు. కాబట్టి వివాహాల విషయంలో పిల్లలకు స్వేచ్ఛ ఇస్తేనే మంచిదనీ నా అభిప్రాయం. మీరనుకున్నట్లు వాళ్లిద్దరూ ఏవిధమైన హద్దులుమీరలేదు. పెద్దలను ఒప్పించే పెళ్లిచేసుకుందామనీ అనుకుంటున్నారు. అందుకే నేను

రావలసివచ్చింది. లేదంటే అందరికీ సమస్యలే.. ఆలోచించండి. లేదంటే అందరికీ సమస్యలే. ఆలోచించండి. ఇంతకన్నా ఎక్కువ చెప్పలేను.” అన్నాడు భోజనం దగ్గర్నుంచిలేస్తూ..

“స్త్రీలకు స్వేచ్ఛకావాలంటారు. వాళ్లు చదవుకోవాలంటారు. కానీ పెద్దలమాట, తల్లితండ్రులమాట వినక్కర్లేదు. 20 సంవత్సరాలపాటు పెంచిన తల్లితండ్రుల మనోవ్యథ గురించి వీళ్ళు ఆలోచించరా? తల్లితండ్రుల అభీష్టం ప్రకారం నడుచుకుంటే తప్పేమిటి? ఒకవేళ మీరు చెప్పినట్లు నేను ఒప్పుకున్నా మానసికంగా మాత్రం ఆదూరం తగ్గదు. అది మంచిదంటారా? నిజంగా వాళ్ళు పెళ్లిచేసుకోవాలంటే చేసుకోవచ్చు. మళ్ళీ మాకిష్టం అయితేనే చేసుకుంటామని ఎందుకంటున్నారు? ఇది ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ కాదా చెప్పండి? ఎప్పుడు రెండు జరగవు. మమ్మల్ని బలవంతంగా ఒప్పించడందేనికి? వాళ్ళకు ఏదిష్టం అయితే అలాగే చేసుకోమనండి.. మాబాధలు, కోరికలు ఎవ్వరికి కావాలి చెప్పండి.. మీరన్నట్లు నేను, మాతరం తల్లితండ్రులు యుగసంధిలో ఉన్నాము. ఈవాస్తవం నాకుతెలుసు. ఏంజరుగుతుందో, ఏం జరగబోతోందో కూడా నాకు తెలుసు. నేను కూడా తెలుసు నేను కూడా అష్టదశపురాణాలు చదివిన వాణ్ణి.

“ మనస్వీ కార్యార్ధీ నగణయతి దు:ఖంనచ సుఖమ్” అన్నాడు భర్తృహరి. కార్యసాధకుడు కష్టమని చేతులు కట్టుకొని కూర్చోడు.. సుఖమని పొంగిపోడు”. నేను అంటే.. ఏది జరుగుతుందో అదే జరుగుతుంది. మీరు మంచివ్యక్తిలాగకనిపిస్తున్నారు. మీకిలామంచిదనిపిస్తే అదే చెయ్యండి. ఇంక మాఅనుమతింటారా? మేము జీవిత సంధ్యలో ఉన్నాం.. అస్తమించే సమయం ఆలోచించవద్దని చెప్పండి. మీరే చెప్పారు ఈతరానికి మాతరానికి చాలా అంతరం ఉందనీ...” అన్నాడాయన..

సందీప్ ఆసాయంత్రం అక్కడ నుంచి బయలుదేరి వచ్చేసాడు. కానీ అక్కడ ఏంజరిగిందో విహారికిగాని, దీపకుగానీ చెప్పలేదు. దానివల్ల ఉపయోగం ఉండదనీ సందీప్ నమ్మకం.

## -11-

వారం రోజుల తరువాత రాఘవన్ హత్య కేసు మళ్ళీ మొదలైంది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ సన్యాసిరావు ఒక సీల్డ్‌కవర్ కోర్టుకి సమర్పిస్తూ డిఫెన్స్ వారు ఆరోపించడం వల్ల పోలీసుశాఖ చక్రపాణిపై ఒక ఎంక్వైరీ ఆర్డర్ చేసింది. ఏఎస్పీ స్థాయి అధికారి వారికి సమర్పించడం జరిగింది. ఆరిపోర్ట్ ప్రకారం ఇద్దరు నేరస్తులను బీహార్ నుంచి ఒక కేసు విషయమై తీసుకురావడం జరిగింది కానీ వాళ్ళు హత్య జరిగిన సమయంలో లాకప్పులో ఉండటం వల్ల వాళ్ళు చేసే అవకాశమేలేదు. కాకపోతే సాక్షి దీప తాను ప్రత్యక్షంగా చూసాను అని కేసులో చెప్పడంవల్ల వాళ్లను ముద్దాయిలుగా పేర్కొనటం జరిగింది. ఆమర్నాడు వాళ్ళని వదిలిపెట్టడం జరిగింది. మాపోలీసుల ఎస్కార్ట్ ఇచ్చి వారిని బీహార్ ప్రభుత్వానికి అప్పచెప్పడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు చివరకు పోలీసులు కూడా వాళ్ళని విడిచిపెట్టడంతో వారిని పట్టుకోవడంనికి సమయం పడుతోంది. అయినాసరే వారంరోజుల్లో వారిని పట్టుకొనీ కోర్టువారి ముందు హాజరు పరుస్తాం” అన్నాడు..

వెంటనే సందీప్ లేచి " యువరానర్... ప్రభుత్వ ప్లీడర్‌గారు హత్య జరిగిన సమయంలో విక్రమసింగ్, రామ్‌సింగ్‌లిద్దరూ లాకప్పు రూమ్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారు. కానీ సాక్షి దీపగారు మాత్రం తాను చూసానని చెబుతున్నారు. ఒక వేళ నిజంగా వాళ్ళు లాకప్పులోనే ఉన్నపుడు వాళ్ళని ముద్దాయిలుగా ఎందుకు చెబుతున్నారు? వాళ్ళని పట్టుకొని హాజరుపర్చడం వల్ల ఉపయోగ ఏంటి? అంటే ఈకేసులో ప్రభుత్వం సరిగ్గా విచారించలేదనీ తెలుస్తోంది. ఒకవేళ ప్రభుత్వవాదన ప్రకారం వాళ్ళిద్దరూ ముద్దాయిలు కాకపోతే మరిహంతకులెవ్వరు? కేసు పురోగతి, స్టేషన్ రిపోర్ట్ ఎందుకివ్వలేదు? ఏదైన ఈకేసులో చక్ర పాణిని విచారిస్తే చాలా విషయాలు తెలుస్తాయని నాభావన. కాబట్టి కోర్టు వారు చక్రపాణి సి.ఐ. గారిని ఇంటరాగేషన్ చెయ్యడానికి అనుమతివ్వమనీ కోరుతున్నాను." అన్నాడు సందీప్ కూర్చుంటూ..

"పెర్మిషన్ గ్రాంటెడ్" అన్నారు జడ్జి.

పది నిముషాల తరువాత చక్రపాణి బోనులోకి వచ్చారు.

" మీపేరు" " చక్రపాణి"

మీరు ఆపోలీస్‌స్టేషన్లో ఎన్నాళ్ళ నుంచి పనిచేస్తున్నారు?

" సుమారు 3 సంవత్సరాలు"

" మీకిదివరకు విక్రమ్‌సింగ్, రాంసింగ్‌లు తెలుసా?"

ప్లీజ్.. డోంట్‌చి సిల్లీ.. వాళ్ళునాకు తెలియడం ఏమిటి?"

" మరి వాళ్ళని అప్పచెప్పమనీ ఎందుకు ఉత్తరం రాసారు?

" రెండు సంవత్సరాల క్రితం వాళ్ల గేంగ్ వచ్చి మనరాష్ట్రంలో ఎన్నో దొంగతనాలు చేసింది. వాళ్లని చెడ్డీ గేంగ్‌లనీ అంటారు. వీళ్లు చాలా తెగింపు కలిగిన ముఠా అవసరం అయితే ప్రాణాలు కూడా తీస్తారు. సుమారు రెండు నెలలు క్రితం ఈఊళ్లో ఓ ఇంట్లో దొంగతనం జరిగి ఆఇంటి యజమానిరాడ్‌తో కొట్టిచంపారు. ఆదొంగతనం కేసులో వీళ్ళు అనుమానితులు అందుకే వాళ్ళని పిలిపించాము."

" మీరు సంతకం చేసి ఆలెటర్‌ని పంపారు. నిజానికి అంతరాష్ట్రాలతో ఉత్తర ప్రత్యురాలు చేసినపుడు ఎస్పీ అధికారి సంతకం చేయ్యాలి. కానీ మీరు ఎందుకు దానిమీద సంతకం చేసారో? ఆఉత్తరం రాస్తున్నట్లు ఎస్పీ గారికి తెలుసా?

" ఆయన అనుమతితోనే రాసాను " సంతకం ఎవరిదన్నది ప్రాధాన్యత కాదు"

హత్య జరిగిన రోజురాత్రి ఎస్సై సీతారామారావు గారిని మీరు ఎందుకు పంపవలసివచ్చింది?"

" ఆసమయంలో స్టేషన్లో ఇంకెవ్వరూలేరు. అందుకు పంపవలసివచ్చింది?"

" కానీ ఆ గొడవ జరిగిన స్తలం అతని జ్యూరిస్‌డిక్షన్ కిందరాదు" మరి అతన్ని ఎందుకు పంపారు?"

"ఒక్కోసారి ఎవరూలేనపుడు తప్పక పంపిస్తాం"

" అంటే హత్య జరిగిన సమయంలో మీరు ఒంటరిగా స్టేషన్‌ల్లో ఉన్నారు. విక్రంసింగ్, రాంసింగ్‌లిద్దరూ లాకప్పులో ఉన్నారు.. అంతేనా?

“ అవును.. అంతే”

మరి ఈహత్య ప్రత్యక్షంగా చూసిన సాక్షి దీపగారు మాత్రం వీళ్లిద్దర్నీ హత్య చేస్తుండగా తాను చూసానని చెబుతుంది.”

“ అది పూర్తిగా తప్పు.. ఆసమయమంలో వాళ్ళు లాకప్పులో ఉంటే హత్య ఎలా చేస్తారు. ఇది శుద్ధ అబద్ధం.. అయినా రాత్రి 11 గంటల సమయంలో అక్కడ పెద్దగాలైటింగ్ ఉండదు. వాళ్లిద్దరినీ అంత కరెక్టుగా ఆవిడ ఎలా చూడగలిగింది? ఇదివరకు వాళ్లని ఆవిడ ఎప్పుడైనా చూసి ఉంటే తప్పా ఆసమయంలో వాళ్లని గుర్తించడం కష్టం.. ఇది కావాలనీ చెబుతున్నట్లుగా ఉంది.” అన్నాడు చక్రపాణి.

“ అసలు పోలీసుశాఖ విక్రంసింగ్, రాంసింగ్‌ల ఫోటోలను విడుదల చెయ్యనప్పుడే మిస్‌దీప గారు వారిద్దరి చిత్రాలను గీసి పోలీసుస్టేషన్లో సమర్పించారు. ఆవిషయాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజారాం ద్వారా రూఢీ చేసుకోవచ్చు. ఆమె వాళ్ళని గుర్తుకుపట్టకపోతే ఆచిత్రాలను ఎలాగీసింది. ఆచిత్రాలను తీసుకెళ్ళి మీకంట్రోల్‌రూమ్ లోని ఎస్సై బలరాంగారికి చూపిస్తే ఆయనే వీళ్ళిద్దరి ఫోటోలు చూపించాడు. అది కూడా వాళ్ళిచ్చిన వాఙ్మూలంలో ఉంది. కాబట్టి మీవాదన తప్పు. 9.30 దాకా వాళ్ళు లాకప్పులోఉండటం నిజం. కానీ ఎస్సై సీతారామారావ్ గారిని కావాలనే బయటకు పంపించి ఆతరువాత ఇద్దరు ముద్దాయిలను మీరే స్వయంగా బయటకు పంపించి ఆహత్య జరిగేలా చూసారు. ఇది ముమ్మాటికి నిజం.” అనీ సందీప్ చెబుతుంటే ప్రభుత్వ ప్రాసిక్యూటర్ సన్యాసిరావు లేచి నిలబడి “ అబ్జెక్షన్ యువరానర్.. హత్య ఎలా జరిగిందో ఒక కథలా వ్రాసుకొని ఇక్కడ చెబుతున్నాడు. డిఫెన్స్ లాయర్‌గారు. ఇంకాకేసు ఇన్వెస్టిగేషన్ స్థాయిలోనే ఉన్నపుడు ఇలా జరిగిందనీ ఎలా చెప్పగలుగుతున్నారు. కేవలం సాక్షి వాఙ్మూలంతోనే కేసు పూర్వాపరాలు తేలిస్తే ఇంకా పోలీసులెందుకు.. పరిశోధన ఎందుకు. అతను కోర్టుని తప్పుదారి పట్టిస్తున్నాడు” అన్నాడు గట్టిగా.

అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్...

“ థ్యాంక్స్ యువరానర్! ఈకేసులో అసలైన కీలకమైన సాక్షి మిస్‌దీపని ప్రవేశపెట్టమని కోర్టువారిని కోరుతున్నాను” సందీప్ కోరికను కోర్టువారు సమ్మతించారు.

కొంచెం సేపటికి దీప బోనులోనికి వచ్చింది. “ మేడం ఆరోజు ఏంజరిగింది? అంతరాత్రి పూట మీరెందుకు ఆజంక్షన్ దగ్గరికి వచ్చారు”.

“ ఆరోజు నేను నా స్నేహితురాల్ని రైల్వేస్టేషన్లో చూడటానికి వెళ్లేను. ఆమెతో మాట్లాడి నేను ఆటోలో యూనివర్సిటీ కెళ్తున్న సమయంలో ఈదారుణ హత్యని చూసాను. ఒకకారుని ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చి గట్టిగా ఢీకొనడం, ఆకారు డ్రైవర్ గాయపడటంతో కిందకుపడిపోవడం, అది డివైడర్ని ఢీకోనడం, ఆతరువాత ఆఇద్దరు వ్యక్తులు పరుగున వచ్చి ఆవ్యక్తిని కత్తులతో పొడిచి పారిపోవడాన్ని నేను అతి దగ్గరగా అంటే ఓ 15 మీటర్ల దూరం నుంచి అంటే ఏభై అడుగుల దూరం నుంచి చూసాను. అప్పుడక్కడ లైటింగ్ బాగా ఉండటంతో వాళ్లిద్దర్నీ చూసాను. నాసెల్‌ఫోన్‌లో ఫోటో తీద్దామనుకున్న సమయంలోనే వాళ్ళు మాయమయ్యారు. అందుకే వాళ్ళరూపం నామెదడులో

నిక్షిప్తమైంది. వాటిని ఇలా చిత్రాలుగా వేసాను. అంటూ తను వేసిన చిత్రాలను సందీప్‌కి అందిచ్చింది. సందీప్ వాటిని కోర్టుకి సమర్పించాడు.

" దట్సాల్ యువరానర్! ఈకేసులో అన్నీ బయటకొచ్చాయనే అనుకుంటున్నాను. ఆరిపోర్ట్ బయటకురాకూడదని రాఘవన్ని వీళ్ళు బెదిరించారు. ఆకంపెనీ యాజమాన్యం తమ కాంట్రాక్ట్ రద్దువుతున్న భయముతో అతన్ని భయపెట్టింది. కానీ అతను నిజాయితీ పరుడైన ఆఫీసర్ కాబట్టి వీళ్ల మాటవినలేదు. అపుడు ఆయాజమాన్యంలోని ఓ కీలక వ్యక్తి... సాంబశివరావు.. డైరక్టర్.. అతను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చక్రపాణి సహాయం తీసుకొనీ ఈ హత్యకు పథక రచనచేసారు. చక్రపాణి ఇటువంటి కేసులు డీల్ చెయ్యడంలో బాగా సిద్ధహస్తుడు.. అతను ఈ క్రూరహంతకులు విక్రంసింగ్, రాంసింగ్‌లైతే ఈహత్య సులభం అవుతుందనీ తెలిసీ బీహార్ నుంచి రప్పించి వాళ్లచేత ఈహత్య చేయించాడు. కాబట్టి పోలీసులు చక్రపాణి అరెస్ట్‌చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తే అన్ని నిజాలు బయటకొస్తాయి. ఆనేరస్తుల కాల్ వివరాలు నేను సేకరించాను. అందులో వాళ్లు చక్రపాణిగారితో మాట్లాడినట్లు కాల్స్ వివరాల్లో ఉన్నాయి. హత్యజరిగిన రోజుకి వారం రోజులు ముందు వాళ్లతో పలుదఫాలు చక్రపాణి గారు మాట్లాడిన వివరాలు ఇందులో ఉన్నాయి. కాకపోతే చక్రపాణి గారు తన అఫీషియల్ పోలీసు ఫోన్‌లోకాకుండా ఇంకొక తన స్వంత నెంబరు నుంచి మాట్లాడారు.

కాబట్టి ఈహత్యని చేయించింది. చక్రపాణి మరియు సాంబశివరావ్... కోర్టువారు వీటిన్నింటినీ పరిశీలించి తగు తీర్పునిస్తారని కోరుతున్నాను." అంటూ తన వాదనలు ముగించాడు సందీప్.

మళ్లీ లేచి " యువరానర్.. ఇంకొక ముఖ్య విషయం మరచిపోయాను.. దీప తాను హత్యను చూసానని పోలీస్‌స్టేషన్‌కి ఫోన్ చేస్తే ఆఫోన్‌ని అందుకున్నది చక్రపాణి గారే.. అందుకే ఆమర్నాడు రాత్రి ఆమె మీద హత్యా ప్రయత్నం జరిగింది. అందుకే మేము ఈకేసుని దాఖలు చెయ్యవలసివచ్చింది. కాబట్టి కోర్టువారు తగిన చర్యలు తీసుకుంటారనీ ఆశిస్తూన్నాను" అంటూ కూర్చుండిపోయాడు.

కేసులో వాదనలు ముగిసాయి. సాయంత్రం మూడు గంటలకి కోర్టు ఆర్డర్స్ బయటకువచ్చాయి. ఈకేసులో రాఘవన్ హత్యకేసులో చక్రపాణికి సంబంధం ఉన్నట్లు కోర్టు నమ్మతానుది. అందుకు డిఫెన్స్ లాయర్ చేసిన వాదనలతో కోర్టు పూర్తిగా ఏకీభవించింది. వెంటనే చక్రపాణిని అదుపులోనికి తీసుకొని మిగతా ముద్దాయిలిద్దర్ని పట్టుకొమ్మనీ, ఈకేసుతో సంబంధంఉన్న మైనింగ్ కాంట్రాక్ట్ డైరెక్టర్నీ కూడా అదుపులోనికి తీసుకొని విచారించాలనీ నీరాష్ట్ర డీజీపిని ఆదేశిస్తున్నాము. ఈకేసు తదుపరి విచారణలో ఈనెలఖారుకి వాయిదా వేస్తున్నారు. అంటూ అందులో వివరాలున్నాయి.

-------

ఆతరువాత సంఘటనలన్నీ త్వరత్వరగా చోటుచేసుకున్నాయి.

పోలీసులు చక్రపాణిని, సాంబశివరావులను అరెస్ట్ చేసింది. అతని ద్వారా వివరాలు సేకరించి అసలు హంతకులైన విక్రంసింగ్, రాంసింగ్‌లను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఆకేసులో సంబంధం ఉండటం వల్ల చక్రపాణి ఎస్పీ సస్పెండ్ చెయ్యడం జరిగింది.

కేసులో సమర్థమైన వాదనలు వినిపించిన సందీప్‌ని విహారి, దీప, మైత్రేయి అభినందించారు.

“ విహారి! ఈకేసులో నాకన్నా మైత్రేయిని అభినందించాలి. ఆమె బీహార్ వెళ్లి నానాకష్టాలు పడి విక్రంసింగ్, రాంసింగ్‌ల వివరాలు, ఆఉత్తరం తేవడంతో కేసు ముందుకు వెళ్లడానికి బాగా ఉపయోగపడ్డాయి.

వారంరోజుల తరువాత మైనింగ్ కేసులో కూడా వాదనలు మొదలయ్యాయి. అందులో హరిత ట్రిబ్యునల్ తన రిపోర్ట్‌ని కోర్టుకి సమర్పించింది.

ఆరిపోర్ట్‌లో బాక్సైట్ మైనింగ్ చుట్టు పక్కల గ్రామాల్లోని పర్యావరణానికి బాగా ముప్పుతెస్తుందనీ నీటిని విషపూరిత చేస్తుందనీ, ప్రజలుకు కేన్సర్ వంటి ప్రమాదమైన రోగాల బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ కాబట్టి ఈమైనింగ్ ప్రాజెక్టు కొనసాగించడం పర్యావరణానికి మంచిదికాదని సూచించింది.

దాంతో కోర్టు ఆకాంట్రాక్ట్‌ని రద్దుచేసింది. ఆమైనింగ్‌ని మూసి వేసి ఆప్రాంత రక్షణకు చర్యలు చేపట్టాలనీ, భవిష్యత్తులో కూడా జాతీయ హరిత ట్రిబ్యునల్, కోర్టులు అనుమతిలేనిదే ఈప్రాజెక్టుని చేపట్టరాదనీ సూచించింది.

ఆతీర్పుతో ఒక్కసారిగా పల్లెల్లో సంబరాలు మొదలయ్యాయి. పేపర్లన్నీ తీర్పు ప్రభుత్వానికి చెంపదెబ్బ అనీ సంపాదకీయాలు వ్రాసాయి. సందీప్‌తో చాలా ఛానళ్లు ఇంటర్వ్యూలని ప్రసారం చేసాయి.

అటువంటి సమయంలో ఒక ఘోరమైన సంఘటన ప్రమాదాన్ని కుదిపేసింది. దేశాలను అతలాకుతం చేసింది. మానవాళికి పెను సవాలు విసిరింది ఒక వైరస్... అదే కరోనా... చైనాలో పుట్టిన ఈవైరస్ అత్యంత వేగంగా విస్తరిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్యసంస్థకి చైనా మొదటిసారిగా ఈవైరస్ గురించి తెలియజేసింది.

చైనాతో సంబంధాలు ఉన్న యూరప్, అమెరికాతో పాటు ప్రపంచదేశాలన్నింటికీ ఈవైరస్ అత్యంతత్వరితంగా వ్యాపించింది.

చైనా ఊహానగరాన్ని లాక్‌డౌన్ చేసి నెలరోజుల్లో నియంత్రణలోకి తేగలిగింది. కానీ యూరప్‌దేశాలైన ఇంగ్లాండ్, స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, నెదర్‌లాండ్, ఇటలీ, టర్కీ, అమెరికా వంటి ధనికదేశల్లో ఈవ్యాధి బాగా ప్రబలింది. భారత్‌లో కూడా నెలరోజుల ఆలస్యంగా ప్రవేశించినా వేగంగా వ్యాపించడం మొదలు పెట్టడంతో భారత్ ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించింది.

నెలరోజుల్లో సుమారు 80 దేశాలు లాక్‌డౌన్ని ప్రకటించాయి. ప్రపందేశాలన్నీ ఒక్కసారిగా మూతబడ్డాయి. సుమారు 400 కోట్ల మంది ప్రజలు ఇళ్ళలోనే ఉండిపోయారు. విమానాలు, రైళ్లు, బస్సులు... ఇలా అన్నీ ఆపివేయబడ్డాయి. మాల్స్, సినిమాహాళ్లు, అన్నీ మూతబడ్డాయి.

ఈవైరస్ కరోనా జాతికి సంబంధించినది అనీ డబ్లుహెచ్ఓ ప్రకటించింది. దీనికి ప్రజలు ఒకరికొకరు తాకకుండా దూరం పాటించడమే మందనీ, దీనికి వేరే మందులేదనీ, దీనికి వాక్సిన్ కనుగొనడానికి కనీసం సంవత్సరం పడుతుందనీ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రజల స్థితిగతలు ఒక్కసారిగా మారిపోయాయి.

అసలు ఇటువంటి వైరస్‌ల చరిత్రలోకి వెళితే మానవాళిని ఇవి చాలా సార్లు మృత్యు ముఖంలోకి తీసికెళ్లాయని తెలుస్తోంది.

ప్రభుత్వ లాక్‌డౌన్ ప్రకటన వచ్చిన రోజున దీప, విహారి, మైత్రేయి అందరూ సందీప్ ఇంటికి రావడంతో వారంతా అక్కడే ఉండిపోవడం జరిగింది. ఎక్కడికీ వెళ్ళడానికిలేదు. పోలీసులు, వైద్యాధికారులు ప్రజల సేవలో నిమగ్నమయ్యారు. అయినా రోజురోజుకి కేసులు పెరగసాగాయి. యూరప్, అమెరికాలో పోలీస్తే మనదేశంలో దీని వస్తరణ కొద్దిగా తక్కువగానే ఉంది.

“ ఇటువంటి వైరస్‌తో మానవాళి ఎప్పుడైనా బాధపడిందా?” అని విహారి ఒకరోజు అడిగాడు.

అది పల్లె కాబట్టి ఉదయాన్నే వాళ్ల నలుగురు దూరదూరంగా మాస్కులు వేసుకొని బయటకు వెళ్లేవారు. అయితే అదృష్టవశాత్తు ఆజిల్లాలో ఒక్క వైరస్ కేసుకూడా బయటపడలేదు.

“ ఇదే మొదటిదికాదు విహారి... 1918లో ఇదేకరోనా వైరస్ మొదటిసారి ప్రపంచాన్ని కుదిపేసింది. సుమారు 3.90 కోట్లమందికి సోకింది. అపుడు ప్రపంచజనాభా 150 కోట్లు మాత్రమే. ఒక భారతదేశంలోనే 1.40 కోట్ల మందికి సోకిందనీ చరిత్ర చెబుతుంది. అంటే 40 శాతం మంది ఉన్న గాంధీజీకి కూడా ఈవైరస్ సోకి చాలా రోజులపాటు బాధపడినట్లు మొన్న హిందూ పత్రిక ఫోటోతో సహాప్రకటించింది. అప్పట్లో దానికి స్పానిష్‌ఫ్లూ అనీ పేరుపెట్టారు. అది స్పెయిన్‌లో పుట్టింది. అలా ఆవైరస్ ప్రపంచాన్ని మూడు సంవత్సరాలు కుదిపేసింది. ఆతరువాత 1935 ప్రాంతంలో బెబేలియన్ ప్లేగ్ అనీ ఇంకో వైరస్... కొన్ని లక్షల మందిని పొట్టన పెట్టుకుంది. అది అప్పట్లో ఎలకల ద్వారా మనుషులకు వ్యాపించందనీ కనుగొన్నారు. ఆతరువాత 1940లో కలరా.. ఇది నీటి కాలుష్యంవల్ల సోకి ఊళ్లకి ఊళ్లని స్మశానాలుగా మార్చింది. ఒకసారి అదిసోకితే ఇంక మరణమే.. ఆతరువాత మలేరియా, మశూచి, ఎయిడ్స్, స్వైన్ ఫ్లూ, ఇలా చాలా వైరస్‌లు మనమీద దాడి చేస్తునే ఉన్నాయి. ఈవైరస్‌ని చైనా వాళ్ళు తమ ప్రయోగశాలలో తయారుచేసారనీ అమెరికా ఆరోపిస్తోంది.” అని వివరంగా చెప్పాడు సందీప్..

“ ఈమహమ్మారి ఎప్పుడు తగ్గుతుంది? దీనితరువాత మనజీవితాలు ఏంకాబోతున్నాయి?మొన్నటి దాకా మన గమ్యం వేరు. ప్రతీ వాళ్లూ ఏదో సాధించాలనీ, ఒకరిపై గెలుపు సాధించాలనీ, బాగా సంపాదించి ఆస్తులు కూడ బెట్టాలనీ, కార్లు, పెద్దపెద్ద ఇళ్ళు, ఏసీలు, పొలాలు, కంపెనీలు.. ఇలాగే సాగింది. ముఖ్యంగా 1990 తరువాత మన గమ్యం మారిపోయింది. అందరూ అమెరికా, యూరప్ వలస బాటపట్టడం, బాగా డబ్బు సంపాదించడం, గ్లోబలైజేషన్ వల్ల మనదేశంలోని నైతికతకు, సంప్రదాయాలకు విలువనివ్వకపోవడం వల్ల మన భారత సమాజం ఎన్నో మార్పులకు గురైంది. మానవ సంబంధాల్లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. నైతికవిలువలు పతనం అయ్యాయి. కులాంతర, మతాంతర, దేశాంతరలు వివాహాలు ఎక్కువయ్యాయి. అలాగే విడాకులు కూడా పెరిగాయి. తన సృష్టించిన డబ్బుకే మానవుడు విలువ ఇవ్వడం మొదలుపెట్టాడు. అటువంటి ఈకరోనా వచ్చి ప్రపంచానికి, మానవాళికి ఒక ఛాలెంజ్ విసిరింది. మనుషులు జీవితాలు తారుమారయ్యాయి. జీడీపీలు తగ్గిపోయాయి. అనేక కంపెనీలు మూతపడుతున్నాయి. ఇప్పటి తరం వ్యవసాయం అంటే విముఖతం చూపేవారు. లవకుశా ఇపుడు మళ్లీ వ్యవసాయం మీద మొగ్గు చూపుతారేమో” అన్నాడు విహారి.

కొంచెం సేపు మౌనందాల్చిన తరువాత మైత్రేయి " నా ఉద్దేశ్యంలో ఇది కొన్నాళ్ళు సాగుతుంది. మనం ఇదివరకటిలా బయటకు వెళ్లే అవకాశాలు కనీసం ఒకటిరెండు సంవత్సరాలదాకా ఉండవు. ఈవైరస్‌కి వేక్సిన్ కనుగొన్‌దాకా మనం ఎడం ఎడంగా దూరంగానే ఉండాలి. రైళ్లలో, బస్సుల్లో, విమానాల్లో ప్రయాణాలు చేయ్యలేము. అలాగే చాలా కంపెనీలుఉ ఉద్యోగాలను తగ్గించివెయ్యొచ్చు. విదేశాలకు వెళ్లిన మనయువత తిరిగి మనదేశం వచ్చేయవచ్చు. ఇక్కడ కూడా ఉద్యోగాలు ఉండవు. ప్రభుత్వం జీడీపి 2 దాకా పడిపోతుందనీ చెబుతున్నారు ఆర్థికవేత్తలు.

కాబట్టి నాఉద్ధేశ్యంలో మళ్లీ యువత వ్యవసాయం మీద మొగ్గుచూపుతారు. లేకపోతే బ్రతకలేరు.. అంటే చర్విత చరణం.. వందసంవత్సరాల క్రితం ఎలాగుండేదో మళ్లీ ఇపుడు కూడా అలాగే ఉండోచ్చు. భూమి గుండ్రంగా ఉందన్న సామెత నిజం అవుతుందేమో" అంది...

దీప మౌనంగా ఉండటం చూసి సందీప్... "దీప.. నువ్వేంటి మాట్లాడటం లేదు"

" నేను ఏంజరగబోతోందో అన్నీ రోజుఆలోచిస్తున్నాను. అందరూ ఈతరం యువతని అంటున్నారు. కానీ వారిదే విధంగా యువతని అంటున్నారు. కానీ వారిదే విధంగా తప్పు? ఈకాలం తల్లితండ్రులు వాళు ్ళ పడ్డబాధలు తమ పిల్లలు పడకూడదనీ ఎక్కువ డబ్బులు ఖర్చుపెట్టి చదివించి వాళ్ల మంచి భవిష్యత్తుకి బాటలు వేస్తున్నారు. అందు కనుగుణంగానే నేటి తరం వాళ్లు ప్రవర్తిస్తున్నారు అనీ నాభావన. కాకపోతే ఇపుడు సమస్యలు రావచ్చు. ఇప్పటియువతకు సమస్యల్ని ఎదుర్కొనే అనుభవాలు తక్కువ. తల్లితండ్రులు వారికి ఏసమస్యవచ్చినా వాళ్లే పరిష్కారం దూస్తున్నారు. దాంతో వారికి ఎదుర్కొనే అవకాశాలు దొరకలేదు. బహుశా దానివల్ల వాళ్ళు ఇబ్బందిపడవచ్చు."

" నిజంగా ఈఅమెరికా జీవితం, డబ్బు సంపాదన, ఇళ్లు, అందమైన కార్లు.. వీటివల్ల ఈనాటి తల్లితండ్రులకేమిటి లాభం? అమెరికాలో వాళ్ళు అనుభవిస్తుంటే ఇక్కడ వృద్ధ తల్లితండ్రులు ఎన్నో ఇబ్బందులు, బాధలుపడుతూ బయటకు ఆనందంగా ఉన్నామనీ లోకాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. పూర్వం ఉమ్మడి కుటుంబాలున్నపుడు తల్లితండ్రులకు వాళ్ల వృద్ధాప్యంలో కొడుకులుగాని, కూతుళ్లుగాని సాయం చేసేవారు. అందుకీ వృధ్ధాప్యంలో వారికి ఏసమస్యలుండేవి కావు. కానీ ఇపుడు డబ్బు పంపిస్తున్నారమో గానీ వాళ్ల దగ్గర ఉండటంలేదు. వయసు ముదిరిన తరువాత తండ్రిని బాతురూమ్‌కి, తల్లికి వంటల్లోనూ సహాయపడితే అదీ గొప్పతనం. అపుడు ఆతల్లితండ్రులు సంతోషిస్తారు. అందుకే నేడు చాలా మంది వృద్ధ తల్లితండ్రులు ఫ్లాట్‌లను, ఇళ్లను వదలి వృద్ధాశ్రమాల్లోకి వెళ్లిపోతునారు. ఇది నేటితరం తల్లితండ్రుల స్వయం కృతాపరాధం. వీళ్లే పిలల్ని తమగొప్పకోసం అమెరికా, ఆస్ట్రేలియాలకు పంపిచివర్లో నానాబాధలు పడుతున్నారు. దానికి ఉదాహరణ మానాన్న గారు.. మాఅన్నయ్యకు లక్షలు ఖర్చుపెట్టి అమెరికా పంపించారు. దానివల్ల వాడు ఎన్నో బాధలుపడ్డాడు.. మౌనంగా తమ బాధలు భరించింది. ఏదో సందీప్‌గారి సహాయం వల్ల 'కేసు గెలిచి మళ్ళీ తన ఆస్తిని దక్కించుకున్నాడు. లేకపోతే వాడి జీవితం నాశనం అయ్యేది. " అంది సుదీర్ఘంగా మాట్లాడుతూ దీప.

ఇలా రెండు నెలల తరువాత లాక్‌డౌన్ ఎత్తివేయటం జరిగింది. కానీ ప్రభుత్వం ఎన్నో రిస్ట్రిక్షన్స్ ప్రకటించింది. 6 నెలలదాకా బస్సులు, రైళ్లు, విమానాలు పునరుద్ధించలేదు. ఇప్పటికి 80 శాతం మంది ఇళ్లలోనే ఉంటునారు.

వేలమంది అమెరికాలో ఉద్యోగాలు వదిలేసి ఇండియాకొచ్చేసారు.దేశంలో నిరుద్యోగం పెరిగింది. ప్రజలు తమ జీవన విధానంలో మార్పులు చేసుకున్నారు.

చాలా మంది యువకులు వ్యవసాయం వైపు మొగ్గుచూపారు. ప్రభుత్వం చాలా పథకాలను ఎత్తివేసింది. ప్రజలు విలాసాలను తగ్గించుకున్నారు. ఉమ్మడి కుటుంబాలు పెరిగాయి. ఒంటరిగా ఉండటాలుతగ్గేగయి. సమాజంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. దుబారా తగ్గించారు. ప్రజలు చాలా తక్కువ మందితో తక్కువ ఖర్చుతో జరుగుతున్నాయి.

రియల్ ఎస్టేట్, సినిమారంగం, విద్యారంగాలు బాగా నష్టాలు చవిచూస్తున్నాయి.

ప్రజల్లో ఒకవిధమైన నైరాశ్యం, నిర్లిప్తత చోటు చేసుకుంది. లేకపోతే వాడి జీవితం నాశనం అయ్యేది.. ” అంది సుదీర్ఘంగా మాట్లాడుతూ దీప.

ఇలా రెండు నెలల తరువాత లాక్‌డౌన్ ఎత్తివేయటం జరిగింది. కానీ ప్రభుత్వం ఎన్నో రిస్ట్రిక్షన్స్ ప్రకటించలేదు. 6 నెలలు దాకా బస్సులు, రైళ్ళు, విమానాలు పునరుద్ధించలేదు. ఇప్పటికీ 80 శాతం మంది ఇళ్లలోనే ఉంటునారు.

వేలమంది ఆమెరికాలో ఉద్యోగాలు వదిలేసి ఇండియాకొచ్చేసారు. దేశంలో నిరుద్యోగం పెరిగింది. ప్రజల తమ జీవన విధానంలో మార్పులు చేసుకున్నారు.

చాలా మంది యువకులు వ్యవసాయం వైపులు మొగ్గుచూపారు. ప్రభుత్వం చాలా పథకాలను ఎత్తివేసింది. ప్రజలు విలాసాలును తగ్గించుకున్నారు. ఉమ్మడికుటుంబాలు పెరిగాయి. ఒంటరిగా ఉండటాలు తగ్గేయి. సమాజంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. దుబారా తగ్గించారు. ప్రజలు కొత్త ప్రదేశాలకు వెళ్లడం తగ్గించారు. పెళ్ళిళ్ళు చాలా తక్కువ మందితో తక్కువ ఖర్చుతో జరుగుతున్నాయి.

ప్రజల్లో ఒక విధమైన నైరాశ్యం, నిర్లిప్తత చోటు చేసుకుంది.

నెలరోజుల తరువాత సందీప్ తన పల్లెలో ఇంటి దగ్గర తోటపని చూస్తున్నాడు. మైత్రేయి ఢిల్లీ వెళ్లి నెలరోజులకు పైనే అయింది.

విహారి వ్యవసాయం చేసుకుంటున్నాడు. కాకపోతే ఆమైనింగ్ కంపెనీ వాళ్ళు ఆఊళ్లోనే ఉండి ప్రజల్లో గొడవలు సృష్టిస్తూన్నారనీ చెప్పాడు. వాళ్ళని ఆఊరి నుంచి పంపించాలనీ విహారి ప్రయత్నాలు చేస్తున్నాడు. రెండు వారాల క్రితం అతని మీద దాడి జరిగితే తప్పించుకున్నారనీ, పోలీసు కంప్లైంట్ ఇచ్చాననీ చెప్పాడు.. దీప తన ఊరు వెళ్లిపోయింది.

ఆసమయంలో దీప నుంచి ఫోన్ వచ్చింది. తన అన్నయ్య శ్రీహర్ష వచ్చాడనీ, ఇక ఇక్కడే ఉంటాడనీ, కాబట్టి ఒకసారి రమ్మానీ అతన్ని పిలిచింది.

కానీ ఆసమయంలో పొలం నూర్పు పనులు అవుతుండడంతో వెళ్లలేకపోయాడు. వారం తరువాత దీపావాళ్లింటికి వెళ్లాడు.

శ్రీహర్షలో ఇపుడు బాగా మార్పొచ్చింది. పూర్వపుదూకుడు తగ్గింది. సందీప్‌ని చూడగానే లేచి కావలించుకున్నాడు.. ఒక్క సారిగా అతని కళ్ళు చెమర్చడం సందీప్ గమనించాడు.

" ఏం జరిగింది... అన్నీ మరిచిపో... బీహేపీ" అన్నాడు సందీప్.

" సందీప్ నీ సహాయమ్ లేకపోతే నేనీరోజు ఇండియాకి వచ్చేవాణ్ణి కాదు. నువ్వు ఏంచెప్పావో గానీ ఆరంగనాథ్ లాయర్ గారు నాకోసం ఎంతో కష్టపడ్డాడు. ఎన్నో పిటిషన్లు వేసాడు. అమెరికాలో కోర్టుల్లో కేసులు వెయ్యడం, గెలవడం చాలా కష్టం. అతను చాల ధనవంతుడు గొప్ప లాయర్‌కాబట్టి నన్ను బయటపడవేసాను. దానివల్ల నేను కేసుగెలిచి, మళ్ళీ ఆకంపెనీ నాపరమైంది. నన్ను మోసం చేసిన వాళు ళ్ళ ఇపుడు జైల్లో ఉన్నారు. కానీ నాకెందుకో అమెరికా అంటే ఎలర్జీ పుట్టింది. ఇంక అక్కడ ఉండబుద్ధికాలేదు. అందుకే నీ స్నేహితుడు ద్వారా ఆకంపెనీని అమ్మేసివచ్చేసాను. ఇక నేను ఇక్కడే ఉండి అమ్మా, నాన్నలకు సేవచేసుకుంటూ గడిపేస్తాను. ఇందుకు కారణమైన నీకు ఎలా కృతజ్ఞతలు ఎలా చెప్పాలో తెలియటంలేదు. అన్నాడు. శ్రీహర్ష.. " నేనెక్కడో చదివాను.. అందమైన పచ్చటి లోయను చూడాలంటే ఎత్తైన కొండని కష్టపడి ఎక్కాలి జీవితం కూడా అంతే.. కష్టాలు, నష్టాలు, బాధలు, ఆనందాలు వస్తూపోతుంటాయి. ఏవీ శాశ్వతంకావు. ఇక్కడే ఉంటానన్న నీనిర్ణయంచాలా గొప్పది. కొడుకుగా నీ బాధ్యత ఇపుడు మొదలవుతోంది. మీనాన్న గుర్తు అమ్మగారు చాలా అదృష్టవంతులు' అన్నాడు సందీప్..

" సందీప్ గారు! ఆరోజు మాదీప వివాహం గురించి మీరు చెప్పినపుడు నేను మీమాటని మన్నించలేదు. అందుకు క్షంతవ్యుణ్ణి.. మీగురించి మీరు మీస్నేహితులకు చేస్తున్న సహాయాలు ఇప్పుడిపుడే.. తెలుస్తున్నాయి. మీలాంటి వారు అరుదుగా ఉంటారు. కాబట్టి ఇపుడు చెబుతునాను.. కొద్దిరోజుల్లోనే దీప పెళ్లి విహారితో జరిపిస్తాను." అన్నాడు పరమేశ్వరం.

ఆ మాటలు లోపలి గదిలోంచి వింటున్న దీప కళ్ళలో నీరు..

సందీప్ లాంటి బయటకు సాదాసీదాగా కనిపిస్తారు. కానీ వాళ్ళు మంచు పల్లకిలాంటివాళ్ళు.. ఇతరులకోసం చాలా చేస్తారు. అతనే లేకపోతే ఇన్ని చిక్కులు విడేవికావు.

ఆరోజంతా సందీప్ అక్కడే ఉన్నాడు. శ్రీహర్ష, సందీప్ తమ కాలేజి కబుర్లు నెమరువేసుకున్నారు. ఏటికి వెళ్లారు. తరువాత పొలానికి వెళ్లారు. చాలా రోజులు తరువాత సందీప్‌కి తృప్తిగా అనిపించింది. తను న్యాయవాది వృత్తిని ఎంచుకున్నపుడు ఎన్నో ఆలోచనలు.. కానీ ఇపుడు తను తీసుకున్న నిర్ణయం సహేతుకమ్‌ననిపిస్తోంది. న్యాయవాది వృత్తి అనేది చాలా గొప్పది. డబ్బు సంపాదన కాదు.తోటి వాళ్ళకు సహాయం చేసే అవకాశాలు ఇందులో ఎక్కువ ఆమర్నాడు తన ఊరు బయలుదేరి వచ్చేసాడు.

వారంరోజుల తరువాత మైత్రేయి ఫోన్.. ఢిల్లీ వాళ్లమ్మ గారికి తరచు ఆరోగ్యం బాగుండటంలేదనీ, ఢిల్లీ వాతావరణం ఆమెకునప్పటం లేదనీ, అందుకే ఢిల్లీని వదలి ఇంకెక్కడికైనా వెళ్లిపోదామనీ అనుకుంటున్నాను. అనీ చెప్పింది. “ మరి ఉద్యోగం” అన్నాడు సందీప్.

“ ఈ కరోనాతో ఇంకేం ఉద్యోగాలు చేస్తాము సందీప్.. ఎన్నో నిషేదాలు.. ఎక్కడికీ వెళ్లలేము. అందుకనీ ఏపల్లెటూర్లోనైనా ఉండాలని ఉంది. మానాన్నగారి ఊరు వెళదామంటే అక్కడ నాకు తెలిసిన వారెవ్వరరూలేరు. ఈసమయంలో అమ్మని ఏదైనా వృద్ధాశ్రమంలో చేర్పిస్తే తప్పనేను ఉద్యోగం చెయ్యలేదు. నేను బతికుండగా ఆమెని ఒంటరిగా వదలివెయ్యటం నాకిష్టంలేదు..” అనీ చెప్పింది.

“ ఓ పనిచెయ్యి. మాఊళ్లోనేమా వీధి చివర్లో మాకు ఇంకో ఇల్లు ఉంది. ప్రస్తుతం అది ఖాళీ. అక్కడ మొక్కలు, చెట్లు పెంచుతుంటాను. ఒకపుడు మా మేనత్త అందులో ఉండేది. ఇపుడావిడ కొడుకు దగ్గరకు వెళ్లిపోయింది. అందులో నువ్వు మీ అమ్మఉండండి. ప్రశాంతమైన జీవనానికి, మాఊరు చాలా బాగుంటుంది. చూసావుకదా?

“ మీ ఊళ్లో వచ్చి ఉంటే అందరూ ఏమనకుంటారు చెప్పు... అయినా మీ ఊళ్ళో నేనేమి చెయ్యాలి... అమ్మకైతే బాగుంటుంది. పల్లెటూరు కాబట్టి కాలక్షేపం అవచ్చు. దాని ఆరోగ్యం కూడా కుదుటపడోచ్చు.” అంది మైత్రేయి.

“ కరోనాతో మన జీవన విధానంలోనే మార్పులొచ్చాయి. రాను రాను మనం బయటకెళ్ళి ఉద్యోగాలు చేసే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అలావెళ్ళడం కూడా కొన్నాళ్ళ దాకామంచిది కాదు. ఒక సంవత్సరం లోపు ఆవాక్సిన్ కనుక్కొంటే అపుడు ఈవైరస్ పూర్తిగా నిర్మూలించబడి పరిస్థితులు చక్కబడోచ్చు. ఏదైనా కొన్ని సంవత్సరాలు తక్కువ జనాభా ఉన్న పల్లెలే మంచివి... మీరింకేం ఆలోచించకుండా ఎల్లుండాదివారం బయలుదేరి వచ్చేయండి. నేను స్టేషన్కి వస్తాను.” అన్నాడు.

అనుకున్నట్లు గానే ఆమె, వాళ్ళమ్మగారు కలిసి రైల్లో వచ్చారు. సందీప్ స్టేషన్కి వెళ్ళి వాళ్ళను ఊళ్ళోకి తీసుకొచ్చి తిన్నగా తన ఇంటికి తీసికెళ్లి వివరాలను వాళ్ళమ్మకి చెప్పాడు. వాళ్ళమ్మ కూడా సంతోషించింది. అమధ్యాహ్నం భోజనాలు తరువాత వాళ్లని సామానులతో సహా ఆఇంట్లోదించి వచ్చాడు. ఆతరువాత తన ఇంట్లో వస్తువుల్ని, సామాన్లను సందీప్ తీసికెళ్లి యిచ్చాడు.

సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి ఇంటి రూపురేఖలు మారిపోయాయి. ఇల్లు చాలా నీట్గా సర్దింది మైత్రేయి. ఇంటి పెరట్లో బోలెడు పాదులు, పూలమొక్కలు, చెట్లు, మంచినీటికి బోరువెల్, బాత్రూమ్స్తో చాలా విశాలంగా ఉంది ఇల్లు...

“ ఎలా ఉంది ఇల్లు” అన్నాడు.

“ పర్లశాలలో ఉంది. నాకు నచ్చింది. మా అమ్మకైతే ఇంకా నచ్చింది. ఆమె ఆరోగ్యం ఈవాతావరణానికి

కుదుట పడుతుందనీ అనిపిస్తోంది. నాకు కొన్నాళ్లపాటు మొక్కలతో టైంపాస్.. కానీ మీరు మాఇంటికి ఇలా అస్తస్తమానం వస్తే ఊళ్ళో ఏమనుకుంటారు. మీరే కావాలని తెచ్చిపెట్టారనుకుంటారేమో.. ఇది పల్లె కదా... అందుకే నేనే ఏదో పని చేసుకుంటే ఆసమస్యరాదు" అంది...

"మైత్రేయి గారూ.. రెండేళ్ళ నుంచీ మనపరిచయం.. మనం చదువుకున్నవాళ్ళు.. తప్పుచేస్తే భయపడాలి. లేనపుడు వచ్చేవన్నీ తాత్కాలికం.. అవన్నీ ఆలోచిస్తే మనం ముందు కెళ్ళలేము.. ఓపని చెయ్యండి. మీకెలాడూ సంగీతం, చిత్రలేఖనం బాగా వచ్చుకాబట్టి ఈ ఊరి ఆడపిల్లలకు నేర్పండి. మీరు చెబుతానంటే చాలా మంది పిల్లలు వస్తారు. అలాగే సాయంత్రం పూట ట్యూషన్లు చెప్పండి. ఇక నాకంపెనీలో ఉద్యోగం ఎలాగు ఉంది. ఇంట్లో ఉంటూ ఆపనులు కూడా చెయ్యండి. మీకు ఆదాయం, టైంపాస్.. అదీకాక మీస్నేహితురాలు వరూధినిలాగా మీకు కూడా సంగీతం నేర్పుతున్నానన్ సంతృప్తి... ఏమంటారు. ఆలోచించండి. అలా అయితే రేపట్నుంచే పిల్లలు వస్తారు" అన్నాడు.

ఆమె మాట్లాడకుండా నేమౌనం దాల్చింద్ది.

" ఈరాత్రి నన్ను ఆలోచించుకోనివ్వండి. రేపు చెబుతాను"

" అలాగే.. ఇపుడేం తొందరలేదు. మీకు వీణ కూడా వచ్చుకదా?

" ఆవచ్చు.. అపుడు నేనూ, ఇద్దరం కలిసి నేర్చుకున్నాము. అపుడు సంగీతం అంటే చెప్పలేనంత ఇష్టం. మీరుచెప్పింది కూడా నిజమే.. విద్యని పదిమందికి పంచాలి."

" స్వదేశీ పూజ్యతేరాజా విద్వాన్ సర్వత్రపూజ్యులే అన్నారు". అన్నాడు సందీప్ నవ్వుతూ..

ఆమర్నాడు దయాన్నే సందీప్ మార్నింగ్‌వాక్ కోసం ఏటివైపు వెళ్తున్నాడు. దార్లో మైత్రేయి ఇంటిముందు నీళ్ళు కల్లాపిజల్లిముగ్గులు పెడుతూ కనిపించింది.

" మీకు ముగ్గులు వెయ్యడం కూడా వచ్చా" అన్నాడు..

" అప్పటికీ రథంముగ్గు పూర్తిచేసి ఆమెనిలబడింది.

ముఖం నిండా చెమట.. ముగ్గులో కళ ఉట్టిపడుతున్నట్లు అందంగా వుంది.

" ఇంత తెల్లవారి లేచి ఈముగ్గుల్ని వేస్తున్నారా?"

" నాకు తెల్లవారిలేవడం చాలా ఇష్టం.. ముఖ్యంగా ప్రత్యూషపు వేళంటే చాలా ఇష్టం. సిందూరంలాంటి తూర్పుదిక్కిష్టం.. లేత బాలభానుడి కిరణాలంటే ఇష్టం. " ప్రాగ్దిశ వీణియపైన దినకరమయూఖ తంత్రులపైన" సంగీతాన్ని ఆలాపించడం ఇష్టం.." అంది కవితాత్మకంగా...

" అబ్బో... మీకు కూడా కవిత్వం బాగా వచ్చునే.... నిజంగా అపల్లె అందాలు వర్ణించలేము.. ఆరణగొడధ్వనులు మొబైల్ ఫోన్స్, లేప్‌టాప్ చప్పుళ్ళు, స్కూటీల తొందరలు... అంతావడావుడి ప్రపంచం.. అక్కడ నుంచి ఈనిశ్శబ్దపు లోయకి.... " అంది మైత్రేయి....

ఆమర్నాటి నుండి పిల్లలకు సంగీతం, వీణ నేర్పటం మొదలు పెట్టింది మైత్రేయి. సుమారు పాతిక మంది పిల్లలు వస్తున్నారు. ఉదయం ఆరునుంచి తొమ్మిది. వాళ్ళందిర్నీ దూరదూరంగా కూర్చోబెట్టటం,

వాళ్ళకి జాగ్రత్తలు చెప్పి సంగీతాన్ని నేర్పడం మొదలుపెట్టింది. అలాగే సాయంత్రాలపూట 6 నుంచి పదవతరగతి వాళ్లకి ట్యూషన్లు చెబుతోంది. ఇపుడు చాలామంది పిల్లలు స్కూళ్ళకు వెళ్ళటం లేదు. ప్రభుత్వం కూడా వచ్చే విద్యాసంవత్సరం దాకా స్కూళ్లకు శెలవులు ప్రకటించడంతో చాలమంది ఇలా ట్యూషన్ల వైపు మొగ్గు చూపడంతో మైత్రేయిలాంటి డిమాండ్ బాగా పెరిగింది.

కాలచక్రం తన భ్రమణాన్ని కొనసాగిస్తోంది. రానురాను మైత్రేయి తల్లి ఆరోగ్యం మెరుగుపడసాగింది. మైత్రేయికి కాలం త్వరత్వరగా గడిచిపోతోంది. ఆఊరు, ఆఇల్లు, అక్కడి ప్రశ్నలు ఆమెకు ఎంతో దగ్గరైపోయారు.

సందీప్ వాళ్లింటికి ఆమె అపుడపుడు వస్తూ ఉంటుంది. సందీప్ మాత్రం ఆమె ఇంటికి వెళ్ళటంలేదు. పల్లె కాబట్టి అతనికి తన హద్దులు తెలుసు.. ఎవరికీ అవకాశం ఇచ్చేరకం కాదు అతను.

ఒక నెలరోజులతరువాత విహారి, దీప సందీప్ దగ్గరికి వచ్చారు. మైత్రేయి ఈఊరులో ఉంటోందనీ దీప చాలా ఆనందపడింది.

ఇద్దరూ తమ వివాహం ముహూర్తం కుదిరిందనీ, పెండ్లి శుభలేఖలిచ్చారు. వారంరోజుల ముందే వివాహానికి రమ్మన్నారు. పెండ్లి దీప ఇంటి దగ్గరే జరుగుతుంది. విందు విహారి ఊళ్ళో...

ఆశుభలేఖల్ని చూసి సందీప్, మైత్రేయి చాలా సంతోషించారు. ఆమర్నాడే వాళ్ళు వెళ్లిపోయారు. ఇది జరిగిన రెండు రోజుల తరువాత విహారి ఫోన్ చేసి ఒక ఘోరంజరిగిందనీ, వెంటనే రమ్మనమనీ ఫోన్ చేసాడు.

సందీప్ తన జీపులో బయలుదేరాడు. దీప జరిగిన విషయాలు చెప్పంది.

బాక్సైట్ మైనింగ్ కేసులో ఓడిపోయినందుకు ఆ కంపెనీ డైరక్టర్ సాంబశివరావు విహారి మీద కక్ష గట్టాడనీ, అతను ప్రస్తుతం బెయిల్‌మీద వచ్చి ఆఊళ్ళోనే ఉన్నాడనీ, కొందరు వ్యతిరేకవ్యక్తులతో చేతులు కలిపి విహారిని చంపేందుకు కుట్రలుపన్నుతున్నాడనీ, ఇప్పటికి రెండుసార్లు అటువంటి ప్రయత్నాలు జరిగాయనీ వివరాలు చెప్పింది దీప....

రెండు రోజులు క్రితం విహారి స్నేహితుడి భార్యను జీపులో తీసికెళ్ళిపోయి మానభంగం చేయబోతుంటే విహారి వెళ్లి అడ్డుకున్నడనీ, ఆగొడవలో విహారి పిస్టల్‌తో ఒకవ్యక్తిని చంపివేసాడనీ, ప్రస్తుతం విహారి పోలీసుస్టేషన్లో లాకప్పులో ఉన్నట్లు చెప్పింది దీప....

ఆమర్నాడు దీపతో కలిసి సందీప్ పోలీసుస్టేషన్లో ఉన్న విహారిని కలిసాడు. “ఏం జరిగింది”? అని అడిగాడు. విహారి గెడ్డంతో నీరసంగా కనిపించాడు.

మొన్న మారైతురాజయ్య భార్య సీత పొలం నుంచి వస్తుండగా ఆకంపెనీ డైరక్టర్ కొడుకు సుధాకర్ ఆమెని బలవంతంగా కంపెనీలోకి తీసికెళ్లిపోతున్నట్లు రాజయ్య వచ్చి చెప్పడంతో నేను నాపిస్టల్ తీసుకొని మోటారు సైకిల్‌మీద అక్కడికి వెళ్లాను.

రెండేళ్ళ క్రితం నేను లైసెన్స్‌డ్ పిస్టల్‌లో కొన్న విషయం నీకు తెలుసుకదా... నేను అక్కడికి వెళ్ళే సరికి ఆమెని మానభంగం చెయ్యబోతున్నాడు సుధాకర్. నిజానికి వాడు నేనువస్తాననే సీతని ఎత్తుకెళ్లాడు.

నేను ఆమెని వదిలేయమనీ ఎంతచెప్పినా విన్నాడుకాదు. చివరకు పిస్టల్ తీసి వాడిమీద గురిపెట్టి ఆమెనివదిలి వెయ్యమనీ చెప్పినావాడు వినలేదు. ఈలోగా పిస్టల్ పేలినశబ్ధం.. వాడు రక్తంకక్కుకుంటూ నేలకొరిగిపోయాడు. నిజానికి నేనువాడిని భయపెట్టానే కానీ పిస్టల్‌ని పేల్చలేదు." అదీ జరిగింది అనిచెప్పాడు విహారి. " నువ్వు పిస్టల్‌ని పేల్చకుండా అదెలా పేలింది. వాడెలా చనిపోయాడు.. ఆశ్చర్యంగా ఉందే.. పొరపాటుని పేల్చావే మోచూసుకున్నావా?"

" చూసుకున్నాను. నాపిస్టల్లో గుళ్ళు అన్ని ఉన్నాయి. అయినా పోలీసులు వచ్చి నన్ను అరెస్ట్ చేసి లాకప్పులో పెట్టారు. నేను పేల్చలేదని చెప్పినా వాళ్ళు నాపిస్టల్ని సీజ్ చేసి వాడి బాడీని పోస్ట్‌మార్టెమ్‌కి పంపారు."

" మరి ఎవరి పిస్లల్ పేలింది? ఏం జరిగింది"

" నేను వెంటనే గమనించాను.. నేను గురిపెట్టిన సమయంలోనే ఎవరో నావెనకనుంచి వచ్చి కాల్చేసి పారిపోయాడు. నేను ఆశబ్ధంరాగానే వెంటనే వెనక్కి తిరిగి వాడిని వెంబడించాను కానీ వాడు పారిపోయాడు.. కానీ పోలీసులునమ్మటం లేదు."

" నేను పరుగుపరుగున వెళ్ళి వాడిని వెంబడించాను. కొందిదూరం తరువాత వాడు నాచేతికి చిక్కాడు. ఇద్దరికీ పెద్దపెనుగులాట జరిగింది. అప్పటికీ నీతోవచ్చిన మనరైతులు ఇద్దరు పరుగున వస్తుండడంలో నన్ను తోసేసి పారిపోయాడు. ఆసమయంలో వాడి మెడలోనున్న గొలుసుని పట్టుకోబోతే అది తెగిపోవడంతో నన్నుతో సేసిపారిపోయాడు."

" మరి ఆగొలుసు ఏది? అది దొరికితే వీడిని గుర్తించవచ్చు" అన్నాడు సందీప్...

ఆగొలుసు అక్కడే పడిపోయింది. వెతికితే బహుశా దొరకవచ్చు" అన్నాడు విహారి.

" ఇప్పుడదే కీలకం" సర్లే.... మీ వాళ్ళకి ఎవరికైనా చెప్పి దాన్ని వెతికించి ఇక్కడికి తెప్పించే ఏర్పాట్లు చెయ్యి.. రేపు నేను పోలీసులతో మాట్లాడి నిన్ను బయటకు తీసుకువచ్చి ఏర్పాట్లు చూస్తాను." అన్నాడు.

ఆమర్నాడు ఉదయం పదిగంటలకు పక్క ఊరి పోలీసుస్టేషన్‌కి వెళ్లాడు సందీప్.. అక్కడే విహారి లాకప్పులో ఉంచారు. ఈలోగా అదృష్టవశాత్తు గొలుసు దొరకడంతో దాని తీసుకువచ్చాడు. పకీరు అనే రైతు. అది ఒక ఇత్తడిలాకెట్.. దాని చైన్ తెగిపోయి ఉంది. ఆలాకెట్‌లో సాయి బాబా బొమ్మఉంది. దానిమీద ఏవిధమైన పేరుగానీ, ఆనవాళ్ళు గానీ దొరకలేదు. అది ఒక చక్రం లాగ ఉంది.

మరో అరగంటలో ఎస్సై వచ్చాడుస్టేషన్‌కి అతను పేరు ప్రతాప్..

సందీప్ అతన్ని పరిచయం చేసుకొనీ విహారి గురించి చెప్పాడు. కోర్టు చెప్పినా సరే మైనింగ్ కంపెనీ ఆఊరుని వదలకుండా ఊళ్ళో చాలా అల్లర్లు సృష్టిస్తున్నారనీ, వాళ్ళే ఆఅమ్మాయిని మానభంగంచే చూస్తునట్లు నమ్మించి విహారిని అక్కడికి రప్పించి ఇంకొకరి చేత ఈ హత్యను చేయించారు. అసలు మీరు విహారిని ఎలా అరెస్ట్ చేసారు? అతని పిస్టల్ అసలు పేలలేదు. మీరు గమనించారా? అసలు ఆచనిపోయిన సుధాకర్ శరీరంలో దిగబడిన బుల్లెట్‌ని పరిశీలిస్తే తెలుస్తుంది కదా అది ఏపిస్టల్‌దో.. అవన్ని పరిశీలించకుండా

ఎల అరెస్ట్ చేసారు ఇన్‌స్పెక్టర్" అని అడిగాడు. అదీగాక మీరు 24 గంటల కన్నా ఎవర్నీలాకప్ ఉంచకూడాదు. కోర్టుకి అప్పచెప్పాలి. దీన్ని బట్టి మీమీద ఒత్తిడి ఉన్నట్లుంది" అన్నాడు సందీప్.

దీనికి ప్రతాప్ మాట్లాడుతూ " అదే మీలేదు.. విహారి సీన్ ఆఫ్ అఫెన్స్‌లో పిస్టల్‌తో ఉండటంతో అరెస్ట్ చేసామనీ, పోస్ట్‌మార్టెమ్ రిపోర్ట్‌వస్తే ఆగుండు ఏపిస్టల్లోంచి వచ్చిందో తెలిస్తే కేసు ఒకొలిక్కి వస్తుందనీ చెప్పాడు..

వెంటనే తను సీతారాంపురం వెళ్లాడు. దార్లో ఆఊరిరైతు సన్యాసి జీపు ఆపోడు. జీపు ఆపగానే అతను పరుగున జీపు దగ్గర" బాబు! దార్లో బ్రిడ్జి దగ్గర మోటారుసైకిల్ పడిపోయిఉంది. దానిమీదే విహారి బాబుని చంపడానికి ఆడెవడో వచ్చి ఉంటాడు." అనీ చెప్పడంతో జీపుని అటువైపు తిప్పాడు.

మోటారు సైకిల్ ఆకల్వర్ట్‌కి కొట్టుకోవడంతో బాగా దెబ్బతిన్నట్లున్నాది. దాని నెంబర్ నోట్ చేసుకోనీ మొబైల్లో ఫోటోతీసాడు.

ఆసాయంత్రానికి ఆమోటార్ సైకిల్ ఎవరిదో తెలిసింది. అది పక్క ఊరు వలసకి చెందిన రమణ అనే రైతుది. వాడు మైనింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడు.

ఆసాయంత్రం వలసకి బయలుదేరాడు సన్యాసితో...

వలసలో వాడింటికి చేరుకునేసరికి ఇంట్లో ఒక ముసలి అవ్వతప్ప ఎవరూలేరు. సన్యాసి వెళ్ళి ఆమెని అడిగితే రాత్రి దెబ్బలు తగిలాయనీ, హస్పటల్లో ఉన్నాడనీ చెప్పింది. సందీప్ వరండాలో తిరుగుతున్నపుడు ఒకఫోటో కనిపించింది. అందులో ముగ్గురు వ్యక్తులున్నారు. అందులో మధ్య వ్యక్తిమెడలో లాకెట్.. విహారి ఇచ్చినలాకెట్ లాగే ఉంది. తనజేబులో ఉన్న ఆలాకెట్‌ని చూసాడు. అదే ఎర్ర రంగు... చక్రంలా ఉంది. సాయిబాబా బొమ్మ... అంటే వీడేన్ననమాట పిస్టల్‌ని పేల్చిచంపింది.

ఇపుడు కేసు క్లియరైంది.

సాయంత్రం ఇదవవుతుండగా పక్క ఊరి పోలీసుస్టేషన్‌కి వెళ్లాడుసందీప్...

యస్సై మహేష్... అతనితో ఈకేసువివరాలు చెప్పాడు. ఆధారాలు ఇచ్చాడు. ఒక అరగంటలో అతను బయలుదేరాడు. హస్పటల్‌కి వెళ్లారు. డాక్టర్‌తో అతను మాట్లాడాడు.

డాక్టర్ మనోహర్ వివరాలన్నీ చెప్పాడు.

నిన్నరాత్రి మోటారు బైక్ ఎక్సిడెంట్‌లో బాగా దెబ్బలు తగిలితే ఎవరో తీసుకొచ్చారనీ, వైద్యం చేస్తున్నాననీ చెప్పాడు. మర్నాడు డిశ్చార్జి చేస్తానని చెప్పాడు. మహేష్ డాక్టర్‌తో వాడిగురించి చెప్పి తనువచ్చే వరకు డిశ్చార్జి చెయ్యొద్దనీ చెప్పాడు.

ఆమర్నాడు వాడిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇంటరాగేషన్లో వాడు నిజాలు చెప్పేడు. సుధాకర్ దగ్గర తను పనిచేస్తూన్నారనీ విహారి బాబుని వెనుకనుంచి వచ్చిచంపమనీ తనపిస్తోలుని కూడా ఇచ్చాడనీ, దాన్ని తను పొలంలో దాచేననీ, షూట్ చెయ్యడం సరిగ్గారాక పొరపాటున అది సుధాకర్‌కి తగిలిందనీ,

పేల్చిన వెంటనే తను పారిపోతుంటే విహరి బాబు తనని వెంటపెట్టాడనీ ఆపెనుగులాటలో లాకెట్ తెగిపోయిందనీ, ఆభయంలో వెళ్తున్నపుడు మోటారుసైకిల్ బ్రిడ్జికి కొట్టుకొని పడిపోయాననీ చెప్పాడు. డాక్టర్ ముందు అతని వాఙ్మూలాన్ని రికార్డ్ చేసాడు. ఎస్సై మహేష్.

ఆతరువాత పోలీసులు ఆహత్యలో ముద్దాయిగా రమణని చేర్చుతూ కేసుని ఫైల్ చేసారు. విహారిని వదిలిపెట్టేశారు.

మైనింగ్ కంపెనీ ఆఊళ్లో ఉండి అనేక ఆకృత్యాలు చేస్తున్నారనీ చుట్టుప్రక్కల ఊళ్ళవాళ్ళు వచ్చి పెద్దగొడవ చెయ్యడంతో ఎమ్మేల్యే రంగనాథం వచ్చి వాళ్ళను ఖాళీ చేయించేసాడు.

ఇపుడు ఆగ్రామం ప్రశాంతంగా ఉంది.

విహారి సందీప్‌కి కృతజ్ఞతలు చెప్పాడు. మళ్ళీవారమే వాళ్ళ పెళ్ళి కరోనావల్ల చాలా సింపుల్‌గా జరిగింది.

వాళ్ళ తల్లితండ్రులు, మైత్రేయి, సందీప్.. మరికొద్దిమంది.

వధూవరులను ఆశీర్వదించి ఇంటికి వచ్చేసాడు సందీప్..

-- 13 --

ఉపసంహారం :

ప్రత్యూషపు వేళ ! తూరుపు దిక్కు సిందూరవర్ణంలా రాగరంజితం అవుతోంది.

సందీప్ ఏటివైపు అడుగులు వేస్తున్నాడు.. ఏరు అమాయకంగా, నంగనాబిలా పారుతోంది. శివాలయంకి ఎదురుగా ఏరు.. అక్కడ ఉన్న బండరాళ్ళ మీద పారుతూ గలగలమని శబ్ధం చేస్తూనాది.. అది జల తరంగిణిలా వినిపిస్తోంది.

కార్తీకం కావడంతో ఎక్కడో వదలిన కార్తీక దీపాలు ఆకాశంలో చుక్కల్లా మెల్లమెల్లగా వస్తున్నాయి.

" ఎన్ని సరదాల అగరువత్తులు వెలిగించుకున్నాను. ఎంతకాంక్షా శ్రీ గంధమ్మ మైనలది కొన్నాను".

తిలక్ గేయం ఆప్రభాతసమయంలో గుర్తుకువస్తోంది.

దూరంగా శివాలయంలోంచి గుడిగంటల ధ్వని లయబద్ధంగా వినిపిస్తోంది. శ్వేతవర్ణపు గుడి శిఖరంమీద తెల్లటి పావురాలు ఎగురుతూ శాంతి సందేశం వినిపిస్తూన్నాయి.

దూరంగా రైతు తనహలంతా పొలాన్ని దున్నలనీ సాగిపోతున్న దృశ్యం కనిపిస్తోంది.

ఏటి గట్టు దాటి గుడిలోకి ప్రవేశించాడు. గుడిలోంచి అలలు అలలుగా మంద్రంగా త్యాగరాజ కీర్తన వినిపిస్తోంది.

" జగదానంద కారకాజయజానకీ" వీనులకు విందు కలిగిస్తూ ఆప్రభాతానికి ఒక పవిత్రతని ఆపాదిస్తోంది.

గుడిలో ప్రవేశించాడు.. మైత్రేయి గుడి ప్రాంగణంలో ఆకుపచ్చని పట్టుచీరలో ధగధగ మెరిసిపోతోంది. స్నానం చెయ్యడంవల్ల పొడవైన నల్లటికురులు ఒక నల్లటి మేఘంలా కనిపిస్తోంది.

ఆసమయంలో ఆమె దేవాలయ ప్రాంగణంలో అప్సరసలో వెలిగిపోతోంది.

ఆప్రాంగణంలో ఓపదిహేను నుంచి ఇరవై మంది ఆడపిల్లలు సంగీతసాధన చేస్తూ ఒకే కీర్తనని బృందగానం చేస్తున్నారు.

సందీప్‌ని చూడగానే పరుగునవచ్చింది మైత్రేయి.

" మైత్రేయి! మీరేంటి ఈ సమయంలో ఇక్కడ?

" సందీప్ గారూ ! వీళ్ళు నాదగ్గర సంగీతాన్ని నేర్చుకుంటూ కీర్తనలస్థాయికి అతిత్వరగా చేరుకోవడం ఆశ్చర్యంగా ఉంది. అందుకే అనట రాజుడి ప్రాంగణంలో కీర్తనలు పాడించాలనిపించింది. అందుకే ఇక్కడున్నాను" అంది...

ఆసమయంలో ఆమె సందీప్‌కి ఒక స్వరదేవతలా కనిపించింది.

" మీరు నిజంగా వాగ్దేవిలా కనిపిస్తున్నారు..

" వరవీణగా మృదుపాణి

వనరు హలోచనురాణి" గుర్తుకువస్తోంది మిమ్మల్ని చూస్తూ ఉంటే..

" ఇదంతా మీ చలవే.. లేకపోతే ఎక్కడో ఢిల్లీలో పెరిగిననా నాకు మళ్లీ ఇంతమంచి పనిచేసే అవకాశం మీవల్లే వచ్చింది. వరదలో కొట్టుకుపోతున్న నన్ను మళ్ళీ ఒడ్డుకు చేర్చారు. ఆదేవదేవుడికి స్వరార్చన చేసే అవకాశం కల్పించారు" అంది చెమర్చిన కళ్ళనుతుడుచుకుంటూ..

ఇందులో నాదేముంది మైత్రేయిగారు ! నిమిత్తమాత్రుణ్ణి. సంగీతానికి మూలం సామవేదం.. అది అందరికీ పట్టుబడదు.

" త్రివర్గ ఫలదాస్సర్వేదాన యజ్ఞ జపాదయా: ఏకం సంగీత విజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదమ్"

అయినా ఎప్పుడో చిన్నపుడు నేర్చుకున్న సంగీతాన్ని 20 సంవత్సరాల తరువాత కూడా మరిచిపోకుండా అవాగ్దేవికి నైవేద్యం చెయ్యడం మీగొప్పతనమే.. కొందరు ఆరంభిస్తారు. కానీ ముగింపు ఇవ్వలేదు. భర్తృహరి చెప్పినట్లు

" ఆరంభించరు నీచమానవుడు విఘ్నాయాససంత్రస్తులై ఆరంభించి పరిత్య జీవింతురు మధ్యములే విఘ్నధీశులై" ధీరులు ఒక్కరే పూర్తిచేస్తారని చెప్పాడు.

" సర్లేండి ... పదండి దర్శనం చేసుకుందాం.. అంటూ గుడి గర్భగుడి దగ్గరకు వెళ్లారు.. పూజారి హారతి వెలిగించి మంత్రోచ్చారణ చేస్తూ తీర్థం ఇచ్చాడు.

ఆహారతి వెలుగులో నిటలాక్షుడు వెలిగిపోతున్నాడు. " వాగర్థావివసంపృక్తౌ వాగర్థ ప్రతి పత్తయేత్ జగతే పితరే వందే పార్వతీపరమేశ్వరం" అని చదువుతూ తీర్థం అందుకున్నాడు సందీప్...

ఆతరువాత ఇద్దరూ బయటకొచ్చారు.

" చాలారోజులైంది మీరు మాఇంటికి కొచ్చి... రావడమే మానేసారు. ఊళ్ళోవారు ఏమనుకుంటారోనని భయమా?" అని అడిగింది మైత్రేయి...

" అదేంలేదు మైత్రేయి.. మీరు స్వరయజ్ఞం చేస్తున్నారు.. మిమ్మల్ని డిస్ట్రబ్ చెయ్యడం ఎందుకనీ మానివేసారు. ఈలోగా కొత్తకేసులు, వ్యవసాయం పనులు.. రావడంకుదులేదు." అంతే..

" మరి నన్ను ఈఊరు వచ్చే ముందు నాబాగోగులన్నీ దగ్గరుండీ చూస్తామన్నీ, పూర్తి బాధ్యతవహిస్తామనీ చెప్పారు. అలా చెప్పి నాగురించి పట్టించుకోకపోవడం న్యాయవాదికి అపప్రధకాదా? అంది నవ్వుతూ

" ఈ శ్రీరామనవమి ఉత్సవాలు బాగా చెయ్యాలనీ సంకల్పించాము.. దానికి మీసహాయ సహకారాలు కావాలి. మూడు రోజులు పాటు జరుగుతాయి. ఆమూడు రోజులు మీ సంగీతకార్యక్రమాలు ఉండాలి. ఒకరోజు మీరు కీర్తనలు పాడాలి. అవసరం అయితే మీస్నేహితురాలు వరూధిని పిలవండి... అన్నాడు.

" చాలా సంతోషం... దేశానికి, ప్రపంచానికి ఒక పెద్ద సవాల్ ఎదరైంది. ఇపుడిపుడే అదికుదుట పడుతోంది. ఆమహేశ్వరుడికి ఈదేశాన్ని, ప్రపంచాన్ని, మనఊరుని రక్షించమనీ వేడుకుందాం."

" మైత్రేయి గారు ! జీవితంలో భవిష్యత్ ఆలోచనలేమిటి? ఏంచెయ్యాబోతున్నారు? ఎన్నాళ్ళలా ఒంటరిగా ఉంటారు? అవేమి ఆలోచించటం లేదా?"

" అవన్నీ ఆలోచించే స్థితిలోలేను. కాననుకున్న వేమి జరగలేదు. కోరికలు దు:ఖాలకు మూలం అలన్నాడు బుద్ధుడు.. అందుకే పెద్దగా ఆలోచించకుండా కాలం గడిపేస్తున్నాడు.

" అవుననుకోండి. వంటరిగా మనం ఎక్కువ కాలం ఉండలేము.. జీవితంలో అన్ని వింతలు జరుగుతుంటాయి అనటానికి మన పరిచయమేతార్కాణం. ఆరోజు నేను ఢిల్లీకి అనుకోకుండా వచ్చేసాను. నాస్నేహితుడురావలసించి చివరిక్షణంలో అతనికి సమస్య రావడంతో నన్ను పంపారు. లేకపోతే అతనికి సమస్య మంచి వ్యక్తితో స్నేహంచేసే అవకాశం కోల్పోయేవాడిని. ఇప్పటికీ ఆరోజులు తల్చుకుంటుంటే ఆశ్చర్యంవేస్తుంది. కొత్తవాడినైనా నాతో మూడు రోజులుండి ఢిల్లీ తాజ్‌మహల్ అన్ని చూపించారు. చాలామంది ఆడపిల్లలైతే కొత్త వాళ్ళని నమ్మారు. మీకు నాలో అటువంటి వికనపించలేదా?" అనీ అడిగాడు సందీప్..

" అదెలా జరిగిందో నాకేతెలియదు.. అప్పటి దాకా నాకిద్దరితోనూ పరిచయం లేదు.. కానీ మీలో ఒక స్నేహితుడిని చూసాను. మీ ముక్కు సూటితనం, మాట్లాడేవిధానం, ప్రవర్తన ఇవన్నీ నాకు నచ్చాయి.."

" మైత్రేయి.. జీవితం మొన్నటి దాకా చాలా ఆశాజనకంగా గడిచింది. మనం మనకోసమే కాకుండా స్నేహితులు, చుట్టాలు అందరికోసం బ్రతికాము. కానీ మధ్యలో కొంతనిరాశ. ఇకముందు ఈర్లిప్తత నుంచి బయటపడాలి... ఆశలేకపోతే మనం ముందు కెళ్లలేదు. జీవితానికి తోడు కూడా అవసరం.. కాబట్టి మీకిష్టమైతే చెప్పండి. మనం కలిసి సాగుదాం.. నేను ఈమాట చాలా రోజులు నుంచి అడుగుదాం అనీ అనుకుంటున్నా ఎందుకో నానోరుదాటి ఆమాట రాలేకపోయింది. మిమ్మల్ని చూసిన మర్నాటి నుంచి మాఅమ్మ నన్ను మిమ్మల్ని కోడలిగా చేసుకుంటాననీ, ఆవిషయాన్ని నిన్ను అడుగుతాననీ చెబితే నేను కాదన్నాను. నీమనస్సులో ఏముందో మళ్లీ కాదంటే జీవితాంతం బాధపడాలనీ ఆలోచించి ఆమాటెత్తలేదు... ఏదైనా పొరపాటు జరిగితే మన స్నేహానికి ఎడబాటు కలుగుతుందనీ సాహసించలేకపోయాను.. కానీ ఎప్పటికైనా మీ అభిలాష తెలియాలి. అందుకే ఈపవిత్రమైన గుడిలో ఈమాట అడిగాను. వెంటనే చెప్పక్కర్లేదు. మీకిష్టంలేకపోతే చెప్పడానికి

సంకోంచించవద్దు. ఎవరి జీవితం వారిది. సుమారు 5 సంవత్సరాల స్నేహంలో మిమ్మల్ని అడిగే ధైర్యం కలగలేదు. కానీ మా అమ్మా రోజు నన్ను విసిగిస్తోంది. నాకూ ఇష్టమేకానీ అది మనస్నేహం మీద ప్రభాద చూపుతుందనీ నేనడగలేదు. మీకిష్టమైనా, లేకపోయినా నిర్మోమవటంగా నిర్ణయం చెప్పేయండి.

ఈవిషయం వెంటనే చెప్పనక్కర్లేదు.. సమయం తీసుకొండి" అంటూ బయటకు నడిచాడు సందీప్..

మైత్రేయి మౌనంగా అతని వేపే చూస్తునిలబడింది..

-----

ఆరోజు శ్రీరామనవమి గుడిలో సీతాకళ్యాణం జరుగుతోంది. అంతకు గంట క్రితమే సందీప్, మైత్రేయిల పెళ్ళి ఆరామకోవెల్లో అంగరంగావైభోగంగా జరిగింది.

ఆకొత్త జంట సందీప్, మైత్రేయి పెళ్లి పీటల మీదనుంచీ సీతారామ కళ్యాణం వేడుకల్ని చూసారు. విహారి, దీప, శ్రీహర్ష.. ఇలా అతని స్నేహితులంతా ఆవివాహానికి వచ్చారు.

ఆసాయంత్రం ఆహుతుల సమక్షంలో మైత్రేయి, వరూధిని కలిసి స్వరార్చాన గుడిలో మొదలు పెట్టారు... అందమైన భార్య, తన స్నేహితురాలితో కలిసి ఆత్యాగయ్య కృతిపాడుతుంటే కళ్ళు మూసుకొని తన్మయంతో వినసాగేడు సందీప్..

పిబరే రామరసంరసనే

పిబరే రామరసం .... జననమరణ భవ

పిబరే రామరాసం.. మంద్రంగా సాగిబోతోంది.

ఆకీర్తన...

మైత్రేయితో తన భవిష్యత్ జీవితాన్ని అందంగా ఊహించుకుంటూ కళ్ళుమూసుకున్నాడు సందీప్.

--సమాప్తం--